ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-8-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 209 పేజీలు: 12 వెల: 6.50

మళ్లీ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకే పట్టం

9లో

మూడు వారాల్లోనే 60 మంది నవజాత శిశువుల మృతి



# పెను విపత్తే!

హిమనదం కూలడంతోనే నేపాల్‌లో జలప్రళయం

ఉపగ్రహ చిత్రాలు బయటపెట్టిన ఇస్రో శాస్త్రవేత్తలు

భూకంపం కాదు... మంచుకొండే విరిగిపడింది

యుఎస్ జియోలాజికల్ సర్వే అధికారులు

332కు చేరిన మృతుల సంఖ్య... 1400మందికి పైగా గల్లంతు

28 దేశాలకు చెందిన 500మంది పర్యాటకుల ఆచూకీ లేదు

21మంది భారతీయులను రక్షించిన సహాయక బృందాలు

నేపాల్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికారుల వెల్లడి

ఇషా ఫౌండేషన్ క్యాంప్‌లో 80మంది యాత్రికులు అదృశ్యం

ఆధ్మాతిక వేత్త సద్గురు జగ్గీ వాసుదేవ్ కన్నీటి పర్యంతం

ఇదొక ఊహించని ప్రకృతి విపత్తు: భారత్‌కు బాలేన్ షా కృతజ్ఞతలు

చైనా చర్యలతోనే ఈ ప్రమాదం: నేపాల్, నిందలేయొద్దన్న డ్రాగన్




## టిబెట్‌లో విరిగిపడ్డ కొండచరియలు

- ముగ్గురు మృతి.. 800మంది మిస్సింగ్
- ముంచుకొస్తున్న మరో ముప్పు
- బారియర్ సరస్సు పొంగిపొర్లుతోంది
- జాగ్రత్త అంటూ చైనా హెచ్చరిక

## సరిహద్దులో వాటర్ బాంబ్

- బ్రహ్మపుత్ర నదిపై భారీ రిజర్వాయర్
- 60వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి లక్ష్యం
- ఈ డ్యాంతో భారత్-నేపాల్‌కు ముప్పు
- వాతావరణ శాస్త్రవేత్తల హెచ్చరిక

9లో

## భారతీయుల జాడ లేదు

విదేశాంగ శాఖ ప్రకటన

సరిహద్దు ప్రాంతాల్లో అప్రమత్తం

రంగంలోకి ఎన్‌డిఆర్‌ఎఫ్

విపత్తు పరిస్థితిపై పర్యవేక్షణ

# అమరావతిలో నైలిట్!

రాజధానికి మరో జాతీయ విద్యా సంస్థ

రూ.730 కోట్లతో దేశంలోనే తొలి క్వాంటమ్-ఎఐ యూనివర్శిటీ ఏర్పాటు

సెప్టెంబర్ 13 నుంచి ఆంధ్రా యూనివర్శిటీలో ఎన్ఐఇఎల్ఐటి తరగతులు

8.5 ఎకరాల్లో ఎన్ఐఇఎల్ఐటి క్యాంపస్ ఏర్పాటుకు సిఆర్‌డిఏ ఆమోదం

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిని అత్యున్నత సాంకేతికత, ఆధునిక పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రీకృతమైన జాతీయ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రతిష్టాత్మక నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ-ఎన్ఐఇఎల్ఐటి డీమ్డ్ టూ బీ యూనివర్శిటీ ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా క్వాంటమ్ అండ్ ఎఐ యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు సిఆర్‌డిఏ సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. అమరావతిలోని రాజధాని ప్రాంతంలో కేటాయించిన 8.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.730.70 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈ నిధులను కేంద్ర ప్రభుత్వం 100 శాతం గ్రాంట్‌ఇన్‌ఎయిడ్ ఫండ్‌లో సమకూర్చనుంది. సచివాలయంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. >>2



# గ్రీన్ ఆంధ్రా!

డి.సిఎం పర్యవేక్షణలో కార్యాచరణ

ప్రజా భాగస్వామ్యం ఉండేలా ప్రణాళిక

మొక్కలు పెంపుతో ఉపాధి అవకాశాలు

జిల్లా స్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన కార్యక్రమాలు

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం నుంచి రాష్ట్రాన్ని రక్షించాలి. ఉన్న అడవులను కాపాడుకుంటూ, కొత్త అడవులను సృష్టించాలి. ప్రతి గ్రామాన్ని పచ్చదనపు ఛత్రం కిందకు చేర్చాలి. చెట్లను కాపాడుకుంటూ, ఆ చెట్ల నుంచి వచ్చే ఫలసాయం ద్వారా ఉపాధి అవకాశాలను పెంపొందించుకుంటూ, గ్రామాల్లో ప్రకృతి ఆధారిత జీవనోపాధి లక్ష్యాలు సాధించాలన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనల నుంచి ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ గ్రీనింగ్ అండ్ రీఫారెస్టేషన్ ఫర్ ఎకలాజికల్ ఎన్‌రిచ్‌మెంట్ రూపుదిద్దుకొంది. భవిష్యత్ తరాల కోసం పచ్చని, స్వచ్ఛమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు చేపడుతున్న 50శాతం గ్రీన్ కవర్ కార్యక్రమాలన్నింటినీ ఒకే వేదికపైకి తీసుకురావడం కోసం ఏర్పాటుకు అడుగులుపడ్డాయి. స్వయం ప్రతిపత్తి కలి >>2

## రాజధాని గ్రామాల్లో రూ.1437 కోట్లతో

# మౌలిక సదుపాయాల కల్పన

లైబ్రరీ, ఆడిటోరియం, హెచ్‌ఆర్ భవనాల నిర్మాణానికి రూ.596 కోట్లు

మంగళగిరి పట్టణానికి రోజుకు 30 ఎంఎల్డీ త్రాగునీరు సరఫరా

ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే లైన్ల నుండి రాజధాని వరకు ల్యాండ్ పూలింగ్

సిఎం చంద్రబాబు అధ్యక్షతన సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో నిర్ణయం

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడి


గురువారం అమరావతిలో సిఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఎ సమావేశ దృశ్యం

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని గ్రామాల్లో రూ.1437 కోట్లతో వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు సిఆర్‌డిఎ అథారిటీ ఆమోదం తెలిపిందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. గురువారం ఎపి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 65వ సిఆర్‌డిఎ అథారిటీ సమవేశ వివరాలను ఆయన సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని శాఖమూరులో రూ.596 కోట్లతో సెంట్రలైజ్డ్ పబ్లిక్ లైబ్రరీ, ఆడిటోరియం, హ్యూమన్ రిసోర్స్ భవనాలు నిర్మాణానికి సిఆర్‌డిఎ అథారిటీ అనుమతి ఇచ్చిందని తెలిపారు. ముఖ్యంగా రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భాగంగా రహదారులు, అండర్ గ్రౌండ్ డ్రేనేజీలు, మంచినీటి పైపులు,వీధి దీపాల ఏర్పాటుకు 1437 కోట్ల రూ.లకు అనుమతి ఇచ్చిందని వివరించారు. ఇప్పటి వరకు ఆయా గ్రామాల్లో రోజుకు ఒక్కొక్కరికి 40 లీటర్ల నీరు అందిస్తుండగా లెక్కల ప్రకారం ఒక్కో వ్యక్తికి 135 లీటర్లు అందించాల్సి ఉందన్నారు. కావున ఆయా గ్రామాల్లో తాగునీటి సరఫరా పైపులైన్లు కూడా పూర్తిగా మార్చే ప్రతిపాధనకు సిఆర్‌డిఎ అథారిటీ ఆమోందించిందని తెలిపారు. ఆయా గ్రామాల గుండా వెళ్తున్న ట్రంక్ రోడ్లకు ల్యాండ్ టూ ల్యాండ్ ఇవ్వడానికి సైతం ఈ నిధులు వినియోగిస్తామని ఇందుకై మరో రూ.533 కోట్లు మంజూరు ఆమోదం లభించిందని పేర్కొన్నారు. గతంలో ఈ 29 గ్రామాల్లో మౌలిక సౌకర్యాల నిమిత్తం >>2


అమరావతిలోని ఆర్టీజిఎస్ కేంద్రంనుంచి పర్యవేక్షిస్తున్న అధికారులు

## నేపాల్‌లో చిక్కుకున్న ఎపి యాత్రికులు

# రంగంలోకి ప్రభుత్వం

ఆర్‌టిజిఎస్ నుంచి 24/7 అధికారులు పర్యవేక్షణ

ఢిల్లీ ఎపి భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

సిఎం ఆదేశాలతో మంత్రి లోకేష్ ఉన్నత సమీక్ష

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరద పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నుంచి నేపాల్ వెళ్లి వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆఘమేఘాల మీద రంగంలోకి దిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు ఐటి, ఆర్‌టిజిఎస్ శాఖల మంత్రి లోకేష్ ఆర్‌టిజిఎస్ అధికారులు, సిబ్బందిని రంగంలోకి దించారు. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కైలాస మానససరోవర్ యాత్రకు వెళ్లారు. ఆకస్మిక వరదల నేపథ్యంలో కొంతమంది అక్కడ చిక్కుకున్నారు. వీరందరి ఆచూకీ తెలుసుకుని వారి యోగ క్షేమాలుకనుక్కునేలా మంత్రి లోకేష్ ఆర్‌టిజిఎస్ యంత్రాంగాన్ని >>2

## ఎపిసిపిడిసిఎల్ మరో కీలక ముందడుగు

'పిఎం కుసుం గ్రిడ్'కు ఎన్.ఎన్ తండా 3 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ అనుసంధానం

ఎన్.ఎన్. తండాలో 3 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభించిన సిఎండి పి.పుల్లారెడ్డి 2లో


గురువారం మంగళగిరిలో మోడరన్ రైతు బజార్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి లోకేష్

## మంగళగిరిలో మోడరన్ రైతు బజార్

5.90 ఎకరాల్లో రూ.18.55 కోట్ల వ్యయంతో నిర్మాణం

భూమిపూజ చేసిన మంత్రి లోకేష్ 2లో

## లోపాల్లేకుండా ఓటర్ల జాబితా

- సర్ ప్రక్రియలో ప్రతి దశలోనూ నాణ్యతకే అగ్రస్థానం
- ఆంధ్రప్రదేశ్‌లో చొరవ అభినందనీయం
- అక్టోబర్ 3న తుది జాబితా ప్రచురణ
- పైస్థాయి నుంచి బిఎల్ఓల వరకు సరైన సమన్వయం, సహకార స్ఫూర్తి కీలకం
- జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో ఇసిఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ.



**విజయవాడ.ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో ప్రతి దశలోనూ నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ లోపాలకు తావులేకుండా దోషరహితమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు సమష్టి కృషి అవసరమని.. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు చూపిన చొరవ అభినందనీయమని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ అన్నారు. గురువారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో రాష్ట్రంలో సర్ పురోగతిపై ఈసీఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డా. పవన్ కుమార్ శర్మ సమీక్షా, పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ సీఈవో వివేక్ యాదవ్, అదనపు సీఈవో ఎస్.ఢిల్లీ రావుతో పాటు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీ శ, గుంటూరు కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, పల్నాడు కలెక్టర్ డా. కృతికా శుక్లా, తూర్పు గోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి, పశ్చిమగోదావరి కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏలూరు కలెక్టర్ కె.వెట్రి సెల్వి, బాపట్ల కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్, ఆయా జిల్లాల ఇఆర్‌వోలు ప్రత్య క్షంగా >>2

## పుట్టినరోజు వేడుకలకు వెళ్లి వస్తూ...

# చిలకలూరిపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

ఆటోను ఢీ కొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు

ఏడుగురు దుర్మరణం... 8మందికి గాయాలు

మృతులు, క్షతగాత్రులంతా వేలూరువాసులు

సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి, సంతాపం


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ఆటో

**చిలకలూరిపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గురువారం తెల్లవారుజామున ఆటోనే ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. మరో ఎనిమిది మంది గాయపడ్డారు. వీరిలో నలుగురికి తీవ్రగాయాలవడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. మృతులందరూ చిలకలూరిపేట మండలం వేలూరుకు చెందినవారిగా గుర్తించారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రకాశం జిల్లా కొండమంజులూరులో పుట్టినరోజు వేడుకలలో పాల్గొని తిరిగి వస్తున్న సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. >>2

## అనంతపురం జిల్లా రమణేపల్లిలో మరో ఇద్దరు మృతి 2లో



మంత్రి లోకేష్‌కు రాఖీ కడుతున్న మహిళ

## మంత్రి లోకేష్‌కు రాఖీలు కట్టిన మంగళగిరి మహిళలు

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) పర్వదినాన్ని పురస్కరించుకుని పలువురు మహిళా నేతలు మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటి, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్‌కు రాఖీలుకట్టి ప్రేమను, సోదరభావాన్ని చాటుకున్నారు. గురువారం మంగళగిరి మోడ్రన్ రైతు బజార్ భూమిపూజ, శంకు స్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి లోకేష్‌ను మహిళా నేతలు మర్యాదపూర్వకంగా కలసి రాఖీలు కట్టారు. టిడిప రాష్ట్ర కార్యదర్శి ఆకుల జయసత్య, టిటిడి ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు తమ్మిశెట్టి జానకిదేవి, టిడిపి సీనియర్ మహిళా నాయకురాలు వింజమూరి ఆషాబాల తదితరులు మంత్రి లోకేష్‌కు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. వారందరికి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

## గ్రీన్ ఆంధ్రా!

>> గిన ఈ సంస్థ ఎలాంటి లాభాపేక్ష లేకుండా విధులు నిర్వహిస్తూ, అటవీ, వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్య, పరిశ్రమలు, జలవనరులు, పట్టణ స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సిఎస్ఆర్ సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాన్ని పవన్ కల్యాణ్ సూచనల మేరకు ముందుకు తీసుకువెళ్తుంది.

**మూడంచెల వ్యవస్థతో ఏపీ గ్రీన్ కార్యకలాపాలు.**

ఏపీ గ్రీన్ మూడంచెల వ్యవస్థ ద్వారా కార్యకలాపాలు కొనసాగిస్తుంది. రాష్ట్ర స్థాయి పాలక మండలికి రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఛైర్మన్‌గా, ఏపీ గ్రీన్ ఛైర్‌పర్సన్ వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తారు. అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ, వ్యవసాయ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, విద్యాశాఖ, పరిశ్రమల శాఖ, రెవెన్యూ, జలవనరులు, రోడ్లుభవనాల శాఖల ప్రధాన కార్యదర్శులు, పీసీసీఎఫ్ డైరెక్టర్లుగా ఉంటారు. వీరితోపాటు ఏపీ గ్రీన్ సీఈఓ, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్, స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ కన్వీనర్, కార్పొరేట్ రంగానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యా సంస్థ ప్రతినిధి, ప్రముఖ పర్యావరణవేత్త, సామాజిక అటవీకరణ రంగంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజానికి చెందిన ప్రతినిధులతో కలిపి మొత్తం 24 మంది పాలక మండలిలో భాగస్వాములుగా ఉంటారు.

రాష్ట్ర స్థాయి పాలక మండలి ఏటా రెండుసార్లు సమావేశమై విధానాల రూపకల్పన, ఏపీ గ్రీన్ కార్యకలాపాల పర్యవేక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంది. రెండో అంచెలో ఎగ్జిక్యూటివ్ కమిటీ కేబినెట్ హోదా కలిగిన ఏపీ గ్రీన్ ఛైర్‌పర్సన్ అధ్యక్షతన విధులు నిర్వహిస్తుంది. కమిషనర్ గా సీనియర్ ఐఎఫ్ఎస్ అధికారి సమన్వయ బాధ్యతలను పర్యవేక్షిస్తారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశమవుతుంది. జిల్లా స్థాయి గ్రీన్ డెవలప్‌మెంట్ అథారిటీ జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన పని చేస్తుంది. జిల్లా స్థాయి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, వ్యవసాయం, ఉద్యానవనం, పరిశ్రమలు, ఆర్ అండ్ బీ, దేవాదాయ, జలవనరులు, విద్యాశాఖల అధికారులు సభ్యులుగా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే బాధ్యతలు చేపడతారు.

## ఓటర్ల జాబితా

>> వర్చువల్‌గా పాల్గొన్నారు. ప్రస్తుతం నోటీసుల జారీ, విచారణ, క్లెయిములు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ డా. పవన్ కుమార్.. జిల్లాల వారీగా పురోగతిని పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 43,71,397 నోటీసుల పంపిణీ కాగా 16,23,774 నోటీసులపై క్షేత్రస్థాయిలో విచారణ పూర్తయింది. ఈ నేపథ్యంలో నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియలో ముందంజలో ఉన్న జిల్లాలను అభినందిస్తూ.. మిగిలిన జిల్లాలోనూ నాణ్యంగా, వేగంగా, పారదర్శకంగా సర్ స్ఫూర్తికి అనుగుణంగా ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకెళ్లేందుకు దిశానిర్దేశం చేశారు. నోటీసులపై విచారణకు సంబంధించి ప్రస్తుతానికి అత్యల్పంగా 15.18 శాతం మాత్రమే పెండింగ్ ఉన్న కర్నూలు జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్ఏలు, రాజకీయ పార్టీల మధ్య సమన్వయం, సహకారం అనేవి ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కీలకమని.. ఎవరికి ఏ సందేహమున్నా నివృత్తి చేయడం, సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. ఓటర్లకు అవసరమైన సహాయసహకారాలు సంతృప్తికరంగా అందించడంలో ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఈ సందర్భంగా పవన్ కుమార్ శర్మ సూచించారు. ప్రస్తుత దశలో జిల్లాల్లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, నిబంధనల ప్రకారం సరైన కార్యాచరణపైనా సమావేశంలో చర్చించారు. వృద్ధాప్యం, అనారోగ్యం వంటి వివిధ కారణాల వల్ల విచారణకు హాజరుకాలేని పక్షంలో ఈఆర్‌వో/ఏఈఆర్‌వో బీఎల్‌వోను సమన్వయం చేసుకుంటూ ఇంటి సందర్శన, వివిధ మార్గాలద్వారా ఓటర్లకు సహాయసహకారాలు అందించాలన్నారు. అదేవిధంగా నోటీసులపై విచారణ అనంతరం క్వాసీ జ్యుడీషియల్ అధికారి అయిన ఏఈఆర్‌వోలు సమస్యను అర్థం చేసుకొని న్యాయమైన తుది నిర్ణయం తీసుకోవాలన్నారు.

### అనంతపురం జిల్లా రమణేపల్లిలో మరో ఇద్దరు మృతి

**కళ్యాణదుర్గం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన ఇద్దరు ఆర్యవైశ్యులు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం రమణేపల్లి క్రాస్ సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో బెలుగుప్ప నాగరాజు (60), కోమటి గుప్తా (45) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు.. ఒకే కారులో ప్రయాణిస్తున్న సమయంలో రమణేపల్లి క్రాస్ సమీపంలో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన బెలుగుప్ప నాగరాజు, కోమటి గుప్తా ప్రాణాలు కోల్పోయారు. నాగరాజు పట్టణంలో శ్రీ లలితా సిల్క్ సారీస్ పేరుతో బట్టల దుకాణాన్ని నిర్వహిస్తూ వ్యాపారవర్గాల్లో, పట్టణ ప్రజల్లో సుపరిచితుడిగా ఉన్నారు. మృదుస్వభావంతో అందరితో కలిసిమెలిసి ఉండే నాగరాజు మృతి స్థానికులను తీవ్రంగా కలచివేసింది. కోమటి గుప్తా ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నారు. అదే కారులో ప్రయాణిస్తున్న బలిజ నరహరి, కోమటి హర్షలకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న స్థానిక ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతులకు నివాళులర్పించారు.

## మౌలిక సదుపాయాల కల్పన

>> విడుదల చేసిన రూ.904 కోట్లతో కలిపి మొత్తం రూ.1437 కోట్లతో నూటికి నూరు శాతం మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని మంత్రి నారాయణ వెల్లడించారు.

రాజధాని ప్రాంతంలోని గ్రామాల్లోని లే అవుట్లలో రహదారులను గతంలో సిసి రోడ్లు నిర్మించాలన్న ప్రతిపాదన ఉండి అయితే సిఆర్‌డిఏ న్యూఢిల్లీ, ఐఐటి ఖరగ్ పూర్ ఆర్గనైజేషన్‌తో పరిశీలన చేయించగా 54 అడుగుల కంటే తక్కువ వెడల్పు ఉన్న రహదారులను సైతం సిసి కాకుండా బిటి రోడ్లుగా మార్చాలన్న అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగిందని మంత్రి నారాయణ చెప్పారు. నిపుణుల సలహా మేరకు ఆయా రహదారులను సైతం బిటి రోడ్లుగా నిర్మించడానికి సిఆర్‌డిఏ అథారిటీ సమ్మతి తెలిపిందన్నారు.

మంగళగిరి పట్టణానికి ప్రస్తుతం రోజుకు 30 మిలియన్ లీటర్ల(ఎంఎల్డి) ప్రతి కిలో లీటర్(కెఎల్) రూ.10 చొప్పున ఇవ్వడానికి అనుమతి లభించిందని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భవిష్యత్తులో 80 ఎంఎల్డి నీరు ఆ పట్టణానికి అవసరం ఉంటుందని తెలిపారు. డిస్ట్రిక్ కూలింగ్ సిస్టమ్‌కు డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ రూపొందించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. మిక్స్ డ్ యూజ్ క్రింద ప్రైవేట్ వారికి భూమి ఇవ్వడానికి పిచ్చికలపాలెంలో 7.9 ఎకరాలు, తుళ్లూరులో 5ఎకరాలు, మందడంలో 12.38, మరియు 6 ఎకరాలు, కూరగల్లులో 6 ఎకరాలు ఇలా మొత్తం 42 ఎకరాలు సిఆర్‌డిఏ గుర్తించడం జరిగిందని వాటికి ఆర్ఎఫ్‌పి పిలవడానికి అనుమతి లభించిందన్నారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే నిబంధనల మేరకు కేటాయించిన భూమి కంటే ఎక్కువ కావాలని కోరుతున్న స్కూల్స్, హోటల్స్ తదితర సంస్థలకు ఎకరా ప్రాథమిక విలువ రూ.4.1 కోట్లు కంటే 250శాతం ఎక్కువ అంటే సుమారు రూ.10.25 కోట్లు చెల్లిస్తే వారికి ఆ భూమి అందించడానికి అనుమతి లభించిందన్నారు. రాజధానిలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీ డీమ్డ్ యూనివర్సిటీ నిర్మాణానికి 8.5ఎకరాలు కేటాయించేందుకు సిఆర్‌డిఏ అథారిటీ అనుమతిచ్చిందని చెప్పారు.

అమరావతి రాజధాని ప్రాంతంలో గ్రీన్ ఎనర్జీ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ఐఐసిఎల్‌తో ఎంఒయు కుదుర్చుకోవడానికి సిఆర్‌డిఏకి అనుమతిస్తూ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.రాజధాని ప్రాంతంలో నిర్మించే ఇన్నర్ రింగ్ రోడ్, రైల్వే లైన్లు కంతేరు, తాడికొండ ప్రాంతాల గుండా వెళుతున్నాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు. రాజధాని ప్రాంతం నుండి వాటి వరకు ఉండే భూములను ల్యాండ్ పూలింగ్ క్రింద తీసుకోవడానికి సిఆర్‌డిఏ అథారిటీ అనుమతి ఇచ్చిందన్నారు. రాజధాని ప్రాంతంలో కొత్తగా ల్యాండ్ పూలింగ్ చేసే భూముల రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందన్నారు. అదీ 2026 జనవరి 6 కంటే ముందు వ్యవసాయ రుణాలు తీసుకున్న వారికి రూ.1లక్ష వరకు రుణమాఫీ అందుతుందని స్పష్టం చేశారు.

## రంగంలోకి ప్రభుత్వం

>> ఆదేశించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించారు. తెలుగు ప్రజల భద్రతకు సంబంధించి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత ఏజెన్సీలతో సమర్థవంతమైన సమన్వయం ఏర్పాటు చేసి, నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలకు అన్ని విధాలా సహాయం అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా ఆర్‌టిజిఎస్ తన పర్యవేక్షణ, సమాచార సేకరణ వ్యవస్థను మరింత బలోపేతం చేసింది. ఆర్‌టిజిఎస్ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, సిఇఒ ప్రఖర్ జైన్‌లు అటు ఏపి భవన్, ఇటు ఏపి ఎన్‌ఆర్‌టిలను సమన్వయపరచుకుని పరిస్థితులను పర్యవేక్షించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అటు ఏపి భవన్ అధికారులకు, ఇటు సిఎంఒ, ఐటీ మంత్రికి అందజేశారు. తిరుపతి నుంచి మానస సరోవర్ యాత్రకు వెళ్లి నేపాల్‌లో చిక్కుకున్న యాత్రికు బృందం ఆచూకీ తెలుసుకుని వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వీరంతా ఖాట్మాండులోని ఒక హోటల్‌లో సురక్షితంగా ఉన్నారు. వీరితో పాటు నేపాల్‌లో ఇలాగే పలు ప్రాంతాల్లో చిక్కుకున్న యాత్రికుల వివరాలన్నీ వివిధ మార్గాల ద్వారా సేకరించారు. ఆర్‌టిజిఎస్ బృందం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న సమాచారాన్ని ధ్రువీకరించుకుంటూ ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని న్యూ ఢిల్లీలోని ఏపి భవన్ అధికారులకు అందజేస్తోంది. తద్వారా బాధితులకు తక్షణ సహాయం, భద్రత, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు చర్యలు తీసుకోవడానికి మార్గం సుగమమయ్యేలా చేసింది.

**రియల్ టైమ్ ట్రాకింగ్, సమన్వయం**

నేపాల్‌లో వరద ప్రభావిత ప్రాంతాల గుండా ప్రయాణిస్తున్న తెలుగు యాత్రికులకు సంబంధించిన సమాచారాన్ని ఆర్‌టిజిఎస్ నిశితంగా పర్యవేక్షి స్తోంది. ముఖ్యంగా కైలాస మానస సరోవర్ యాత్రికులు ఉపయోగించే నేపాల్-టిబెట్ మార్గంపై ప్రత్యేక దృష్టి సారించింది. అందుబాటులో ఉన్న సమాచారాన్ని సేకరించి, క్రాస్ వెరిఫికేషన్ చేస్తూ, ఏపి భవన్‌తో పాటు ఇతర సంబంధిత సంస్థలతో నిరంతర సమన్వయం కొనసాగిస్తోంది. ఆర్టీజీఎస్ అందించిన సమాచారం ఆధారంగా ఏపి భవన్ అధికారులు విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత రాయబార కార్యాలయం, నేపాల్ అధికారులు, చైనా అధికారులతో సమన్వయం ఏర్పరుచుకుని నేపాల్‌లో చిక్కుకున్న ఏపి యాత్రికులను సురక్షి తంగా తీసుకొచ్చే చర్యలను ప్రారంభించింది. బాధితులకు సంబంధించిన యోగ క్షేమాల గురించి వారి కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో కోసం ఏపి భవన్‌లో ఒక ప్రత్యేక కంట్రోల్ రూమును ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

**ఆర్‌టిజిఎస్ నుంచి నిరంతర పర్యవేక్షణ**

నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ యాత్రికులందరూ క్షేమంగా తిరిగి వారి స్వస్థలాలకు చేరుకునేంత వరకు ఆర్‌టిజిఎస్ 24 గంటలూ నిరంతరాయంగా పర్యవేక్షి ంచాలని మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏపి యాత్రీకులందరి సురక్షి తంగా తిరిగి వారి స్వస్థలాలకు చేరేంత వరకు ఆర్‌టిజిఎస్ అధికారులు సహాయక చర్యలను

## అమరావతిలో నైలిట్!

>> ఈ ప్రాజెక్టు ద్వారా క్వాంటమ్ టెక్నాలజీస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సెమీకండక్టర్ డిజైన్, ఫ్యాబ్రికేషన్, ఇతర అధునాతన డీప్‌టెక్ రంగాలలో విద్యా బోధన, ఉపాధి శిక్షణ, పరిశోధనలు, నూతన ఆవిష్కరణలను ఒకే వేదిక మీదకు తీసుకురానున్నారు. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న ఏకైక విశ్వవిద్యాలయమైన నైలిట్ పంజాబ్‌లోని రోపర్‌లో ప్రధాన క్యాంపస్, దేశవ్యాప్తంగా 56 కేంద్రాలు, 11 రాజ్యాంగ విభాగాలు, 700కు పైగా గుర్తింపు పొందిన సంస్థల నెట్‌వర్క్‌తో పనిచేస్తున్న నైలిట్, అమరావతి వేదికగా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తన డీప్‌టెక్ క్యాంపస్‌ను విస్తరిస్తోంది. అమరావతిలో శాశ్వత ప్రాంగణ నిర్మాణం పూర్తయ్యేంతవరకు ఆగకుండా, వచ్చే నెల నుంచే విద్యార్థులు, వృత్తినిపుణులకు కోర్సులను అందుబాటులోకి తేనున్నారు. గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యు) ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వసతిలో విద్యా బోధన, అధునాతన సాంకేతిక శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయి. ఈ క్యాంపస్‌లో క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, చిప్ డిజైన్, విఎల్ఎస్ఐ, ఎంబెడెడ్ సిస్టమ్స్, హైపెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్ హెచ్‌పిసి వంటి కీలక రంగాల్లో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, పిహెచ్‌డి, డిప్లొమా, ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్‌లను ఆఫర్ చేయనున్నారు.

## ఎపి సిపిడిసిఎల్ మరో కీలక ముందడుగు



**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ (పిఎం కుసుం) పథకంలోని కాంపోనెంట్ సి కింద ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ కార్యక్రమాన్ని ఎపిసిపిడిసిఎల్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. వ్యవసాయ అవసరాలకు వినియోగించే 33/11 కెవి ప్రత్యేక లేదా మిశ్రమ ఫీడర్లకు అనుసంధానమైన వ్యవసాయ పంపుసెట్లకు పగటిపూట సౌర విద్యుత్ అందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని సిఎండి పి.పుల్లారెడ్డి తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ఆర్థిక సహాయం కూడా వర్తిస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం సుమారు 65,000 వ్యవసాయ పంపుసెట్ల సోలరైజేషన్ పనులు కొనసాగుతున్నాయని, ఎపిసిపిడిసిఎల్ పరిధిలోని నాలుగు జిల్లాల్లో మొత్తం 191.5 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఏర్పాటవుతోందని తెలిపారు. ఇందులో బాపట్ల జిల్లాలో 17 మెగావాట్లు, ఎన్టీఆర్ జిల్లాలో 23 మెగావాట్లు, పల్నాడు జిల్లాలో 42.5 మెగావాట్లు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 109 మెగావాట్ల సామర్థ్యం ఉందన్నారు.ఈ సందర్భంగా పల్నాడు సర్కిల్, మాచర్ల డివిజన్‌లోని ఎన్.ఎన్. తండాలో ఏర్పాటు చేసిన 3 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌ను ప్రారంభించడం ఎంతో గర్వకారణమని సిఎండి పేర్కొన్నారు. పిఎం కుసుం పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో గ్రిడ్‌కు అనుసంధానం చేయబడుతున్న తొలి సోలార్ పవర్ ప్లాంట్‌గా ఎన్.ఎన్. తండా 3 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ప్రత్యేక గుర్తింపు పొందుతోందని తెలిపారు.ఈ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే సౌర విద్యుత్‌ను 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రానికి అనుసంధానం చేసి, అనుసంధానిత వ్యవసాయ పంపుసెట్ల పగటిపూట విద్యుత్ అవసరాలను తీర్చేందుకు వినియోగించనున్నట్లు తెలిపారు. దీనివల్ల రైతులకు మరింత విశ్వసనీయమైన, స్థిరమైన విద్యుత్ సరఫరా అందడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేసి, సకాలంలో ప్రారంభించేందుకు కృషి చేసిన ఎపిసిపిడిసిఎల్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ హెచ్‌ఆర్ టివిఎస్ఎన్ మూర్తి, పల్నాడు పవర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు, అలాగే ప్రాజెక్టు విజయవంతానికి సహకరించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఇతర భాగస్వామ్య సంస్థలకు సిఎండి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఎన్.ఎన్. తండా సోలార్ ప్లాంట్ విజయంతో వ్యవసాయ విద్యుత్ అవసరాలను పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా తీర్చే దిశగా ఎపిసిపిడిసిఎల్ మరో కీలక ముందడుగు వేసిందని సిఎండి అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి, స్థిరమైన, విశ్వసనీయమైన, పర్యావరణహిత విద్యుత్ వ్యవస్థ నిర్మాణానికి ఎపిసిపిడిసిఎల్ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

### వారం - వర్జ్యం

28-08-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం, మఖకార్తె
ఓ తి.పౌర్ణమి ఉ.9.46
న.శతభిష రా.3.12
వ.ఉ.9.43-ఉ.11.23
దు1. ఉ.8.23-ఉ.9.13
దు2. మ.12.33-మ.1.23
రాహు. ఉ.10.30-మ.12.00
శుభ ఉ.5.00-ఉ.6.00

### వార్తాఫలం

**మేషం :** ఉద్యోగంలో నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ధన లాభం.

**వృషభం :** సంతానం విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తారు. నూతన పరిశ్రమలను ప్రారంభిస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి.

**మిథునం :** విధుల నిర్వహణలో వ్యాపార రంగాలలో అభివృద్ధి విదేశీ యానాలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి.

**కర్కాటకం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**సింహం :** అనుకోని అతిథుల నుండి శుభ వార్తలు అందుకుంటారు. ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కన్య :** ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి. శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. భూముల కొనుగోలు చేస్తారు.

**తుల :** సన్నిహితుల నుండి ఆశ్చర్యకరమైన వార్తలు అందుకుంటారు. చాకచక్యంగా వ్యవహరించి ముందుకు సాగుతారు.

**వృశ్చికం :** నూతన ఉద్యోగానికై చేసే దరఖాస్తులు, సంప్రదింపులు, పర్యటనలు లాభిస్తాయి. క్రయవిక్రయాలలో లాభాలు.

**ధనుస్సు :** ఆస్తి తాలూకా వివాదాలను సాధ్యమైనంత తొందరగా పరిష్కారం చేసుకోవడమే మంచిదని భావిస్తారు.

**మకరం :** ఋణ యత్నం ఫలిస్తుంది. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది. పనులు నెమ్మదిగా పూర్తి చేస్తారు.

**కుంభం :** పెట్టుబడులకు తొందరపాటు వద్దు. భూముల విషయంలో నెలకొన్న వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**మీనం :** సాంకేతిక విద్యావైద్య రంగాలలో రాణిస్తారు. మీ పేరు మీద ఇతరులు చేసే వ్యాపారాలు లాభిస్తాయి.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం బొప్పూడి కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

### బొప్పూడి కొండపై కల్యాణ వెంకటేశ్వరస్వామి

## ఆలయ జీర్ణోద్ధరణ

### గవర్నర్ చేతుల మీదుగా అలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన..

**చిలకలూరిపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** బొప్పూడి కొండపై కొలువైన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా రూ.10.99 కోట్ల టీటీడీ నిధులతో చేపట్టిన పలు పనులకు గురువారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి బొప్పూడి కృష్ణ మోహన్, జిల్లా న్యాయమూర్తి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహా పలువురు ప్రముఖులతో కలిసి గొప్ప దైవకార్యంలో పాలుపంచుకోవడం మంచి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. గురువారం బొప్పూడిలో జరిగిన ఆలయాభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బొప్పూడి గ్రామ విశిష్టత, వేంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయ విశేషాలను ప్రత్తిపాటి స్వయంగా గవర్నర్ కు వివరించారు. తమ నియోజకవర్గంలో ఒక మంచి కార్యక్రమానికి విచ్చేసిన గవర్నర్‌కు ప్రత్తిపాటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. గురువారం చిలకలూరిపేట మండలం బొప్పూడి పర్యటనకు విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్ స్థానిక కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా పలు పనలుకు శంకుస్థాపన చేశారు. తొలుత గ్రామంలో నిర్మించనున్న పుష్కరిణి పనులకు భూమిపూజ చేసిన ఆయన, అక్కడే ఏర్పాటుచేయనున్న గరుడ విగ్రహానికి శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ పండితుల వేదాశ్వీరచనం పొందారు. తర్వాత కొండపైకి వెళ్లే మెట్లమార్గం వద్ద అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఆయన.. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు గవర్నర్ నజీర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీస్ పరేడ్‌లో పాల్గొని పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## మంగళగిరిలో మోడరన్ రైతు బజార్

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళగిరి పట్టణం నిడమర్రు రైల్వే గేట్ వద్ద ఆధునిక హంగులతో మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనులకు గురువారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ముందుగా నిడమర్రు రోడ్డులోని శంకుస్థాపన ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రాజెక్టు నమూనా చిత్రాలను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ఆధునిక హంగులతో మంగళగిరిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు:** మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి లోకేష్ మోడరన్ రైతు బజార్ నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. 5.90ఎకరాల విస్తీర్ణంలో,అరబిందో ఫార్మా ట్రస్ట్ సిఎస్ఆర్ నిధులు రూ.18.55 కోట్ల వ్యయంతో ఈ రిటైల్ హోల్ సేల్ కూరగాయల మార్కెట్‌ను నిర్మించనున్నారు. ఆధునిక సౌకర్యాలతో పరిశుభ్రంగా, వినియోగదారులకు అనుకూలంగా, పర్యావరణహితంగా ఉండేలా ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ఏర్పాటుచేయనున్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 71,925 చదరపు అడుగులు. రిటైల్ మార్కెట్‌లో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల విక్రయాల కోసం 54 ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. ఇతర రకాల వస్తువుల కోసం మొత్తం 60 షాపులు ఏర్పాటుచేస్తారు. హోల్ సేల్ మార్కెట్‌లో అన్ లోడింగ్ ప్లాట్ ఫామ్స్ 18, కూరగాయల షాపులు 23 ఉండనున్నాయి. కోల్డ్ స్టోరేజీ, వెజిటబుల్ వాష్ ఏరియాస్, అడ్మిన్, మెయింటెనెన్స్ ఏరియాస్, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించనున్నారు.ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ జి.భీముడు, ఎంటిఎంసి కమిషనర్ షేక్ అలీమ్ బాషా, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఎపిఎంఎస్ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టిటిడి బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయ రావు, గుంటూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ టిడిపి అధ్యక్షుడు పడవల మహేష్, రూరల్ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టిడిపి అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, దుగ్గిరాల మండల టిడిపి అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత పాల్గొన్నారు.

## చిలకలూరిపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

>> చిలకలూరిపేట అడ్డరోడ్డు వద్ద విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఆటోను ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో ఆటోలో 15మంది ఉన్నారు. గాయపడిన వారిలో నలుగురు చిన్నారులు ఉన్నారు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ బాబుతోపాటు మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద ఘటనాస్థలిలోనే నలుగురు మృతి చెందగా, ఇద్దరు గుంటూరు జిజిహెచ్‌లో, ఒకరు చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రాణాలు విడిచారు. మృతులు మణెమ్మ, సంపూర్ణమ్మ, లక్ష్మి, గంగమ్మ, మరియమ్మ, సువార్తలుగా గుర్తించారు. దుర్ఘటనలో ఒక చిన్నపాప సురక్షితంగా బయటపడింది. ఆటోడ్రైవర్ అకస్మాత్తుగా టర్న్ తీసుకోవడం వల్లే ప్రమాదం చోటుచేసుకున్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో గుర్తించారు. వేలూరుకు చెందిన ఆరుగురు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**ఏడుగురు మరణించడం అత్యంత బాధాకరం: ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మరణించడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం అర్ధరాత్రి 12.45 గంటలకు ప్రమాదం జరిగిందని, దుర్ఘటనపై వెంటనే పోలీసులను, వైద్యాధికారుల్ని అప్రమత్తం చేశామని ఆయన చెప్పారు. ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల్ని ప్రత్తిపాటి గురువారం ఉదయం పరామర్శించారు. బాధితులు, వారి కుటుంబసభ్యులతో మాట్లాడిన ఆయన, అధైర్యపడవద్దని, అన్నివిధాలా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. దుర్ఘటన గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియచేశామని, మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరినట్టు ప్రత్తిపాటి తెలిపారు. దుర్ఘటన సమాచారం తెలిసిన వెంటనే సిఎంఒ అధికారులు, హోం మంత్రి అనిత అధికారులతో మాట్లాడారని ప్రత్తిపాటి తెలిపారు.

**సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..**

**విజయవాడ ఆగష్టు 27,ప్రశాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయవాడ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఏడుగురు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటంపై సిఎం విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన వారు చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన వారిగా అధికారులు వివరించారు. తీవ్రంగా గాయపడిన వారిని గుంటూరు జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం సూచించారు.ఇక పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మంత్రి నారా లోకేష్ "ఎక్స్" వేదికగా వ్యాఖ్యానించారు.ఒకే ఊరికి చెందిన వారు పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరిగొస్తూ..ప్రాణాలు కోల్పోవడం కలచివేసింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ విచారం**

పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అధికారుల నుంచి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసాయం అందించాలని స్పష్టం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ప్రైవేటు బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, తనిఖీలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మృతుల కుటుంబాలను కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు.

# గల్లంతైన వారి ఆచూకీ కనుగొనండి

## కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు జరపండి

## బాధితులను సురక్షితంగా స్వస్థలాలకు చేర్చాలి

## అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం

## నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఎపివాసుల పరిస్థితిపై సమీక్ష



గురువారం అధికారులతో సమీక్షిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** నేపాల్‌లో సంభవించిన భారీ వరదల్లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ వాసుల పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. ఇప్పటివరకు చేపట్టిన సహాయక చర్యలను అధికారులు సిఎంకు వివరించారు. మానస సరోవర్ యాత్ర వెళ్లిన ఎపికి చెందిన పలువురు యాత్రీకులు నేపాల్ వరదల్లో చిక్కుకున్నారని అధికారులు సిఎంకు తెలిపారు. వీరికి సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తున్నామని చెప్పారు. రాష్ట్రానికి చెందిన 41 మంది నేపాల్ వరదల్లో చిక్కుకున్నట్టు ఇప్పటివరకు గుర్తించామని, వీరిలో 34 మంది సురక్షితంగా ఉన్నారని, మరో ఏడు గురి ఆచూకీ తెలియాల్సి ఉందన్నారు. రహదారి, విమాన మార్గాలు పునరుద్ధరించాల్సి ఉండటంతో ప్రస్తుతం కొందరు అక్కడే చిక్కుకుపోయారని అధికారులు తెలిపారు. కర్నూలు జిల్లా ఆదోని ప్రాంతానికి చెందిన నలుగురు టిబెట్‌లో సురక్షితంగా ఉన్నారని వారితో తాము మాట్లాడమని వివరించారు. అలాగే తిరుపతి ప్రాంతానికి చెందిన 28 మంది యాత్రికులు కాఠ్మండ్‌లో సురక్షితంగా ఉన్నారని, వారిని కూడా ఆర్టీజీఎస్ నుంచి సంప్రదించినట్టు అధికారులు చెప్పారు. ఇక చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గుంటూరు వంటి ప్రాంతాలకు చెందిన ఏడుగురు గల్లంతు అయ్యారని తెలిపారు. ఆచూకీ లభ్యం కాని ఏడుగురిలో ముగ్గురు ఇషా ఫౌండేషన్ తరపున మానస సరోవర్ యాత్రకు వెళ్లి చిక్కుకున్నారని తెలిపారు. ప్రస్తుతం వారి ఫోన్లు అందుబాటులో లేవని అధికారులు సిఎంకు వివరించారు. బాధిత కుటుంబాలకు సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తున్నామని చెప్పారు. ఢిల్లీలోని ఎపి భవన్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి నిరంతరం సమాచారాన్ని సేకరిస్తున్నామని కేంద్ర ప్రభుత్వంతో పాటు కాఠ్మండ్, చైనాల్లోని ఎంబసిలతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నామని అధికారులు తెలిపారు. నేపాల్‌లో చిక్కుకున్న ప్రతి ఒక్కరి క్షేమం కోసం అన్ని మార్గాల్లో సమన్వయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆచూకీ తెలియని వారి వివరాలను నిరంతరం ట్రాక్ చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వంతో, భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలన్నారు. రహదారి, విమాన మార్గాలు పునరుద్ధరణతో పాటు అవసరమైన ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సురక్షిత తరలింపునకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కష్టాల్లో ఉన్న ఎపి వాసులను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడమే ప్రథమ ప్రాధాన్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సిఎం స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ తాజా వివరాలను ఎప్పటికప్పుడు



తెలుగు, సంస్కృత అకాడమీ సంస్కృత సప్తాహంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్ శరత్ చంద్ర

# సంస్కృతాన్ని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యం

## ఐదువందల గ్రామాలను సంస్కృత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు:

## రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడెమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్ శరత్ చంద్ర

**విజయవాడ,ఆగస్టు 27,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ వాదానికి సంస్కృతమే ఊతమని రాష్ట్ర తెలుగు,సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్.డి.విల్సన్‌శరత్ చంద్ర అన్నారు. ఐదు వందల గ్రామాలను సంస్కృత గ్రామాలుగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపట్టామని చెప్పారు. శారదా నికేతన్ ఓరియంటల్ కళాశాలలో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ సౌజన్యంతో తెలుగు.సంస్కృత అకాడమీ సంస్కృత సప్తాహం వారోత్సవాలలో భాగంగా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతం అమృత భాష అన్నారు. సంస్కృతం పండితుల భాషగా ప్రజల్లో నానుడి ఉందని దాన్ని చెరిపివేసి సామాన్యులకు సంస్కృత భాష చేర్చే కార్యాచరణ అకాడమీ చేపడుతుందని చెప్పారు. "అందరికీ సంస్కృతం అందరిలోకి సంస్కృతం" శీర్షికన ముందుకు వెళుతున్నామని చెప్పారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సౌజన్యంతో అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రాజధాని ప్రాంతంలో రూ.5 వందల కోట్లతో నిర్మించుటకు ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంకు అనుబంధంగా 100 పడకల ఆయుర్వేద వైద్యశాల రానుందన్నారు. బహుళ ప్రయోజనాలు సమకూర్చే సంస్కృత విశ్వవిద్యాలయం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో సంస్కృత అకాడమీ అభివృద్ధి చెందుతుందని, పుస్తకాలు మొత్తం ప్రింటింగ్ చేసే అవకాశం కూడా వస్తుందన్నారు.

సంస్కృత సప్తాహం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 25న శ్రీకాకుళం, విజయనగరం లలో, 26న విశాఖపట్నం, కొవ్వూరులలో, 27న తణుకు, గుంటూరులలో నిర్వహించామన్నారు. 28న జిల్లెళ్ళమూడి, నెల్లూరులలో, 29న తిరుపతి, కడపలలో, 30న అనంతపురం, కర్నూలు లలో, 31న గుడివాడ, విజయవాడలలో జరుపుతున్నామని చెప్పారు. సంస్కృత సప్తాహం ముగింపు కార్యక్రమం విజయవాడలో ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత కళాశాలలో జరుగుతుందన్నారు. సప్తాహం కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు భారతం, భాగవతంతో పాటు ఇతర క్విజ్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సంస్కృతంలో విశేష కృషి చేసిన వారికి సత్కార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగష్టు 29న తెలుగు భాషను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన గిడుగు రామూర్తి జయంతికి తెలుగు భాషా, తెలుగు సంస్కృతికి విశేషంగా కృషి చేసిన తెలుగు భాషా ప్రముఖులకి అవార్డు బహుకరణ ఉంటుందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ శ్రావణ పౌర్ణిమ రోజున సంస్కృత దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. శారద నికేతనానికి మహాత్మా గాంధీ విచ్చేశారని, ఇది గొప్ప ముదావహం అన్నారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న పూర్వ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సంస్కృతాన్ని పరిరక్షించుకోవాలన్నారు. సంస్కృత భాషలో ఉన్న జ్ఞానాన్ని అందించి, ఆకర్షితులను చేయాలని సూచించారు. ఉత్సవ ప్రముఖులు డా. దీవి నరసింహ దీక్షిత్ మాట్లాడుతూ సంస్కృత భాష సరళమైన భాష అని చెప్పుటకు ఏర్పాటు చేసిన మంచి కార్యక్రమం అన్నారు. సంస్కృత విద్యార్థి పి.శ్రీవాణి మాట్లాడుతూ సంస్కృత భాష వైశిష్ట్యాన్ని వివరించారు. సంస్కృత పండితులు డా. పి.టి.జి రంగాచార్య మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి,సంస్కారానికి సంస్కృత భాష గొప్ప వారధి అన్నారు. సంస్కృతపడితులు డా. శ్రిష్టి లక్ష్మీకుమార శర్మ, డా. ఆకెళ్ళ మల్లు సోమయాజులు, సుఖవాసి మల్లిఖార్జునరాయ శాస్త్రి,కూనిశెట్టి స్వరాజ్య లక్ష్మి తదితరులను సత్కరించారు. ఈకార్యక్రమంలో తెలుగు, సంస్కృత అకా డమీ ఉప సంచాలకులు డా. పి.కోటిరత్నం, శారదా నికేతన్ ఓరియంటల్ కళాశాల కార్యనిర్వహణ టి.శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయులు ఆరిఫ్ బేగ్, కార్యనిర్వాహకులుడా.మరుధూరి నరసింహాచార్య,డా.పి.దేవేంద్ర గుప్తా,పాల్గొన్నారు.

## ఎపి,తెలంగాణ జల వివాదాలపై సెప్టెంబర్ 7న ఢిల్లీలో సిడబ్ల్యుసి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు27:** ఏపీ, తెలంగాణ మధ్య కృష్ణా, గోదావరి జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ) చైర్మన్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ రెండో సమావేశం సెప్టెంబర్ 7న న్యూఢిల్లీలో జరగనుంది. కేంద్ర జలశక్తి శాఖమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన గతేడాది జూలై 16న ఢిల్లీలో తెలంగాణ, ఏపీ సిఎంలతో నిర్వహించిన సమావేశంలో సంప్రదింపుల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకోవడానికి ఓ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం తీసుకోగా, కమిటీ తొలి సమావేశం గత జనవరి 30న జరిగింది. తదుపరి సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలతో ఎజెండాను ప్రతిపాదించాలని రెండు రాష్ట్రాలకు ఆ సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్మన్ సూచించారు.పోలవరం –బనకచర్ల/నల్లమల్లసాగర్ ప్రాజెక్టుపై ఈ కమిటీ సమావేశాల్లో చర్చించడానికి అప్పట్లో తెలంగాణ అభ్యంతరం తెలిపింది.

# నేపాల్‌లో కుప్పం వాసి అదృశ్యం!

## యుఎస్ఎ నుంచి హైదరాబాద్, ఆపై నేపాల్‌కు పయనం



బాలసుబ్రమణ్యం(ఫైల్)

**కుప్పం, ఆగస్టు 27 ప్రభాతవార్త :** నేపాల్ దేశంలో సంభవించిన అకాల వరదల్లో ఓ కుప్పం వాసి అదృశ్యమైన సంఘటన గురువారం వెలుగు చూసింది. మానస సరోవర్ యాత్రకు వెళ్లి ఈనెల 28న హైదరాబాద్‌కు తిరిగి రావాల్సిన అతని ఆచూకీ కానరాకపోవడంతో కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కుప్పం పట్టణంకు చెందిన ప్రముఖ న్యాయవాది విఎస్ శ్రీకాంత్ సోదరుడు విఎస్ బాల సుబ్రమణ్యం అమెరికా దేశంలో గ్రీన్‌హోల్డర్‌గా ఉంటున్నారు. ఆయన యుఎస్ఎ నుంచి హైదరాబాద్‌లో ఉన్న తన అత్తమామల ఇంటికి వెళ్లాడు. ఈనెల 13వతేది బాలసుబ్రమణ్యం ఈశా కైలాష్ (ఫౌండేషన్)గ్రూప్ అధ్వర్యంలో మానస సరోవర్ యాత్రకు హైదరాబాద్ నుంచే బయలుదేరి వెళ్లాడు. ఈనెల 25వతేది మంగళవారం సైతం బాలసుబ్రమణ్యం తమకు ఫోన్ చేశాడని ఈనెల 28న హైదరాబాద్‌కు వస్తానని బాలసుబ్రమణ్యం చెప్పినట్లు ఆయన సోదరుడు శ్రీకాంత్ తెలిపారు. అయితే మంగళవారం నుంచి అతని నుంచి ఎలాంటి ఫోన్ రాకపోవడంతో పాటు నేపాల్‌లో అకాల వరదల బీభత్సం గురించి తెలియడంతో తాము ఆందోళనకు లోనవుతున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ఇమ్మిగ్రేషన్ వద్ద సుమారు 73మంది యాత్రికుల బృందంలో తన సోదరుడు సైతం ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంగా తాను తన సోదరుడి ఆచూకీ కోసం సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు వినతిచేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంగా వారు సైతం స్పందించారన్నారు. తన తమ్ముడి ఆచూకీ కనుగొని కుప్పంకు చేర్చాలని న్యాయవాది శ్రీకాంత్ కోరారు. కాగా అదృశ్యమైన బాలసుబ్రమణ్యంకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇదిలా ఉండగా మంత్రి లోకేష్ నేపాల్‌లో చిక్కుకున్న ఎపి యాత్రికుల యోగాక్షేమాలపై సమీక్షిస్తున్నారు. నేపాల్ వరదల్లో చిక్కుకున్న ఏడుగురు ఎపి యాత్రికుల క్షేమ సమాచారాలను ఢిల్లీలోని ఎపి భవన్ అధికారుల ద్వారా తెలుసుకుంటున్నారు. కాగా నలుగురు యాత్రికులు సురక్షితంగా ఉన్నారని కుప్పం ప్రాంతంకు చెందిన బాలసుబ్రమణ్యం, ఈశ ఫౌండేషన్ గ్రూప్‌కు చెందిన శశికుమార్,రాజ్యలక్ష్మిల ఆచూకీ లభించలేదని ఎపిభవన్ అధికారులు వెల్లడించారు. అదృశ్యమైన ముగ్గురిఆచూకీ కనుగొనేందుకు కేంద్రంతో నిరంతరం చర్చలుజరపాలనిమంత్రి పేర్కొన్నారు.

# హెచ్‌పివి వ్యాక్సిన్ 98.47శాతం పంపిణి

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

## మిగిలిన 5,269 మందికి 31లోగా ఇచ్చేందుకు చర్యలు

## కొత్త వారి కోసం కూడా రాష్ట్రానికి 1.90 లక్షల డోసుల వ్యాక్సిన్ త్వరలో రాక




**విజయవాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** హెచ్‌పివి టీకా (వ్యాక్సిన్) పంపిణీ రాష్ట్ర వ్యాప్తంగా 98.47 శాతం పూర్తయినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ బారి నుంచి సంరక్షించే చర్యల్లో భాగంగా ఈ వ్యాక్సిన్‌ను 14- 15 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలకు ఉచితంగా అందచేస్తున్నామని చెప్పారు. స్వర్ణ గ్రామ/వార్డు లెక్కల ప్రకారం ఈ ఏడాది మార్చి నాటికి 14 ఏళ్లు వచ్చి 15 ఏళ్లు దాటని బాలికలు 3,45,377 మంది ఉండగా వీరిలో గురువారం మధ్యాహ్నం నాటికి 3,40,108 మంది (98.47శాతం )కి వ్యాక్సిన్ ఇచ్చినట్లు వెల్లడించారు. మిగిలిన 5,269 మంది బాలికలకు ఈ నెల 31లోగా వ్యాక్సిన్ అందిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం ద్వారా మొదట్లో ఉన్న అపోహలు దూరం కావడంతో తమ కుమార్తెలకు వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు ముందుకు వచ్చారని మంత్రి పేర్కొన్నారు. కొత్తగా 14 ఏళ్లు నిండిన బాలికల కోసం కూడా. తొలుత ఆగస్టు చివరి నాటికి నిర్దేశించిన వారికి వ్యాక్సిన్ పంపిణీ పూర్తి చేయాలని కేంద్రం సూచించింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 98.47 శాతం మేర పురోగతి సాధించడం విశేషం. మరోవైపు కొన్ని రాష్ట్రాల్లో వ్యాక్సిన్ పంపిణీ తక్కువగా ఉందన్న ఉద్దేశంతో డిసెంబరు 31వ తేదీ వరకు గడువు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం గురువారం సమాచారాన్ని పంపించింది. అలాగే 14 ఏళ్లు నిండిన బాలికలకు కూడా వ్యాక్సిన్ ఇచ్చేందుకు కేంద్రం ప్రభుత్వం త్వరలో 1,90,890 డోసుల వ్యాక్సిన్‌ను రాష్ట్రానికి పంపించబోతుంది. 14 ఏళ్ల బాలికలు తల్లిదండ్రులతో కలిసి వ్యాక్సిన్ కోసం నేరుగా పీహెచ్సీ, అర్బన్ హెల్త్ సెంటర్లకు వెళ్లాలని అధికారులు సూచించారు.

వ్యాక్సిన్ పంపిణీ పురోగతిని అనుసరించి కేంద్రం రాష్ట్రానికి తగిన ప్రాధ్యాన్యం ఇస్తోంది. ఈ వ్యాక్సిన్ పంపిణీ ప్రారంభమైన అనంతరం రెండు దఫాలుగా కలిపి రాష్ట్రానికి 3,81,780 డోసులు రాష్ట్రానికి అందాయి. దీనికి సమర్థంగా సద్వినియోగం చేసుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంది. డిసెంబరు 31 అనంతరం హెచ్పీవీ వ్యాక్సిన్ పంపిణీని రొటీన్ ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో జతచేస్తారు.

**రియాక్షన్ కేసులు లేవు:** వ్యాక్సిన్ పొందిన 3.40 లక్షల మంది బాలికలకు సంబంధించి ఎటువంటి రియాక్షన్ కేసులు నమోదు కాలేదని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ చక్రధర్ బాబు తెలిపారు. " గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్ పీవీ వ్యాక్సిన్ కీలకపాత్ర పోషిస్తోంది. ఈ వ్యాక్సిన్ అత్యంత ప్రభావవంతమైంది. సురక్షితమైంది కూడా. టీకా ఇచ్చిన అనంతరం బాలికలను 30 నిమిషాలపాటు అక్కడే వేచి ఉంటున్నారు. రాష్ట్రంలో కోల్డ్ చైన్ (వ్యాక్సిన్ భద్రపరిచే) సౌకర్యం కలిగిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ అందిస్తున్నారు. గార్డాసిల్4 క్వాడ్రివాలెంట్ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను సింగిల్ డోస్ విధానంలో 0.5 మి.లీ. మోతాదుగా ఎడమ పైభుజంలో ఇంట్రా మస్క్యులర్‌గా ఇస్తున్నారు అని చక్రధర్‌బాబు వివరించారు. జిల్లాల వారీగా టీకా సాధన100 శాతం, అంతకంటే ఎక్కువ సాధించిన వాటిలో అనకాపల్లి (103.93శాతం ), బాపట్ల (103.54 శాతం), చిత్తూరు (102.15శాతం ), కాకినాడ (103.51శాతం ), కోనసీమ (104.12 శాతం), కృష్ణా (103.52శాతం ), కర్నూలు (100.72శాతం ), మార్కాపురం (112.64శాతం ), నంద్యాల (101.83శాతం ), ఎన్టీఆర్ (100.58శాతం), పల్నాడు (103.49శాతం ), పార్వతీపురం మన్యం (101.51 శాతం), తిరుపతి (103.67 శాతం), వైఎస్సార్ (105.00శాతం ).90నుంచి 99.99 శాతం సాధించిన జిల్లాలను గమనిస్తే అనంతపురము (94.57 శాతం ), అన్నమయ్య (95.81శాతం ), తూర్పు గోదావరి (99.52 శాతం), ఏలూరు (94.30 ), ప్రకాశం (96.45), శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు (95.22శాతం), శ్రీసత్యసాయి (96.37 శాతం), శ్రీకాకుళం (98.12శాతం), విశాఖపట్నం (92.31శాతం),విజయనగరం (98.84శాతం), పశ్చిమ గోదావరి (99.19శాతం ) 90 శాతం కంటే తక్కువ సాధించిన జిల్లాలు గమనిస్తే అల్లూరి సీతారామరాజు (54.51 ), గుంటూరు (87.20 ), పోలవరం (73.68 )లు ఉన్నాయి.

# అంతర్జాతీయ క్రీడల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి

## ఖేలో ఇండియాలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దేశంలోని క్రీడాకారులు, యువతతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యక్షంగా సంభాషించారు. అంతర్జాతీయ క్రీడల్లో క్రీడాకారులు మరింత రాణించాలని, భారత పతాకం రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. ఖేలో ఇండియా డైలాగ్ – ఖేల్ కీ బాత్, ప్రధాని మోడీతో అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో దేశవ్యాప్తంగా ఉన్న యువ అథ్లెట్లు, యువత, యువ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. సుమారు 1,500కి పైగా విద్యాసంస్థల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లక్షలాది మంది యువతీ యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని క్రీడా రంగానికి ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. దేశంలో క్రీడా సంస్కృతిని పటిష్టం చేయాలంటే క్షేత్రస్థాయి నుంచి ప్రతిభను వెలికితీయడం అత్యంత ఆవశ్యకమని నొక్కిచెప్పిన మోడీ, ఆడేవాడే ఆనందంగా వికసిస్తాడు" అనే బలమైన సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు, క్రీడా రంగానికి చెందిన ప్రతీ ఒక్కరికీ ప్రధాని మోడీ జాతీయ క్రీడా దినోత్సవ ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో ప్రధానంగా మౌలిక వసతుల కల్పన, వర్ధమాన క్రీడాకారుల గుర్తింపు, సరైన శిక్షణ, స్పోర్ట్స్ సైన్స్ వినియోగం, క్రీడాకారుల భవిష్యత్తుకు భరోసా వంటి కీలకమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఖేలో ఇండియా ఉద్యమం ద్వారా చిన్న చిన్న నగరాలు, గ్రామాలు, పట్టణాల్లో దాగి ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మౌలిక వసతులు, వనరుల కొరత ఉన్న ప్రాంతాలకు సైతం క్రీడా సౌకర్యాలను చేరువ చేసి, క్రీడా కారులకు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలుస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా, అంతర్జాతీయ వేదికలపై భారత జెండాను రెపరెపలాడించే దిశగా, 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా భారత్‌ను క్రీడా రరంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాబోయే ఏళ్లలో అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన ప్రదర్శన చేసేందుకు ఇప్పటి నుంచే అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రణాళిక అని వెల్లడించారు. ఈ దిశగా క్రీడల్లో భారత్‌ను మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై యువత కూడా తమ సలహాలు, సూచనలను ప్రధానితో పంచుకున్నారు. క్రీడలతోనే శారీరక, మానసిక వికాసం సాధ్యమని పునరుద్ఘాటిస్తూ, మోడీ మరోసారి ఆడేవాడే ఆనందంగా వికసిస్తాడు అని గుర్తుచేస్తూ యువతలో సరికొత్త ఉత్సాహాన్ని నింపారు.

## నేపాల్‌లో చిక్కుకున్న యాత్రికులను క్షేమంగా తీసుకొస్తాం: హోంమంత్రి అనిత

**విజయవాడ,ఆగస్టు 27,ప్రభాతవార్తప్రతినిధి:** నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ యాత్రికుల గురించి హోంమంత్రి అనిత ఆరా తీశారు. ఏపీ యాత్రికుల క్షేమ సమాచారం తెలుసుకోవాలని అధికారులకు ఆదేశించారు. దిల్లీలోని ఏపీ భవన్, విదేశాంగశాఖ,భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని సూచించారు. నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ యాత్రికులను క్షేమంగా తీసుకొస్తామన్న హోం మంత్రి అనిత భరోసా ఇచ్చారు.

## పునర్విభజనపై మోడీకి ఖర్గే ఘాటు లేఖ



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మరోసారి ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ ప్రతిపాదనలను ప్రవేశపెట్టే ముందు అన్ని రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని కోరారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తాజాగా ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించే అవకాశం ఉందని ఓ టీవీ ఇంటర్వ్యూలో చెప్పిన నేపథ్యంలో ఖర్గే ఈ లేఖ రాశారు. డీలిమిటేషన్ వంటి దేశవ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన అంశంపై ప్రభుత్వం ఏకపక్షంగా ముందుకు వెళ్లకూడదని ఖర్గే సూచించారు.ఈ సందర్భంగా ఖర్గే ప్రధాని ముందు మూడు కీలక డిమాండ్లు పెట్టారు. ప్రస్తుత 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను మరో 25 ఏళ్ల పాటు కొనసాగించాలని, లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న రాష్ట్రాల వారీ సీట్ల సంఖ్యను మరో 25 ఏళ్ల పాటు కొనసాగించాలని, 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అన్ని పార్టీలతో విస్తృతంగా చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని ఖర్గే కోరారు. రాష్ట్రాల ప్రాతినిధ్యం, లోక్‌సభ సీట్ల సమతుల్యత వంటి అంశాలకు డీలిమిటేషన్‌పై చర్చల్లో కీలక ప్రాధాన్యత ఉందని కాంగ్రెస్ భావిస్తోందన్నారు. ఇప్పటికే జూలై 16న ప్రధానికి రాసిన లేఖలో అఖిలపక్ష సమావేశాల వేళ ఎలాగైనా డీలిమిటేషన్ బిలు ను నెగ్గించుకునేందుకు మహిళా బిల్లుతో కలిపి పెట్టిన కేంద్రానికి విపక్షాలన్నీ ఏకమై 2/3 వంతు మెజార్టీ రాకుండా అడ్డుకున్నాయి. దీంతో ఈసారి వర్షకాల సమావేశాల్లో ఈ బిల్లును ఎలాగైనా ప్రవేశపెట్టి నెగ్గించుకోవాలని ప్లాన్‌చేసి, ఆ మేరకు మెజార్టీకి సైతం ఇబ్బందుల్లేకుండా విపక్షాల్ని అడ్డంగా చీల్చిన కేంద్రం స్పత్ఫలితాలు సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలోవేశం నిర్వహించాలని, అన్ని రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలను పరిశీలించేందుకు తగిన సమయం ఇవ్వాలని ఖర్గే కోరారు. తాజాగా ఆ డిమాండ్లను మరోసారి ప్రధాని దృష్టికి తీసుకొచ్చారు.దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు ఎప్పటికప్పుడు ఆటంకాలు తప్పడం లేదు.

## ఆర్‌ఎస్‌ఎస్‌పై ఆంక్షలు విధించాలి: అమెరికా మత స్వేచ్ఛ కమిషన్

**వాషింగ్టన్, ఆగస్టు 27:** న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగించనున్న నేపథ్యంలో అమెరికాకు చెందిన యుఎస్‌సిఐఆర్‌ఎఫ్‌సంస్థ కీలక వ్యాఖ్యలు చేసింది.భారత్‌లో మత స్వేచ్ఛ పరిస్థితులు క్షీణిస్తున్నాయంటూ, ఆర్‌ఎస్ఎస్ సభ్యులు, ఇందుకు బాధ్యులైన భారత అధికారులపై ఆంక్షలు విధించాల్సిందేనన్నారు.


దేవాదాయ ధర్మదాయశాఖ ఆం.ప్ర.
శ్రీ గుంటి గంగమ్మ దేవతా దేవస్థానము
చింతపర్తి గ్రామం, వాయల్పాడు మం॥, అన్నమయ్య జిల్లా.
e-Procurement Tender
NIT.No.P/COE/1614/2026, Dt. 24.07.2026
ఆలయ పునర్నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.eprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : కార్యనిర్వహణాధికారిణి

దేవాదాయ ధర్మదాయశాఖ ఆం.ప్ర.ప్ర.
శ్రీ నేల మల్లేశ్వర స్వామి దేవస్థానము
తవళం గ్రామం, నిమ్మనపల్లి మం॥, అన్నమయ్య జిల్లా.
e-Procurement Tender
NIT.No.P/COE/1154/2026, Dt. 14.06.2026
మండపం, ప్రహరీగోడ నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.eprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : కార్యనిర్వహణాధికారిణి

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ
ప్రాజెక్ట్ ఆఫీసు, రాయపూడి గ్రామం, తుళ్ళూరు మండలం, అమరావతి – 522237
ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత (కేపిటల్ రీజియన్) భూ సమీకరణ పథకం
(రూపొందించడం మరియు అమలు) నియమావళి, 2025
నోటిఫికేషన్–I (నిబంధన 19(1) ప్రకారం)
భూ సమీకరణ పథకమును చేపట్టాలనే ఉద్దేశ్యపు బహిరంగ ప్రకటన
ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం, 2014
కాంపిటెంట్ అథారిటీ వారి కార్యాలయము, భూ సమీకరణ యూనిట్, మోతడక గ్రామము.
నోటిఫికేషన్ నెం.. 147/2026-LPS తేదీ: 27.08.2026
1. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత (కేపిటల్ రీజియన్) అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం, 2014 సెక్షన్ 55(4) (చట్టం నం. 11 ఆఫ్ 2014) మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత (కేపిటల్ రీజియన్) భూ సమీకరణ పథకము నియమావళి, 2025 లోని నియమము 19(1) ప్రకారం సంక్రమించిన అధికారాలను పురస్కరించుకొని కాంపిటెంట్ అధికారి వారు ఈ నోటిఫికేషన్ షెడ్యూల్‌లో తెలియపరచు విస్తీర్ణం / ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు మరియు పట్టణ ప్రాంత సౌకర్యాల అభివృద్ధి కోసము రాజధాని ప్రాంత (కేపిటల్ రీజియన్) భూ సమీకరణ పథకము చేపట్టాలనే ఉద్దేశ్యాన్ని ఇందుమూలంగా తెలియచేస్తున్నారు.
2. ఈ పథకం క్రింద సమీకరించడానికి ప్రతిపాదించబడిన భూములు రాజధాని ప్రాంత (కేపిటల్ రీజియన్) పరిధిలోకి వస్తాయి. సమీకృత పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల ప్రాజెక్ట్ కొరకు, ఈ భూములు కావలసియున్నది. ఈ పథకము యొక్క ప్రధాన ప్రయోజనము ఒక క్రమబద్ధమైన మరియు భాగస్వామ్య అభివృద్ధి, సమానమైన పునఃపంపిణీ మరియు ప్రణాళికాబద్ధమైన మౌలిక సదుపాయాలు కల్పించే విధముగా చూడడం.
3. ఈ నోటిఫికేషన్ చట్టంలోని సెక్షన్ 55(4) ప్రకారం ఈ పథకాన్ని చేపట్టాలనే ఉద్దేశముతో జారీ చేయడమైనది.
అందువల్ల ఇప్పుడు అథారిటీ ఇందు మూలముగా తెలియజేయడమేమనగా:
4. ఈ భూ సమీకరణ పథకము ప్రయోజనాల కోసం దిగువ షెడ్యూల్‌లో వివరించిన ప్రాంతాన్ని కేటాయించడం.
5. చట్టంలోని సెక్షన్ 55(4) ప్రకారం భూ యజమానులు, వాటాదారులు మరియు సాధారణ ప్రజల నుండి అభ్యంతరాలు మరియు సూచనలను తీసుకొనుట.
6. భూ సమీకరణ పథకంలో పాల్గొనడానికి ఇష్టపడుతున్న భూ యజమానులు ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజులలోపు వారి సమ్మతి, ఆధార్–ప్రామాణీకరించబడిన గుర్తింపు మరియు వారి వద్దనున్న భూ యాజమాన్య పత్రాలతో పాటు సక్రమంగా (అన్ని గడులను పూర్తిగా) నింపిన ఫారం–I ని సమర్పించవలసినదిగా తెలియచేయటమైనది.
బహిరంగ విచారణ మరియు అభ్యంతరాల పరిగణన:
7. చట్టంలోని సెక్షన్ 55(5) మరియు 2025 నియమాలలోని 19(3) ప్రకారం, ఈ క్రింద ఇవ్వబడిన 30 రోజుల వ్యవధిలో అథారిటీ ద్వారా విచారణ నిర్వహించబడుతుంది.

| తేదీ | సమయము | గ్రామము | గ్రామ పంచాయతి | ఆవాసము పేరు | విచారణ స్థలము |
|---|---|---|---|---|---|
| 25.09.2026 | 10.00 AM | మోతడక | మోతడక | మోతడక | APCRDA యూనిట్ కార్యాలయము, మోతడక గ్రామము. |

8. లిఖితపూర్వకంగా లేదా మౌఖికంగా తెలియపరచిన అన్ని అభ్యంతరాలు / సలహాలు పరిగణనలోనికి తీసుకొంటుంది. అదే విధముగా ఈ సలహాలను లేదా అభ్యంతరాలను ప్రణాళిక హేతుబద్ధత మరియు ప్రజా ప్రయోజనాల ఆధారంగా అథారిటీ వీటిని అంగీకరించవచ్చును, సవరించవచ్చును లేదా తిరస్కరించవచ్చును.
షెడ్యూల్ – ఎ : భూ సమీకరణ పథకము క్రింద ప్రతిపాదించిన భూ విస్తీర్ణం

| జిల్లా : గుంటూరు | | | మండలం: తాడికొండ | | | |
|---|---|---|---|---|---|---|
| వరుస సంఖ్య | గ్రామం పేరు | RSR విస్తీర్ణం (ఎకరాలు) | LPS కింద మొత్తం విస్తీర్ణం (ఎకరాలు) (ప్రభుత్వ భూమి మినహాయించి) | గ్రామ పంచాయతి పేరు | ఆవాసము పేరు | జనాభా లెక్కల ప్రకారము ఆవాసము కోడ్ నెం. |
| 1 | మోతడక | 2344.12 | 1654.259 | మోతడక | మోతడక | 589997 |

షెడ్యూల్ – బి: భూ సమీకరణ పథకము క్రింద గ్రామాల వారీగా ప్రతిపాదించిన భూ విస్తీర్ణం

| జిల్లా : గుంటూరు | | మండలం : తాడికొండ | | | | | గ్రామం : మోతడక | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| వరుస సంఖ్య | సర్వే నెం. | సబ్ డివిజన్ నెం. | మొత్తం విస్తీర్ణం (ఎకరాలు) | భూమి వివరము | LPS క్రింద విస్తీర్ణం (ఎకరాలు) | భూ యజమాని పేరు | హద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర |
| భూ సమీకరణ పథకము క్రింద మోతడక గ్రామములో ప్రతిపాదించిన భూ విస్తీర్ణం యొక్క వివరములు వెబ్ లాండ్ పోర్టల్ లో అందుబాటులో కలవు. | | | | | | | | | | |

సమర్పించవలసిన వివరములు
9. సమర్పించవలసిన పద్ధతి: కాంపిటెంట్ అథారిటీ కార్యాలయం / గ్రామ సచివాలయం / ఆన్‌లైన్ ద్వారా కూడా (ఈ సౌకర్యం ఉంటే) మీ అభ్యంతరాలు / సలహాలు/ సూచనలు తెలియజేయవచ్చును.
10. గడువు: ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజులలోపు.
11. సంప్రదించవలసిన వారి వివరాలు:
1. పేరు: శ్రీ కె. రాజగోపాల రావు
2. హోదా: కాంపిటెంట్ అథారిటీ
3. కార్యాలయ చిరునామా: భూ సమీకరణ యూనిట్ , మోతడక గ్రామము, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా
4. ఫోన్: 9110352371
జారీ చేసినవారు
కాంపిటెంట్ అథారిటీ
ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత భూ సమీకరణ పథకము
మోతడక యూనిట్, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా.

వార్త


శత్రువులోని మంచిని, మిత్రుడిలోని చెడును సమదృష్టితో చూడగలవాడు మహాత్ముడు.

-కన్ఫ్యూషియస్

# మానవాళి తప్పిదాలతోనే.. విపత్తులు!


హటాత్తుగా సంభవించిన విపత్తుకు హిమాలయ దేశం నేపాల్ చివురుటాకులగా వణికిపోయింది. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్య మార్పులు వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి. హటాత్తుగా సంభవించిన మూడు జిల్లాల వరదలకు మృతులసంఖ్య ఐదు వందలకు చేరిందని అంచనా. ఇంచుమించుగా 1400మందికిపైగా ఆచూకీ కోసం అన్వే షిస్తున్నారంటే నేపాల్ చరిత్రలో ఇంతటి భారీ ఉపద్రవం ఇంతకుముందెన్నడూ చూడలేదనే చెప్పాలి. గ్రామాలకు గ్రామాలే కొట్టుకునిపోయాయి. లక్షలాదిమంది నిరాశ్రయులు కావడంతో ముందు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించడం ప్రధాన బాధ్యతగా మారింది. అసలే పర్యాటక దేశం కావడంతో 30 దేశాలకు పైగా యాత్రీకులు ఈ దేశ పర్యటనకు వచ్చారు. ఆకస్మిక వరదల్లో వీరంతా ఏమ య్యారన్నదే ఆయా దేశాల ఆందోళన. ఇంతటి భారీ విపత్తుకు మానవాళి తప్పిదాలేనా, లెక్కకుమించిన అంచనాలను అధిగమించిన పారిశ్రామికీకకరణ కూడా కారణమేనా అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. హరిత వనాలు అంతరించిపోతూ ఆ ప్రాంతాల్లో పట్టణీకరణ పెరగడం కూడా ఇందుకు కారణమన్న పర్యావరణ వేత్తల హెచ్చరికలు పట్టించుకోకపోవడం కూడా ఇందుకు ప్రధాన కారణం అన్న భావన వ్యక్తం అవుతోంది. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది నిందించాల్సింది మానవుని పర్యావరణ విధ్వంసక చర్యలే బీభత్సాలకు, విపత్తులకు కారణం అవుతున్నాయని ఇప్పటికే ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేసాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుని మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకున్న నాధుడే లేకుండా పోతున్నాడు. అభివృద్ధి పేరుతో ఆయా దేశాల ప్రభుత్వాలు చేస్తున్న కొన్ని కార్యక్రమాలు పర్యా వరణానికి చేటుచేస్తున్నాయి. తాజాగా ప్రకృతి ధాటికి బుధవారం నేపాల్ చివురుటాకులగా వణికిపోయింది. రాజధాని ఖాట్మండు సమీపంలోని రాసువా, దాడింగ్ జిల్లాల ఎగువప్రాంతాల్లో సంభవించిన ప్రకృతి ప్రకోపంతో మంచుకొండ విరిగిపడటంతో అనూహ్య రీతిలో నది ప్రవాహం నీటిమట్టాలు పెరిగాయి. ఒక్కసారిగా మెరుపు వరదలు సంభవించి లోతట్టుప్రాంతాలను ముంచెత్తి వేసాయి. టిబెట్‌లో మొదలయిన వరద, బురద ఉప్పెన ఉరుముల్లేని మెరుపుల్లా వచ్చి నేపాల్ మధ్యప్రాంతాన్ని దాదాపు తుడిచిపెట్టేసిందనే చెప్పొచ్చు. గ్రామాలు, పట్టణాలు జలసమాధి అయ్యాయి. ఇప్పటివరకూ అందిన సమాచారం ప్రకారం దాదాపు 500 మందికిపైగా మృతిచెందినట్లు చెపుతుంటే వీరిలో భారతీయులే 300మందికిపైగా ఉన్నారు. వాస్తవంగా నేపాల్, టిబెట్ సరిహద్దుల్లోని బోటికోశి నది బుధవారం ఉదయం ఒక్కసారిగా ఉప్పొంగింది. మొత్తంగా ఏడు జిల్లాలకు పైగా విరుచుకుపడింది. అమెరికా, మలేసియా, దక్షిణాఫ్రికా, బ్రిటన్, నెదర్లాండ్స్, దక్షిణకొరియా తదితర దేశాల నుంచి వచ్చిన పర్యాటకుల జాడ తెలియడంలేదని చెపుతున్నారు. ఆ వరద ధాటికి నేపాల్ చైనా రోడ్డు మార్గం పూర్తిగా ధ్వంసం అయింది. బురదలో కూరు కుపోయిన ఆ ప్రాంతాన్ని భీతావహంగా మార్చింది. ఎటుచూసినా అడుగుల ఎత్తులో పేరుకుపోయిన బురద సాయం కోసం అర్థిస్తున్న జనం హాహాకారాలతో ఆప్రాంతం విషాద వాతావరణం రాజ్యమేలింది. సమాచారం అందుకున్న నేపాల్ సైన్యం సాయుధ పోలీస్ బలగాలు, నేపాల్ పోలీసులు జాతీయ విపత్తు విభాగ బలగాలు హుటాహుటిన రంగంలోకి దిగి బాధితులను కాపాడేందుకు సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన తీసుకున్నారు. అయితే మంచు కొండ విరిగిపడి వరదలు ఉధృతంగా వస్తున్న విషయం దాదాపు 45 నిమిషాలముందే చైనాకు తెలిసినా ఏమాత్రం సంకేతాలివ్వలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలను చైనా తోసిపుచ్చుతున్నది. భారత్‌లోకూడా ఈ ఉపద్రవాలకు ఏమాత్రం లోటులేదు. మొన్న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో వరదల బీభత్సాన్ని చవిచూసింది. గతంలో కేరళలాంటి దేవభూమి, అసోంలలో వరదలతో ప్రకృతి బీభత్సం సృష్టించింది. భారత్ ఉపద్రవాల మాట ఎలా ఉన్నా తరచూ భూకంపాలకు లోనయ్యే నేపాల్‌లో ఈసారి చైనా సరిహద్దువైపునుంచే ముప్పేట ముప్పు వచ్చిందన్న ఆరోపణలకు ఈ వరదలు కూడా కారణం అవుతున్నాయి. ఈ ఆరోపణలకు మూలం కూడా ఉంది. నేపాల్, భారత్ సరిహద్దుల్లో భారత్‌ను లక్ష్యంగా చేసుకుని చైనా భారీ ఎత్తున జలవిద్యుత్‌ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుపరిధిలో నీటిని వదిలిన పక్షంలో ముందుగా దెబ్బతినేది నేపాల్ ప్రాంతం. ఆపై భారత్‌లోని ఈశాన్యప్రాంతం అని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఈ ఆరోపణలన్నింటినీ డ్రాగన్ పాలకులు ఖండిస్తున్నా పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్లనే ఇలాంటి ముప్పు సంభవిస్తున్నదని విదేశీ శాస్త్రసాంకేతిక సంస్థలు చేస్తున్న హెచ్చరికలు ఈ దేశం పెడచెవిన పెట్టిందన్న భావన వ్యక్తం అవుతోంది. ముందు భూ కంపం వల్లనే ఈ వరదలు సంభవించాయని ఒకింత ఆందోళన వ్యక్తంచేసినా భారత అంతరిక్ష సంస్థ ఇస్రో, ఎన్ఆర్ఎస్ఎ, అమెరికా భూగర్భసర్వే సంస్థలు చేసిన అధ్యయన నివేదికలతో కేవలం మంచుకొండ పగలడం వల్లనే దిగువ ప్రాంతం మొత్తం జలమయం అయినట్లు నిర్ధారించారు. ఇలాంటి ఉపద్రవాల సమయంలో జరిగే ప్రాణ, ఆస్తినష్టాలను తగ్గించుకోగలిగితే అదే మేలు. ప్రస్తుత పరిస్థితుల నుంచి కోలుకునేందుకు ఈ దేశానికి వందలకోట్ల సాయం అవసరమేనన్నది నిర్వివాదాంశం. ఇలాంటి విపత్కరంలోనే ప్రపంచదేశాలు ఆపన్న హస్తం అందించాల్సిన అవసరముందని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు.

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



చార్లెస్ డీగాల్

# ప్రజావాక్కు



### ఎఐ నిర్ణయాధికారి కాదు..

కృత్రిమ మేధస్సువేగంగా అభివృద్ధి చెందుతున్నఈ యుగంలో అసలు ప్రశ్న యంత్రాలు మనుషుల్లా ఆలోచించగలవా అనేదికాదు. భూమి, నీరు, పర్యావరణ వ్యవస్థల పరిరక్షణలో మెరుగైన నిర్ణయాలు తీసుకునేందుకు అవి ఎంతవరకు తోడ్పడగలవన్నదే ప్రధాన అంశం. సాంకేతికత లక్ష్యం కేవలం పనులను సులభతరం చేయడం మాత్రమే కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, ప్రకృతి సంపదను కాపాడడం కూడా కావాలి. పెరుగుతున్న నగరీకరణ నేపథ్యంలో హైదరాబాద్ వంటి మహానగరాలకు కృత్రిమ మేధస్సు ఎంతో ఉపయోగపడు తుంది. ట్రాఫిక్ నిర్వహణ, వైద్య సేవలు, విద్య, ప్రజా సేవలు, విపత్తుల నిర్వహణ, నీటి వనరుల సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ వంటి రంగాల్లో ఏఐ సమర్థవంతమైన పరిష్కారాలను అందించగలదు. సమయాన్ని ఆదా చేయడంతో పాటు ప్రభుత్వసేవలను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా మార్చే సామర్థ్యం దీనికి ఉంది.

- సి.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### విశ్వాసం కోల్పోతున్న బ్యాంకులు

జాతీయ బ్యాంకులలో బంగారం తనఖా పెట్టి మోసపోయిన బాధితులు రోజు రోజుకూ పెరుగుతున్నారు. ఈ నెలలో ఖాతాదారులకు చెందిన బంగారు ఆభరణాలు భారీగా మాయమైన విషయం వెలుగులోకి వచ్చింది. బంగారం మాయమైన ఘటనతో ఖాతాదారుల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. పేద ప్రజలు ఎంతో కష్టనష్టాలను ఓర్చుకొని రూపాయి రూపాయి కూడ పెట్టుకుని బంగారం కొనుగోలుచేసి బ్యాంకులో అయితే భద్రంగా ఉంటాయి, వడ్డీతక్కువ ఉంటుందని బ్యాంకులను ఆశ్రయిస్తే బ్యాంకులే ఈ విధంగా మోసం చేస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి?

- డి. వెంకటరెడ్డి, బెంగుళూరు

### అలవాట్లు మార్చుకోవాలి

ఆధునిక సమాజం ఎంతో పురోగమిస్తున్నకొద్దీ రోగాలు కూడా ముసురుకుంటున్నాయి. సామాన్యుడి నుండి కోటీశ్వరుడి వరకు జీవనశైలి వ్యాధుల బారిన పడుతున్నారు. పాతకాలం రోజులే బాగుండే. శారీరక శ్రమ తగ్గడం, వాతావరణ కాలుష్యం, నీటికాలుష్యం, ప్లాస్టిక్ భూతం, మద్యపానం ధూమపానం లాంటి వ్యసనాలు ఆరోగ్యాన్ని కాటేస్తున్నాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

### ధరలను నియంత్రించండి!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను తగ్గించుట చేతకాక అవి కొనొద్దు, ఇవి కొనొద్దు విమానాలు ఎక్కి దూర ప్రయాణాలు చేయొద్దు, కార్యాలయాలకి టూ వీలర్, ఫోర్ వీలర్ మీద కాకుండా సైకిళ్ల మీద వెళ్లండని ఖర్చులు తగ్గించుకోండని పొదుపు పాటించడంటూ ఉచిత సలహాలిచ్చాయి. ఏ సౌకర్యాలు లేని కాలంలో కట్టెలపొయ్యి మీద వండుకుతినే వారు ప్రజలు. చాన్నాళ్ల తరువాత వారికి మళ్లీ అలాంటి స్థితి దాపురించింది. రోజురోజుకు పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలో సామాన్యుడిపైభారం పెరిగిపోతున్నది. బ్యాంకు ఖాతాల్లో రూ.15లక్షలు జమచేయలేదు. ఇచ్చిన హామీలు నెర వేర్చకుండా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలుపెంచేస్తూ ప్రజలనుఆర్థికంగా కృంగదీస్తున్నారు.

- కె.రామారావు, హైదరాబాద్

### గ్రామీణ రోడ్లను బాగుచేయాలి

వాతావరణ మార్పులతో ఇటీవల కాలంలో తీవ్రమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతుండడంతో గ్రామీణ రోడ్ల వెంట ప్రయాణాలు ప్రమాదకరంగా మారుతున్నాయి. తరుచుగా చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడుతుండడం, విద్యుత్ స్తంభాలు విరిగి పడుతుండడంతో కరెంట్ తీగలు తెగి రోడ్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. గ్రామస్థాయిలో అధికారులు పర్యాకాలంలో అప్రమత్తంగాఉండి ఇలాంటి పరిస్థితులలో వెంటనే రోడ్లపైఉన్న చెట్లను తొలగించేవిధంగా చర్యలు చేపట్టాలి. విద్యుత్ శాఖవారు విద్యుత్ వైర్లు తెగిన చోట ప్రమాదాలు జరగకుండా తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి మరమ్మత్తులు చేయాలి. రోడ్లు బాగా దెబ్బతిన్న చోట సంబంధిత అధికారులు మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. వానాకాలంలో రోడ్ల వెంట ప్రమాదాలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

- టి. యోగేందర్, నల్లగొండ జిల్లా

### రిజర్వేషన్లు ప్రతిభకు గొడ్డలిపెట్టు!

ప్రతిభకు పట్టం కట్టడం అంటే భారతదేశాన్ని అభివృద్ధి పథంలో శరవేగంగా పయనింపచేయడం! రిజర్వేషన్లకు మంగళం పాడి, ప్రతిభే కొలమానంగా పెద్దఎత్తున ఉద్యమానికి అంకురార్పణ గావించేలా ప్రజా సంఘాల వారు మేధావి వర్గాల వారు తీవ్రకృషిసల్పాలి! ఎందుకంటే అగ్రవర్ణాలవారికి 100 ర్యాంకు వచ్చినదక్కని ఫలం, రిజర్వేషన్ వున్నవారికి ఎక్కువ ర్యాంకు వచ్చినా ఫలం దక్కడం తీరని అన్యాయం.

-బి.మధుపాళి, నంద్యాల జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)


# సాంకేతిక సాక్ష్యాలను చట్టంలో చేర్చండి!

నిజాలు బహిర్గతం కావడానికి ఒక అవకాశం ఉన్నట్లే అని ఎందుకు భావించకూడదు? పోలీసులు 'ఫేషియల్ రికగ్నిషన్‌న ఎక్విప్మెంట్ గొడవ జరుగుతున్న ఏరియాలో ఉందనీ, దాన్ని వినియోగించుకున్నామని ఎఫిడవిట్ ద్వారా కోర్టుకు తెలియపర్చారు. (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కెమెరాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు) అయితే ఈ ఎక్విప్మెంట్ ప్రైవేట్ కాంట్రాక్టర్స్ ద్వారా వినియోగించుకోవడం జరిగింది. ఆ విధంగా చేయడం చట్టపరమా కాదా అనేది తేల్చాల్సి ఉంది. ఇలాంటి ఫేషియల్ ఎక్విప్మెంట్ వాడేందుకు చట్టమేమీలేదు. చట్టపరంగా చెల్లే విషయాన్ని అటుంచితే ముందుముందు ఇలాంటి ఉద్యమాలు చేసే వారికి ముఖ్యంగా జొరబడే సంఘ విద్రోహులకు భయాన్ని మాత్రం కలిగిస్తుంది. రైట్ టు ప్రైవసీ లాంటి విషయాలు కూడా వాదనపరంగా బయటకు వస్తాయి. చట్టపరమైన నిబంధనలు ఇలాంటి సాక్ష్యాలను బయటపెట్టే విషయంలో పరికరాల వాడకాన్ని ప్రభుత్వాలు చేయగలుగుతే పోలీసులు చట్టపరంగా పనిచేసే అవకాశం మరింతగా పెరుగుతుంది.



రావులపాటి సీతారాంరావు

పోలీసు దర్యాప్తు కొత్త పుంతలు త్రొక్కుతున్న మాట నిజం! అయితే ఈ దర్యాప్తు చట్ట ప్రకారంగానే వుందా అన్న అనుమానాలు మీడియాతో పాటు, మేధావులు కూడా లేవనెత్తుతున్నారు! చట్టపరంగా పోలీసు పనితనాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం సాంకేతికంగా అభివృద్ధి జరుగుతున్న ఈ తరుణంలో అవసరంగా మారింది! ప్రభుత్వాలు ఈ సందర్భంగా చట్టపరమైన నిబంధనలు త్వరగా చేయక తప్పదు! పోలీసులు చట్టానికి బాధ్యులు! చట్టప్రకారం ఏ చర్య అయినా వుండక తప్పదు! స్వాతంత్ర్యం తర్వాత కూడా పోలీసులను ప్రజలు తమలో కలుపుకోలేకపోతున్నారు. ఇప్పుడు ఆ కారణాలను వెతకాల్సిన అవసరం ప్రస్తుతానికి లేదు! బ్రిటిష్ వారి పాలనలో పోలీసులను మన దేశస్థులతో కఠినంగా వ్యవహరించే రీతిలో తీర్చిదిద్దారు! వారి అవసరాల నిమిత్తమే వాడుకున్నారు. అయితే బ్రిటిష్ దేశంలోని పోలీసులను మరోవిధంగాఅక్కడి ప్రభుత్వాలు చూసుకున్నాయి! ఇక్కడి పోలీసుల ముందు నిందితులు నేరాన్ని ఒప్పుకుంటే అది ఇక్కడి చట్టం ఒప్పుకోదు! అలాంటి నిబంధన ఏ ఇతర దేశాల్లో కూడా లేదని అంటారు. బ్రిటిష్ వారు వారి స్వార్థం కోసం అలాంటి పోలీసు యాక్టను అమలు చేసారు. వారు దేశం వదిలి వెళ్ళిన తర్వాత మన రాజ్యాంగ నిపుణులు కానీ, రాజకీయ నాయకులు కానీ, ప్రజాస్వామ్య వాదులు కానీ, ఈ చట్టాలను ముఖ్యంగా పోలీసులకు సంబంధించిన నిబంధనలను సవరించక పోవటంవల్ల, మన దేశ కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మార్పులు, చేర్పులూ తేకపోవటం వల్ల ఇంకా మన పోలీసును మనమే నమ్మలేని స్థితిలో వున్నాం, వుంచుతున్నాం! బ్రిటిష్ పాలకులు మన దేశం వదిలి వెళ్లినా మన రాజకీయ నాయకులు ప్రజాస్వామ్య పరిధిలో పోలీసుల వృత్తి వ్యవహారాలకు సంబంధించి తగు మార్పులు, సంస్కరణలు పేరుకే తలపెట్టారు కానీ, వాటిని ఆచరణలో పెట్టిన దాఖలాలు లేనే లేవు! స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ ఎనభై ఏళ్ల చరిత్ర తవ్వకోవాల్సిన అవసరం లేదు కానీ ఇప్పటి పాలకులు, అప్పటి పాలకులు వదిలివెళ్ళిన తర్వాత పోలీసులకు ఏం చేసారు అని విశ్లేషించుకోవటానికి పదవిలో వున్న రాజకీయ నాయకులు ఎవర్ని అడిగినా, చిరునవ్వుతో 'అడిగినవన్నీ ఇస్తున్నాం కదా! గ్రేహౌండ్స్, స్పెషల్ పోలీసు దళాలు పోలీసులకు ఇళ్ళు కట్టించటాలు' లాంటివి ఏకరవు పెడ్తారు! అదే మాటను అధికారంలో లేని వారిని అడిగితే 'అవ్వన్నీ మేము ఇచ్చినవే కదా! వాళ్ల ఖాతాలో వేసుకుంటున్నారు! అయినా పోలీసులు మాత్రం తక్కువా? ఎవరు పవర్లో వుంటే వారి భజనే చేస్తారు!' అని సన్నాయినొక్కులు బోనస్‌గా ఇస్తారు! పూర్వం రాజుల దగ్గర వుండే 'దెబ్బల అబ్బాయి' పరిస్థితిలా మారింది! ఎవరు అధికారంలో వున్నా, ప్రజాస్వామ్య పరిధిలో వున్నా, పోలీసుల పనితీరు ఎవరు అధికారంలో వుంటే వారికే వత్తాసు పలుకుతారు, చట్టాలకు కాదు అన్న అవగాహనతోనే ఈనాటి భారత పౌరులువుండటం దురదృష్టం! బ్రిటిష్ వారి పాలన తర్వాత పోలీసులకు సంబంధించినంతవరకూ సౌకర్యాలు కలిగించటం వేతనాలు పెంచటం, ఆరోగ్యభద్రత కల్పించటం లాంటి సంక్షేమ కార్యక్రమాలు ఏపార్టీ అధికారంలోకి వచ్చినా చేస్తునే వుంది. కానీ వారి 'ఇమేజ్'ను వృత్తిపరంగా వున్న బాధ్యతలను గౌరవించే ఏ చట్టం, ఏ సంస్కరణా, ఏ నిబంధనా, అర్థవంతంగా చేయకపోవటం, విశ్లేషణలో ఒక భాగంగా ఎవరైనా ఎత్తిచూపినా రాజకీయ నాయకులు పట్టించుకోవటం లేదు. ప్రజలు ఎన్నికల సమయంలో ఓటు వినియోగించుకోవటం మాత్రమే ప్రస్తుత పరిస్థితుల వల్ల చేయగలుగుతున్నారు. పోలీసులు ఈ సందర్భంగా ఎవర్నీ నిందించలేని అగమ్యగోచర పరిస్థితులలో వున్నారు! అత్యున్నతాధికారులు (అందరూ కాదు ఎక్కువమంది) అధికారంలో వున్నవారి ఆదేశాలనే (చట్ట ప్రకారం కాకపోయినా) పాటిస్తున్నారు! ఇతర దేశాల్లోమాదిరి కనీసం పోలీసు ముందు నేరం ఒప్పుదలను చట్ట పరిధిలోకి తీసుకొని వచ్చే అవకాశం పరిశీలించండి అని ప్రభుత్వాలకు విన్నవించుకొనే పరిస్థితిని కూడా కోల్పోయారు. ఇక సంస్కరణల మాట సరేసరి! అటకెక్కిన రిపోర్టులతో సరిపుచ్చుకుంటున్నారు! అనేక వైవిధ్యభరితమైన నేరాలను కానీ, ఛాలెంజి ధోరణిలో విస్తరిస్తున్న శాంతి భద్రతల సమస్యలను కానీ అందుబాటులోకి వచ్చిన సాంకేతిక నైపుణ్యాన్ని క్రమపద్ధతిలో, శాస్త్రీయంగా వినియోగించుకొనే ఎన్నో అవకాశాలను, అవగాహన వున్నా నిష్ణాతులైన ఉన్నతాధికారులు ఇంకా కొందరు పోలీసు వ్యవస్థలో బలమైన స్థంభాలుగా మారి శాఖాపరంగా సామర్థ్యాన్ని పెంపొందించాలని తహతహలాడుతున్నా, వారికి అధికారంలో వున్న వారి తోడ్పాటు కాగితాలకే పరిమితమవుతున్నది! చట్టపరంగా వృత్తి నైపుణ్యాన్ని పెంచే సామర్థ్యాన్ని చట్టాలు చేసే ప్రతినిధులు ప్రయార్టీ పరంగా ఎజెండాలోకి తీసుకోకపోవటం వల్ల పోలీసులు ప్రతి వైఫల్యానికీ జ్యుడిషియరీ ముందు తల దించుకోక తప్పటం లేదు. జ్యుడిషియరీ చాలా వరకు ఎత్తి చూపుతున్నా సవరించుకోవాల్సిన పాలకులుపట్టించుకోవటం లేదు! నిన్న గాక మొన్న ఢిల్లీ జంతర్ మంతర్ ఏరియాలో జరిగిన బొద్దింకల పార్టీ (కాక్రోచ్ జనతా పార్టీ) ఉద్యమంలో ఎందరో గాయపడ్డారు. పోలీసులకు కూడాగాయాలయ్యాయి! కేవలం విద్యార్థులే ఈ ఉద్యమంలో ఆవిధంగా బరితెగించటానికి కారణం పోలీసుల దురుసుతనం బలప్రయోగం పెల్లెట్లు తగిలేలా, లాఠీఛార్జీ భాష్పవాయు ప్రయోగాలతో సహా ఎన్నో చట్ట విరుద్ధమైన యాక్షన్ల వల్ల ఈ పరిస్థితి ఉద్భవించింది అని అంటున్నారు. శాంతియుతంగా జరుగుతున్న 'ప్రొటెస్టు'ను కాదనే హక్కు ఈ ప్రజాస్వామ్యంలో లేదు అని గట్టిగా వాదిస్తున్న తరుణంలో, పోలీసులు, సంఘ విద్రోహ శక్తులు ఈ ఉద్యమంలో జొరబడటం వల్లపోలీసుల చేయిదాటే పరిస్థితి ఏర్పడింది అని చెపుతున్నారు! సాక్ష్యాలు పోలీసుల వాదాన్ని బలపర్చేవి అఫిడవిట్ల ద్వారా ప్రవేశపెట్టమని సుప్రీంకోర్టు అడుగుతున్న నేపథ్యంలో నిజానిజాలు కొందరు (పోలీసులకు సానుభూతి పరులే కావచ్చు) పరిశీలించినప్పుడు కొన్ని విషయాలు బయటపడ్డాయి అని చెబుతున్నారు. 'ఫేస్ రికగ్నిషన్' ద్వారా (మొహం ద్వారా మనిషిని గుంపులో గుర్తుపట్టడం) ఈ మధ్య సాంకేతికంగా, నేరస్థులను పట్టుకుంటున్నారు. సిసి కెమెరాలతోసహా ఈ సాక్ష్యాలు చట్టపరంగా ప్రస్తుత చట్టాలు ఒప్పుకుంటాయా లేదా అనేది అనుమానాస్పదంగా మారింది. నిజాలు బహిర్గతం కావడానికి ఒక అవకాశం ఉన్నట్లే అని ఎందుకు భావించకూడదు? పోలీసులు 'ఫేషియల్ రికగ్నిషన్‌న ఎక్విప్మెంట్ గొడవ జరుగుతున్న ఏరియాలో ఉందనీ, దాన్ని వినియోగించుకున్నామని ఎఫిడవిట్ ద్వారా కోర్టుకు తెలియపర్చారు. (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కెమెరాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు) అయితే ఈ ఎక్విప్మెంట్ ప్రైవేట్ కాంట్రాక్టర్స్ ద్వారా వినియోగించుకోవడం జరిగింది. ఆ విధంగా చేయడం చట్టపరమా కాదా అనేది తేల్చాల్సి ఉంది. ఇలాంటి ఫేషియల్ ఎక్విప్మెంట్ వాడేందుకు చట్టమేమీలేదు. చట్టపరంగా చెల్లే విషయాన్ని అటుంచితే ముందు ముందు ఇలాంటి ఉద్యమాలు చేసే వారికి ముఖ్యంగా జొరబడే సంఘ విద్రోహులకు భయాన్ని మాత్రం కలిగిస్తుంది. రైట్ టు ప్రైవసీ లాంటి విషయాలు కూడా వాదనపరంగా బయటకు వస్తాయి. చట్టపరమైన నిబంధనలు ఇలాంటి సాక్ష్యాలను బయటపెట్టే విషయంలో పరికరాల వాడకాన్ని ప్రభుత్వాలు చేయగలుగుతే పోలీసులు చట్టపరంగా పనిచేసే అవకాశం మరింతగా పెరుగుతుంది. ●




# అన్ని భాషలకు ఆధారమైనది సంస్కృతం

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

ఇండో యూరోపియన్ మాండలికాల నుండి ఆవిర్భవించిన అతి పురాతన సంస్కృత భాష హిందూ సమాజ ఆదరణ, ఆధ్యాత్మిక భావనలకు ప్రతిరూపంగా కొనసాగుతున్నది. వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, ఇతిహాసాలకు నెలవుగా సంస్కృతం పేరు గాంచింది. భారతీయ నాగరికతతో విడదీయరాని బంధాలను పెనవేసుకున్న సంస్కృత భాష ప్రాధాన్యాన్ని, ప్రయోజనాలను, పునరుజ్జీవన ప్రయత్నాలను, రేపటి తరానికి భాష రుచిని పరిచయం చేయడం, భాషా సౌందర్యాలను అవగాహన పర్చడానికి ప్రతి ఏటా శ్రావణ మాస పూర్ణిమ పుణ్య గడియల్లో, అనగా 28 ఆగస్టు 2026న 'విశ్వ సంస్కృత దివస్' లేదా 'ప్రపంచ సంస్కృత దినోత్సవం' పాటించడం 1969 నుంచి ఆనవాయితీగా మారింది. భారత్‌లో రక్షా బంధన్ లేదా రాఖీ పౌర్ణమి రోజున ప్రపంచ సంస్కృత దినం జరుపుకోవడం పరిపాటిఅయింది. ప్రముఖ సంస్కృత పండితుడు, వ్యాకరణ కర్త అయిన పాణిని జన్మదినం సందర్భంగా ప్రపంచ సంస్కృతి దినం పాటించడం ముదావహం. అత్యంత పురాతనమైన సంస్కృత భాషకు ప్రత్యేక లిపి ఇతర భాషల నుంచి ఉద్భవించింది. పాణిని, కాళిదాస్, పతంజలి, వేదవ్యాసుడు, ఆదిశంకరాచార్యుడు లాంటి ప్రముఖులు సంస్కృత భాషకు పట్టం కట్టిన వ్యక్తులుగా నిలిచిపోయారు. ఋషులను సంస్కృత సాహిత్య మూల వనరులుగా భావిస్తాం. అందువల్లనే శ్రావణిపూర్ణిమ లేదా రాఖీ పూర్ణిమను బుల్లెట్ పర్వంగానే కాకుండా ప్రపంచ సంస్కృత దినం పాటిస్తున్నాం. అన్ని భారతీయ భాషలకు తల్లి అయిన సంస్కృతాన్ని 'అన్ని భాషల తల్లి' అని పిలుస్తున్నాం. దాదాపు 3500 ఏండ్ల క్రితం భారతంలో పుట్టిన సంస్కృతాన్ని దేవతల భాషగా పిలుస్తాం. సంస్కృత భాషను కంప్యూటర్ సైన్స్, తత్వశాస్త్రం, ఆధ్యాత్మికత, గణితం, మత సంప్రదాయాలు, సాహిత్యం, కళల అభివృద్ధికి ఉపగించడం సంతోషదాయకం. సంస్కృత భాష నుంచి ప్రఖ్యాత నినాదాలు పుట్టడం, ప్రజాదరణ పొందడం జరిగింది. 'సర్వే భవంతు సుఖినః (అందరూ సంతోషంగా ఉండాలి)', 'విద్యా దదాతి వినయం (జ్ఞానం వినయాన్ని ఇస్తుంది', 'సత్యం వద ధర్మం చర (నిజం మాట్లాడండి, ధర్మాన్ని పాటించడం)', లోకః సమస్తాః సుఖినో భవంతు (అని లోకాల జీవులు సంతోషంగా ఉండాలి)' లాంటివి బహుళ ప్రచారం, ప్రభావాలను కలిగి ఉంటూ, సామాన్య జనాలు నాలుకల్లో నానుతూ ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్, కృత్రిమమేథ, డిజిటల్ భాషాశాస్త్రంలో సంస్కృతం పాత్ర వెలకట్టలేనిది. ప్రపంచ సంస్కృతదినం రోజున విద్యాలయాల్లో సంస్కృత శ్లోకాల పఠనం, వ్యాస రచన, ఉపన్యాస, పేయింటింగ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించవచ్చు. అదే విధంగా సెమినార్లు, వెబినార్లు, కార్యశాలలు, ప్రవచనాలు లాంటి కార్యక్రమాలను కూడా నిర్వహించవచ్చు. విద్యార్థులు, యువత, భాషావేత్తలు, ఉపాధ్యాయులు, భాషా సంఘాలు చేయిచేయి కలిపి సంస్కృత పునర్ వైభవానికి కృషి చేస్తూ, మన భాషా తల్లిని ప్రపంచమానవాళికి రుచి చూపే ముమ్మర ప్రయత్నాలు చేద్దాం. ●

# పిల్లల భవిష్యత్తు ఎవరి చేతుల్లో?

తరిగోపుల నారాయణస్వామి

ప్రస్తుత సమాజంలో పిల్లల పెంపకం, విద్య, క్రమశిక్షణ, మానసిక ఒత్తిడి వంటి అంశాలు అత్యంత ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడు తల్లిదండ్రులు చెప్పిన మాటకు, ఉపాధ్యాయులు చెప్పిన మాటకు ఎంతో విలువ ఇచ్చే పిల్లలు ఇప్పుడు చిన్నచిన్న విషయాలకే తీవ్రంగా స్పందిస్తున్న ఘటనలు మన ముందుకు వస్తున్నాయి. సెల్‌ఫోన్ కొనివ్వలేదని ఆత్మహత్య చేసుకోవడం, తల్లిదండ్రులు మందలించారని ప్రాణాలు తీసుకోవడం, ఉపాధ్యాయుడు మందలించాడని మనస్తాపానికి గురికావడం వంటి సంఘటనలు కేవలం పిల్లల సమస్యలుగా కాకుండా మొత్తం సమాజం ఆలోచించాల్సిన సమస్యలుగా మారాయి. మరింత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, ఇటీవల పదో తరగతి చదువుతున్న కొందరు విద్యార్థులు ఒక ఉపాధ్యాయురాలిపై దాడి చేసి చంపిన తర్వాత, ఆమె ఇంట్లో ఉన్న నగదును కూడా తీసుకెళ్లిన ఘటన వెలుగులోకి రావడం. విద్యను అందించాల్సిన వయస్సులో ఉన్న పిల్లలు ఇంతటి దారుణానికి పాల్పడటం వెనుక ఉన్న కారణాలను మనం లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఈ పరిస్థితికి పిల్లలను మాత్రమే నిందించడం సరైనదికాదు. పిల్లల ప్రవర్తనపై కుటుంబవాతావరణం, తల్లిదండ్రుల పెంపకం, పాఠశాల వాతావరణం, స్నేహితుల ప్రభావం, సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక పరిస్థితులు, విద్యా పోటీ, మానసిక ఒత్తిడి వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా సెల్‌ఫోన్ పిల్లల జీవితంలో అవసరమైన సాధనంగా ఉండాల్సింది పోయి, కొన్నిసార్లు వారి జీవితంలో ప్రధానమైన వస్తువుగా మారుతోంది. పిల్లలకు ఫోన్ ఇవ్వకూడదని తల్లిదండ్రులు నిర్ణయించడంతప్పు కాదు, కానీ ఎందుకు ఇవ్వడం లేదో వారికి అర్థమయ్యేలా చెప్పడం ముఖ్యం. అదే సమయంలో పిల్లలు కోరిన ప్రతి దాన్ని కొనివ్వడం ప్రేమకు నిదర్శనం కాదని తల్లిదండ్రులు గుర్తించాలి. పిల్లల ప్రతి కోరిక తీర్చడం కంటే అవసరమైనది ఏది, అవసరం లేనిది ఏది అనే విషయాన్ని వారికి చిన్నప్పటి నుంచే నేర్పాలి. జీవితంలో ప్రతిదీ మనకు అనుకూలంగా జరగదని, నిరాశను కూడా ఎదుర్కోవాలని, తిరస్కారాన్ని కూడా స్వీకరించాలని పిల్లలకు తెలియాలి. మరోవైపు తల్లిదండ్రుల ఆశలు పిల్లలపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తున్నాయి. ప్రతి తల్లిదండ్రి తన బిడ్డ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకోవడం సహజమే. అయితే తమ బిడ్డ తప్పనిసరిగా డాక్టర్ కావాలి, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావాలి, ఐఏఎస్ కావాలి అనే కోరికలను పిల్లల ఆసక్తి, సామర్థ్యాలతో సంబంధం లేకుండా వారిపై రుద్దడం సరికాదు. పిల్లలప్రతిభను, అభిరుచిని, మానసిక స్థితిని గుర్తించి వారికి తగిన మార్గాన్ని చూపాలి. తల్లిదండ్రుల కలలకు విలువ ఉన్నట్లే పిల్లల కలలకు కూడా విలువ ఉంది. ప్రతి విద్యార్థి ఒకే విధంగా ఆలోచించడు, ప్రతి ఒక్కరిలో ఒకే రకమైన ప్రతిభ ఉండదు. కొందరికి చదువుపై ఆసక్తి ఉంటే మరికొందరికి క్రీడలు, కళలు, సంగీతం, సాంకేతిక రంగాలు లేదా ఇతర వృత్తులపై ఆసక్తి ఉండవచ్చు. పిల్లల భవిష్యత్తును నిర్ణయించే ముందు వారి మనసును అర్థంచేసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత. మార్కులు జీవితానికి కొలమానం కావు. పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినంత మాత్రాన విద్యార్థి జీవితంలో విఫలమైన వ్యక్తికాదు. అలాగే ఎక్కువ మార్కులు సాధించినంత మాత్రాన జీవితంలో విజయం సాధించినట్లూ కాదు.




విద్య అసలు లక్ష్యం కేవలం ఉద్యోగం సంపాదించడానికి అవసరమైన మార్కులు ఇవ్వడం కాదు, మంచి ఆలోచన, మంచి ప్రవర్తన, బాధ్యత, క్రమశిక్షణ, మానవత్వం, సమస్య లను ఎదుర్కొనే ధైర్యం వంటి విలువలను పెంపొందించ డం కూడా విద్యలో భాగమే. పిల్లలపై చదువు పేరుతో అంతులేని ఒత్తిడి పెంచితే వారు ఆ ఒత్తిడిని తట్టుకోలేక తప్పు నిర్ణయాలు తీసుకునే ప్రమాదం ఉంటుంది. అందుకే తల్లిదండ్రులు పిల్లల మార్కుల గురించి అడిగినంతగా వారి మనసు గురించి కూడా అడగాలి. పాఠశాలలో ఏం జరుగు తోంది, ఎలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి, స్నేహితు లతో ఎలా ఉంటున్నారు, ఏ విషయాలు వారిని బాధిస్తు న్నాయి అనే విషయాలను తెలుసుకునేందుకు తల్లిదండ్రులు సమయం కేటాయించాలి. ఇక పాఠశాలల్లో క్రమశిక్షణ విషయంలో కూడా సమతుల్యత అవసరం. ఉపాధ్యాయుడు విద్యార్థిని కొట్టకూడదు, తిట్టకూడదు, అవమానించకూడదు. పిల్లల హక్కులను గౌరవించడం అత్యవసరం. అయితే శారీరక శిక్షను నిషేధించడం అంటే పాఠశాలలో క్రమశిక్షణ అవసరం లేదని కాదు. విద్యార్థులను భయపెట్టి క్రమశిక్షణలో పెట్టడం ఒక పద్ధతి అయితే, వారికి బాధ్యతను అర్థం చేయించి క్రమశిక్షణను అలవాటు చేయడం మరొక మంచి పద్ధతి. పాఠశాలలో స్పష్టమైన నియమాలు ఉండాలి, వాటిని విద్యార్థులకు ముందుగానే తెలియజేయాలి. తప్పు చేసినప్పుడు తగిన విధంగా కౌన్సెలింగ్ చేయాలి. అవసరమైతే తల్లిదండ్రులను పిలిపించి సమస్యను పరిష్కరించాలి. ఉపాధ్యాయులకు కూడా విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థం చేసుకునే విధంగా శిక్షణ అవసరం. అదే సమయంలో విద్యార్థులకు తమకు హక్కులు ఉన్నట్లే బాధ్యతలు కూడా ఉన్నాయని స్పష్టంగా చెప్పాలి. ఉపాధ్యాయుడిని ప్రశ్నించడం తప్పుకాదు, కానీ అవమానించడం తప్పు. తమ అభిప్రాయాన్ని చెప్పడం విద్యార్థి హక్కే అయినా, ఉపాధ్యాయుడిపై దాడి చేయడం, బెదిరించడం లేదా అసభ్యంగా ప్రవర్తించడం మాత్రం ఏ పరిస్థితిలోనూ సమర్థించలేం. ఉపాధ్యాయుడి గౌరవాన్ని కాపాడటం కూడా విద్యావ్యవస్థ బాధ్యతే. ఒక పాఠశాలలో ఉపాధ్యాయుడు భయంతో పనిచేయాల్సిన పరిస్థితి ఏర్ప డితే అది విద్యావ్యవస్థకు ప్రమాదకరం. అదే సమయంలో విద్యార్థి భయంతో కాకుండా బాధ్యతతో క్రమశిక్షణ పాటించే వాతావరణాన్ని పాఠశాలలు కల్పించాలి. తల్లిదండ్రుల పెంపకంలో కూడా సమతుల్యత అత్యవసరం. పిల్లల ప్రతి సమస్యను తల్లిదండ్రులే పరిష్కరించడంవల్ల వారు స్వయంగా సమస్యలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. పిల్లలకు చిన్నప్పటి నుంచే బాధ్యతలుఅప్పగించాలి, శ్రమ విలువ తెలియజేయాలి, డబ్బు విలువ నేర్పాలి, సమ యం విలువ అర్థంచేయాలి. ముఖ్యంగా ఓటమిని అంగీకరించడం, తప్పును ఒప్పుకోవడం, క్షమాపణ చెప్పడం, తిరిగి ప్రయత్నించడం వంటి జీవిత నైపుణ్యాలను నేర్పాలి. పిల్లలను ప్రేమించడం అంటే వారుఅడిగిన ప్రతిదీ ఇవ్వడంకాదు, వారు సరైన మార్గంలో నడిచేలా చేయడమే నిజమైనప్రేమ. మానసిక ఒత్తిడి విషయంలో కుటుంబం, పాఠశాల రెండూ అప్రమత్తంగా ఉండాలి. పిల్లలప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పులు కనిపించినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. ఎప్పుడూ ఒంటరిగా ఉండటం, చదువుపై ఆసక్తి తగ్గడం, చిరాకుపెరగడం, నిరాశగా కనిపించడం వంటి మార్పులను పెద్దలు గమనిం చాలి. సమస్యను చిన్నదిగా భావించి పిల్లలను మందలిం చడం కంటే, ముందుగా వారి మాట వినాలి. తీవ్రమైన మానసిక ఒత్తిడి ఉన్నప్పుడు నిపుణుల సహాయం తీసుకో వడంలో ఎలాంటి సంకోచం ఉండకూడదు. ప్రేమకు వివే కం, స్వేచ్ఛకు బాధ్యత, విద్యకు విలువలు, క్రమశిక్షణకు మానవత్వం

MN 5 PAGE-GNT ffff.:MN 5 PAGE-GNT 01/01/2001 10:36 Page 1



# గుంటూరు వార్త



# మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టిన మంగళగిరి మహిళలు



**మంగళగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రాఖీ పండుగను పురస్కరించుకుని మంగళగిరికి చెందిన పలువురు మహిళలు, స్థానిక టీడీపీ మహిళా నేతలు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. గురువారం మంగళగిరి మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనుల శంకుస్థాపనకు వచ్చిన మంత్రి లోకేష్‌ను కలిసి మహిళలు రాఖీలు కట్టారు. రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మహిళల నుండి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు ఆగస్టు 14, ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం ప్రత్యేకంగా నిర్వహించిన మహిళా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో, వివిధ సమస్యలతో వచ్చిన మహిళల నుండి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుండి ప్రత్యక్షంగా అర్జీలు స్వీకరించారు. మహిళలు స్వేచ్ఛగా సమస్యలు చెప్పుకునే వాతావరణం ఇవ్వడం మా ధ్యేయమని, వచ్చిన సమస్యలను ఒక నిర్ణీత సమయం లోపు పరిష్కరించి, మహిళలకు అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.



# ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన గవర్నర్

**బొప్పూడి కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన గవర్నర్...**

**రూ.10.99 కోట్ల టీటీడీ నిధులతో చేపట్టిన పనులకు భూమిపూజ చేసి, వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్న అబ్దుల్ నజీర్..**

**గ్రామ విశిష్టత, ఆలయ విశేషాలను స్వయంగా గవర్నర్ కు వివరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, ఆగస్టు27, ప్రభాతవార్త :** బొప్పూడి కొండపై కొలువైన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా రూ.10.99 కోట్ల టీటీడీ నిధులతో చేపట్టిన పలు పనులకు గురువారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి బొప్పూడి కృష్ణ మోహన్, జిల్లా న్యాయమూర్తి, జిల్లా



ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహా పలువురు ప్రముఖులతో కలిసి గొప్ప దైవకార్యంలో పాలుపంచుకోవడం మంచి ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. గురువారం బొప్పూడిలో జరిగిన ఆలయాభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బొప్పూడి గ్రామ విశిష్టత, వేంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయ విశేషాలను ప్రత్తిపాటి స్వయంగా గవర్నర్ కు వివరించారు. తమ నియోజకవర్గంలో ఒక మంచి కార్యక్రమానికి విచ్చేసిన గవర్నర్ కు ప్రత్తిపాటి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. గురువారం చిలకలూరిపేట మండలం బొప్పూడి పర్యటనకు విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్ స్థానిక కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా పలు పనలుకు



శంకుస్థాపన చేశారు. తొలుత గ్రామంలో నిర్మించనున్న పుష్కరిణి పనులకు భూమిపూజ చేసిన ఆయన, అక్కడే ఏర్పాటుచేయనున్న గరుడ విగ్రహానికి శంకుస్థాపన చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ పండితుల వేదాశ్వీరచనం పొందారు. తర్వాత కొండపైకి వెళ్లే మెట్లమార్గం వద్ద అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన ఆయన.. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు గవర్నర్ నజీర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీస్ పరేడ్ లో పాల్గొని పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఐజీ సర్వశ్రేష్ట త్రిపాటి, జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జేసీ సంజన సిన్హా, ఆర్డీవో బాలకృష్ణ, కూటమి నాయకులు ఆడక స్వాములు, షేక్ కరిముల్లా, జవ్వాజి మధన్ మోహన్, అంబటి సొంబాబు, గుంటి కోటేశ్వరరావు, వలేటి లక్ష్మీ నారాయణ, వలేటి హిమవంతరావు, గ్రామ నాయకులు, అధికారు తదితరులు పాల్గొన్నారు.


# ఘోర దుర్ఘటనలో ఏడుగురు మరణించడం అత్యంత బాధాకరం : ప్రత్తిపాటి

- ప్రమాదంలో 7 గురు మరణించడం మిక్కిలి విషాదకరం...
- పుట్టినరోజు వేడుకలకు వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగింది...
- వేలూరు గ్రామానికి చెందిన 15 మందిలో ఏడుగురు మరణించారు. ..
- మృతుల్లో ఆరుగురు మహిళలే. ..

**చిలకలూరిపేట, ఆగస్టు27, ప్రభాతవార్త :**
చిలకలూరిపేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మరణించడం అత్యంత బాధాకరమని, వేలూరు గ్రామానికి చెందిన 15 మంది ఆటోలో పుట్టిన రోజు వేడుకలకు వెళ్లి వస్తూ, ప్రమాదానికి గురయ్యారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం అర్థరాత్రి 12.45 గంటలకు ప్రమాదం జరిగిందని, దుర్ఘటనపై వెంటనే పోలీస్ వారిని, వైద్యాధికారుల్ని అప్రమత్తం చేశామని ఆయన చెప్పారు.









ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై స్థానిక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నక్షతగాత్రుల్ని ప్రత్తిపాటి గురువారం ఉదయం పరామర్శించారు. బాధితులు, వారి కుటుంబసభ్యులతో మాట్లాడిన ఆయన, అధైర్యపడవద్దని, అన్నివిధాలా అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం వైద్యులతో మాట్లాడిన ప్రత్తిపాటి... బాధితులు కోలుకునేవరకు మెరుగైన వైద్యసేవలు అందించాలని, గుంటూరు.. విజయవాడకు తరలించాలని సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. బుధవారం అర్ధరాత్రి జాతీయ రహదారిపై ఆటోను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో ఒకే గ్రామానికి చెందిన ఏడుగురు మరణించారని, చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రి, ప్రైవేట్ ఆసుపత్రి, గుంటూరు జీజీహెచ్ లో చికిత్స పొందుతున్నవారిలో కొందరి పరిస్థితి విషమంగానే ఉందని, వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యుల్ని ఆదేశించినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. దుర్ఘటన గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియచేశామని, మృతుల కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరినట్టు ప్రత్తిపాటి తెలిపారు. దుర్ఘటన సమాచారం తెలిసిన వెంటనే



సీఎంవో అధికారులు, హోం మంత్రి అనిత అధికారులతో మాట్లాడారని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేటలో ఈ మధ్యకాలంలో ఇంతటి ఘోర ప్రమాదం ఎప్పుడూ జరగలేదని, పొరపాటు ఎవరిదైనప్పటికీ పేద కుటుంబాలకు చెందిన ఏడుగురు చనిపోవడం దారుణమని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రుల్లో ముగ్గురు చిలకలూరిపేట ప్రైవేట్ ఆసుపత్రిలో, నలుగురు గుంటూరు జీజీ హెచ్ లో చికిత్స పొందుతున్నారని వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. దుర్ఘటనలో ఒక చిన్నపాప సురక్షి తంగా బయటపడిందని ప్రత్తిపాటి చెప్పారు. మరణించిన ఏడుగురిలో 6 గురు 50 ఏళ్ల పైబడిన మహిళలని, ఒకరు పురుషలని, వారంతా ఘటనాస్థలంలోనే చనిపోయారన్నారు. గుంటూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడి. అక్కడ చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించామన్నారు. మృతులు కుటుంబాలను ఆదుకోవడానికి అన్ని విధాలా సహకరిస్తామని.. ప్రైవేట్ ట్రావెల్స్ వారితో మాట్లాడి, తగిన పరిహారం అందించేలా చూడాలని అధికారుల్ని ఆదేశించామని ప్రత్తిపాటి తెలిపారు. టీడీపీ బీమా ఉన్న వారికి త్వరలోనే పార్టీ నుంచి సాయం అందుతుందన్నారు. మృతులు కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన ప్రత్తిపాటి.. ప్రభుత్వపరంగా ఆ కుటుంబాలకు అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.

# మంగళగిరిలో మోడరన్ రైతు బజార్ నిర్మాణానికి మంత్రి లోకేష్ శంకుస్థాపన

**5.90 ఎకరాల్లో రూ.18.55 కోట్ల వ్యయంతో మోడరన్ రైతు బజార్ నిర్మాణం**

**మంగళగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త** దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో వేగంగా అడుగులు పడుతున్నాయి. మంగళగిరి పట్టణం నిడమర్రు రైల్వే గేట్ వద్ద ఆధునిక హంగులతో మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనులకు గురువారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ముందుగా నిడమర్రు రోడ్డులోని శంకుస్థాపన ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం మోడరన్ రైతు బజార్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ప్రాజెక్టు నమూనా చిత్రాలను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.



**ఆధునిక హంగులతో మంగళగిరిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఏర్పాటు**

మంగళగిరి ప్రజలు, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి లోకేష్ మోడరన్ రైతు బజార్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 5.90 ఎకరాల విస్తీర్ణంలో, అరబిందో ఫార్మా ట్రస్ట్ సీఎస్ఆర్ నిధులు రూ.18.55 కోట్ల వ్యయంతో ఈ రిటైల్ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ను నిర్మించనున్నారు. ఆధునిక సౌకర్యాలతో పరిశుభ్రంగా, వినియోగదారులకు అనుకూలంగా, పర్యావరణహితంగా ఉండేలా ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ఏర్పాటుచేయనున్నారు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం 71,925 చదరపు అడుగులు. రిటైల్ మార్కెట్ లో కూరగాయల విక్రయాల కోసం 102 స్టాళ్లు, పండ్లు, పూల విక్రయాల కోసం 54 ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. ఇతర రకాల వస్తువుల కోసం మొత్తం 60 షాపులు ఏర్పాటుచేస్తారు. హోల్ సేల్ మార్కెట్ లో అన్ లోడింగ్ ప్లాట్ ఫామ్స్ 18, కూరగాయల షాపులు 23 ఉండనున్నాయి. కోల్డ్ స్టోరేజీ, వెజిటబుల్ వాష్ ఏరియాస్, అడ్మిన్, మెయింటెనెన్స్ ఏరియాస్, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించనున్నారు. సరుకులు తరలించే వాహనాలు, టూ వీలర్స్, ఫోర్ వీలర్స్ కోసం పార్కింగ్ సౌకర్యం కల్పించనున్నారు.



ఈ కార్యక్రమంలో అరబిందో ఫార్మా ట్రస్ట్ వైస్ ప్రెసిడెంట్ జీ.భీముడు, ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీమ్ బాషా, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీ దేవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రూరల్ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, జొన్నాదుల బాలకృష్ణ గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్లో అభివృద్ధికి పట్టం కడతాం

**రూ.8.75 కోట్లతో డ్రెయిన్లు, మంచినీటి పైపులైన్ల, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు ఆగస్టు 26, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని ఎన్నో ఏళ్లగా వెనకబడిన ప్రాంతమైన ప్రగతి నగర్లో అభివృద్ధికి పట్టం కడుతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ ఛైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక ప్రగతి నగర్, బాలాజీ నగర్ నందమూరి కాలనీ ప్రాంతాలలో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, పైపులైన్ల నిర్మాణానికి రూ. 8.75 కోట్లతో ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో డ్రెయిన్లు, రోడ్లు, మంచినీటి పైపు లైన్ల నిర్మాణం వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పదేళ్ల వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ప్రధాన ప్రాంతాల్లో సైతం రోడ్ల నిర్మాణం చేపట్టిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మారుమూల కాలనీలకు మంచినీళ్లు కూడా అందించలేదని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.350 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వంద కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేశామన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటున్నామని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేశామని తెలిపారు.



తల్లికి వందనం అమలుతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి బాటలు వేశారన్నారు. ఇప్పటికే గూగుల్ వంటి పెద్ద సంస్థలు రాష్ట్రానికి తరలివచ్చాయని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు.

# గుంటూరు కార్పొరేషన్ ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉండాలి

**నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**


**గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 27, ప్రభాతవార్త :** గుంటూరు నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా అధికారులు సిద్ధంగా ఉండాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతులపై నివేదిక ఇవ్వాలని కోరారు . గురువారం నగరపాలక సంస్థ ప్రధాన



కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లుపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియకు సిద్ధంగా ఉండాలని, వార్డ్ ల వారీగా పోలింగ్ కేంద్రాల పరిధిలోని డోర్ నంబర్లపై పట్టణ ప్రణాళిక టిపిబిఓలు, ఆర్ఐలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అందుకు తగిన విధంగా వార్డ్ లలో విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఎలక్షన్ సెల్ సూపరిండెంట్‌ని ఆదేశించారు. అలాగే రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు, రిసెప్షన్ సెంటర్, కౌంటింగ్ సెంటర్లకు హాల్స్ ని గుర్తించాలని సిటి ప్లానర్‌ని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మెటీరియల్ ని తెప్పించడానికి మేనేజర్ చర్యలు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సర్ విచారణపై వివరాలు అడిగి తెలుసుకొని, ప్రతి నోటీసుని క్షుణ్ణంగా పరిశీలించి, విచారణ చేయాలని, ఏఈఆర్‌ఓలు పూర్తి స్థాయి పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపీ రెహ్మాన్, డిప్యూటీ తహశీల్దార్లు నాగ మల్లేశ్వరరావు, కిరణ్మై, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

# రెండేళ్ల కూటమి పాలనపై ఎమ్మెల్సీ ఆలపాటి ఇంటింటి ప్రచారం

**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 27(ప్రభాతవార్త):** రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలు గమనించారని, నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని 25వ వార్డులో కూటమి నాయకులతో కలిసి పర్యటించి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించి ప్రజల నుండి వినతులను స్వీకరించిన శాసన మండలి సభ్యులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ఆలపాటి రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి నేతల సహకారంతో రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రజలు కూడా గమనించి కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్, వసంతం అశోక వర్ధన్, 25వ వార్డు నాయకులు, మైలా కోటేశ్వరరావు, దేశబోయిన పోతురాజు, బాజీ, సాధిక్, చిన్నా,, పార్టీ నాయకులు రావి చిన్ని,, కోగంటి రోహిత్, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, జొన్నాదుల మహేష్, డా.వేమూరి శేషగిరిరావు ,తదితరులు పాల్గొన్నారు.



# చిలకలూరిపేట వద్ద రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరం

**-ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు**

**చిలకలూరిపేట, ఆగస్టు27, ప్రభాతవార్త :** చిలకలూరిపేట అడ్డరోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే స్పందించిన ఎంపీ, ఘటన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని, మృతదేహాలను పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ..ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరఫున తగిన న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.



28PLD 6ffff.qxd:28PLD 6.qxd 01/01/2001 10:40 Page 1



# టీడీపీ పల్నాడు జిల్లా కమిటీ సమావేశం



**నరసరావుపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా కార్యాలయంలో గురువారం టీడీపీ పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్. జానీ సైదా, ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఉంచుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుండే పూర్తి స్థాయిలో సమాయత్తం కావాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు జానీ సైదా సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, ప్రతి మండలంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలన్నారు. టీడీపీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి సూచించారు. ఎన్నికల సేవల్లో గ్రామస్థాయిలో రాజకీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజల మద్దతును కూడగట్టేందుకు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు, దరువురి నాగేశ్వరరావు, మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, బత్తినేని శ్రీనివాసరావు, కార్యాలయం కార్యదర్శి గొట్టిపాటి జనార్దన్ బాబు, కోశాధికారి తిరుమలకొండ నరసింహారావు, మీడియా కోఆర్డినేటర్ గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి షేక్. అబ్దుల్ గఫర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

# మా మొర ఆలకించండి..

## కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు27, ప్రభాతవార్త:** ఏఎన్‌యులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మా మొర ఆలకించండి అంటూ దీక్షలు చేస్తున్నారు. వారి దీక్షలు గురువారానికి 33వ రోజుకు చేరుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో దీర్ఘకాలంగా పనిచేస్తున్న అర్హులైన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సేవలను జీఓ ఎంఎస్. నెంబరు114 ప్రకారం క్రమబద్ధీకరించాలని కోరుతున్నారు. అలాగే ప్రభుత్వం విడుదల చేసిన జీఓ ఎంఎస్ నెం.46, జీఓ ఎంఎస్ నెం.14 ప్రకారం మాకు యూజీసీ పే స్కేల్స్ అమలు చేయాలని, అలాగే ఐదేళ్ల వర్సిటీ కమిటీ సిఫార్సు మేరకు వేతన పెంపును అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాల్లో తమ దీర్ఘకాలిక బోధన అనుభవం, అర్హతలు, ఏపీఏ స్కోర్లను యూజీసీ నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకోవాలని వేడుకుంటున్నారు. ముఖ్యంగా జీ.ఓ.ఎంఎస్ నెంబరు 20 ప్రకారం యూజీసీ పే స్కేల్ పొందిన వారికే అర్హత అనే నిబంధన కారణంగా తమకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. తమకు తగిన



మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం, ఉన్నత విద్యాశాఖ, వర్సిటీ అధికారులు తమ సమస్యలపై స్పందించి పరిష్కరించాలని విన్నవించారు. తమకు న్యాయం జరిగే వరకు శాంతియుతంగా, ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ఏపీ పారామెడికల్ జేఏసీ

**నరసరావుపేట క్రైమ్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ పారామెడికల్ జేఏసీ పిలుపు మేరకు పల్నాడు జిల్లాలో కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగు లు చేపట్టిన నిరసన కార్యమ్రాలు కొనసాగుతు న్నాయి.



ఇప్పటికే నాలుగు రోజులుగా ఉద్యోగులు బ్లాక్ బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి మూడు రోజుల భోజన విరామ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఏపీ పారామెడికల్ జేఏసీ నిర్ణయించింది. కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, 100 శాతం గ్రాస్ జీతం అమలు చేయాలని, ఉద్యోగుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. అలాగే హెల్త్ కార్డులు మంజూరు చేయడం, పెయిడ్ లీవ్స్ అమలు చేయడం, ఉద్యోగులకు మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్స్ అవకాశం కల్పి ంచాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమాల్లో కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులందరూ ఐక్య ంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిపిలు పునిచ్చారు. కార్యక్రమానికినాగరాజుకుమారి, ఎల్లమందరెడ్డి, హనుమాన్ నాయక్, మల్లేశ్వరరావు, సురేష్ బాబు నాయకత్వం వహించారు.

## రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ ఎస్ఆర్‌టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం రాష్ట్రవ్యాప్తంగా గేట్ మీటింగ్‌లు నిర్వహించారు. సెప్టెంబర్ 1న రీజనల్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుల



సమస్యలు నెలలు, సంవత్సరాలు గడుస్తున్నా పరిష్కారం కాకపోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, గ్రాట్యుటీ బకాయిలు అందకుండానే అనేక మంది ఉద్యోగులు మృతి చెందుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన సెటిల్‌మెంట్ మొత్తాలను వెంటనే చెల్లించాలని కోరారు. 1996 నుంచి 2014 మధ్య హయ్యర్ పెన్షన్ కోసం ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించి పీఎఫ్ కార్యాలయానికి యాజమాన్యం జమ చేసిన మొత్తాలను తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. హయ్యర్ పెన్షన్ దరఖాస్తుదారులకు ప్రొరేటా పద్ధతిలో లెక్కలు కట్టి పీఎఫ్ ద్వారా జరిగిన నష్టాన్ని సరిచేయాలని, ఇందుకోసం ఆర్టీసీ యాజమాన్యం పీఎఫ్ కమిషనర్‌తో చర్చించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. నష్టపోయిన ఉద్యోగుల నుంచి అర్జీలు స్వీకరించి పీఎఫ్ కార్యాలయానికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 2013, 2017 పే స్కేళ్లలోని నిజ వేతనాల ఆధారంగా హయ్యర్ పెన్షన్ అర్జీదారుల లెక్కలను పీఎఫ్‌కు పంపి న్యాయం చేయాలని కోరారు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి, ఆయన భార్యకు సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలన్నా రు. సమస్యలు పరిష్కారం కాని పక్షంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 1న రీజనల్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు బి.ఎస్.ఎన్. సింగ్, ఐ. ప్రభాకర్, ఎం. మస్తాన్‌రావు, టి.ఎస్. రావు, ఆలీ గోరీ, ఎం.ఆర్.కే. రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎమ్‌రెడ్డి ఫార్మసీ కళాశాలలో ఖేల్ కీ బాత్, పీఎం కే సాత్"

**రొంపిచర్ల, ఆగస్టు 27, ప్రభాతవార్త:** నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెం గ్రామంలోని ఏ.ఎం. రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో గురువారం ఖేలో ఇండియా ఆధ్వర్యంలో"ఖేల్ కీ బాత్, పీఎం కే సాత్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని వీక్షి ంచారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం పతకాలు సాధించడానికి మాత్రమే కాకుండా ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రధానమంత్రి సందేశం ద్వారా దేశంలో క్రీడలకు లభిస్తున్న ప్రోత్సాహం గురించి తెలుసుకోవడం ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. భార్గవ్ భూషణ్ రావు మాట్లాడుతూ గ్రామీణ యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కల్పిస్తున్న స్ఫూర్తి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సీహెచ్. అజయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ పి. తిరుపతయ్య, విభాగాధిపతులు డాక్టర్ జె. లక్ష్మీ ప్రసన్న, వెంకట గోపయ్య, విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అరుణాచలంలో భక్తులకు అన్నదానం

**గురజాల, ఆగస్టు 27 ప్రభాతవార్త :** గురజాల పట్టణానికి చెందిన స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో గిరి ప్రదిక్షణ చేసే భక్తులు, సాధువులకు అన్నదానం చేశారు. దాతల సహకారంతో కామాక్షి అమ్మవారి ఆలయం వద్ద సుమారు 5 వేల మందికి అన్నదానం చేశారు. ఫౌండేషన్ చైర్మన్ విశ్వనాథం



మాట్లా డుతూ భక్తులు అన్నదానంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నదానంకు మానవతాదృక్పథంతో సహకారం అందించాలన్నారు. గురజాలకు చెందిన జవ్వాజి గణపతి, దొండపాటి మల్లిఖార్జునరావు, కటికల నాగేశ్వరరావు, చందోలు కోటిరత్నం, తంగెడ ప్రసాద్, పెద్దకొండూరుకు చెందిన వెలివెల రాము, మొలబంటి వెంకటేశ్వరరావు, జయవర్ధన్, సత్యదేవ్, ఉదయ్‌కుమార్, చాముండేశ్వరి, సత్తెనప ల్లికి చెందిన గుండా రమేష్, తెనాలికి చెందిన గోపిశెట్టి సాంబయ్యకు ఆర్థికసాయం అందించా రన్నారు. ఈ కార్యక్రమంలో కొలసాని అనురాధ, గుడివాడ గీతిక, యజ్ఞనారాయణ, వందనపు నాగేంద్రబాబు, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో వర్షాభావాన్ని అధిగమించవచ్చు

**యడ్లపాడు, ఆగస్టు 27, ప్రభాతవార్త :** ప్రకృతి వైపరీత్యాలను సైతం తట్టుకునే సామర్థం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసే పంటలకు ఉంటుందని పల్నాడు జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ కె అమలకుమారి తెలిపారు. యడ్లపాడు మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన మహిళా రైతు మల్లేశ్వరి సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పొలాన్ని గురువారం అమలకుమారి సందర్శించారు. వర్షాభావ పరిస్థితులు



నెలకొన్నప్పటికీ మునగ, అరటి, వివిధ రకాల కూరగాయలను సాగు చేస్తూ మంచి ఆదాయం పొందుతున్న మల్లేశ్వరిని ఆమె అభినందించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి జీవామృతాన్ని పిచికారీ చేయడంతో పాటు అవసరాన్ని బట్టి కోడిగుడ్డు ద్రావణం, పంచగవ్య వంటి సహజ ద్రావణాలను వినియోగించాలని సూచించారు. పంటలను ఆశించే పురుగు తెగుళ్ల నివారణకు అవసరమైనప్పుడు వేపగింజల కషాయం లేదా నీమా తయారు చేసి పిచికారీ చేయడం ద్వారా రసాయన అవశేషాలు లేని నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయం రైతులకు తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయాన్ని అందించడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంలో కీలకపాత్ర పోషిస్తుందని అమలకుమారి పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఫార్మాట్ మాస్టర్ ట్రైనర్ వెంకటేశ్వరరావు, ఎన్ఎఫ్ఏ శ్రీవల్లి, రైతులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రగతిపై పాలకవర్గ సమావేశం

**పారిశ్రామిక ప్రగతిపై పాలకవర్గ సమావేశంలో సుదీర్ఘ చర్చ**

**చైర్మన్ డేగల ప్రభాకర్ అధ్యక్షతన కీలక అంశాలపై సమీక్ష**

**గుంటూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయడం, కార్పొరేషన్ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం, పారిశ్రామిక రంగానికి మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టడంపై నేడు తాడేపల్లిలోని ఏపీఐడీసీ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఏపీఐడీసీ చైర్మన్ డేగల ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, కార్పొరేషన్ ఉన్నతాధికారులు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. కార్పొరేషన్‌కు సంబంధించిన పలు కీలక అంశాలపై అధికారులు సమగ్ర వివరాలను పాలకవర్గానికి అందించారు.

**అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష**

సమావేశంలో ఏపీఐడీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ కార్యక్రమాలు, కార్పొరేషన్ అభివృద్ధి పురోగతి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాల ఫలితాలను సమీక్షించడంతో పాటు, మరింత సమర్థవంతంగా ముందుకు వెళ్లేందుకు అవసరమైన చర్యలపై పాలకవర్గ సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. పారిశ్రామిక రంగానికి అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం, పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించడం, పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో చర్చించారు.

**పాలకవర్గ సభ్యుల సూచనలు**

కార్పొరేషన్ అభివృద్ధి, పనితీరు, భవిష్యత్ కార్యాచరణపై పాలకవర్గ సభ్యుల నుంచి చైర్మన్ డేగల ప్రభాకర్ సూచనలు, సలహాలు స్వీకరించారు. సభ్యులు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడిస్తూ కార్పొరేషన్‌ను మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సి న చర్యలపై పలు సూచనలు చేశారు. అధికారులు అందించిన నివేదికలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పరిశీలించిన పాలకవర్గం, పెండింగ్‌లో ఉన్న అంశాలను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్లాల్సి న అవసరాన్ని గుర్తించింది.

**పారిశ్రామిక ప్రగతికి ప్రాధాన్యత**

రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులను ప్రోత్సహించడంతో పాటు కొత్త పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించడంలో ఏపీఐడీసీ మరింత చురుకైన పాత్ర పోషించాల్సి న అవసరంపై సమావేశంలో చర్చ జరిగిం ది. పారిశ్రామికవేత్తలకు ఎదురయ్యే సమస ్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కా రానికి సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచనలు చేసినట్లు సమావేశంలో వెల్లడించారు. కార్పొరేషన్ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాల్లో వేగం, పారదర్శకత, సమర్థతకు ప్రాధాన్యత ఇవ్వాలని చర్చించారు.

**భవిష్యత్ కార్యాచరణపై దృష్టి**

ఏపీఐడీసీ భవిష్యత్ కార్యాచరణకు సంబంధించి కూడా సమావేశంలో కీలకంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా కార్పొరేషన్ తన కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పాలకవర్గం అభిప్రాయ పడింది. కార్పొరేషన్‌కు అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో వేగం పెంచాలని నిర్ణయించారు. పారిశ్రామిక రంగానికి అవసరమైన మద్దతు, మౌలిక వసతులు, సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఏపీఐడీసీ తన వంతు సహకారం అందించాలనే అంశంపై సమావేశంలో చర్చ జరిగింది.

**చైర్మన్ డేగల ప్రభాకర్**

ఈ సందర్భంగా ఏపీఐడీసీ చైర్మన్ ....డేగల ప్రభాకర్.... మాట్లాడుతూ, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో ఏపీఐడీసీకి ఉన్న బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తించేందుకు కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు



తీసుకోవాలని తెలిపారు. పారిశ్రామిక రంగానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా ఏపీఐడీసీ తన కార్యకలాపాలను మరింత వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్పొరేషన్ అభివృద్ధికి సంబంధించి పాలకవర్గ సభ్యులు అందించిన సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగుతామని చైర్మన్ తెలిపారు.

**అధికారులకు దిశానిర్దేశం**

కార్పొరేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న చైర్మన్, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎదురవుతున్న సవ ్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాలకవర్గ నిర్ణ యాలు, సూచనలను సమర్థవంతంగా అమలు చేయ డంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని అధికారులకు సూచించినట్లు సమాచారం. రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి అనుకూలమైన వాతావరణం మరింత బలోపేతం అయ్యేలా ఏపీఐడీసీ తరఫున అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో ఏపీఐడీసీ యండి రఘునాధ, పాలకవర్గ సభ్యులు, జలగం రాజారావు, సందీప్ , మల్హోత్రా, బాలబరతి, రమణయ్య మరియు కార్పొరేషన్ ఉన్నతాధికారులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# వినుకొండ నియోజకవర్గ అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్న బొల్లా

**తెదేపా సీనియర్ నాయకులు లగడపాటి, మురళీకృష్ణ**

**వినుకొండ, ఆగస్ట్27, ప్రభాతవార్త:** వైకాపా ఐదేళ్ల పాలనలో డీఎస్సీ నిర్వహించకుండా, జాబ్ క్యాలెండర్ హామీని నెరవేర్చకుండా నిరుద్యోగ యువతను దగా చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా తెదేపా సీనియర్ నాయకులు విమర్శించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ చీఫ్‌విప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు లగడపాటి వెంకట్రావు, ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణయాదవ్ మాట్లాడారు. వైసీపీ నేతల వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండను తానే అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకోవడం మానేసి తన ఐదేళ్ల హయాంలో ఎన్ని రోడ్లు, డ్రైనేజీలు నిర్మించారో చెప్పాలన్నారు. తాగునీటి సమస్యకు ఏ శాశ్వత పరిష్కారం చూపించారో, ఎన్ని భారీ ప్రాజెక్టులు తీసుకొచ్చారో లెక్కలతో ప్రజల ముందుకు రావాలని లగడపాటి వెంకట్రావు సవాల్ చేశారు. గతంలో ఎన్ఎస్పీ కాలనీ వద్ద జరిగిన ఘటనలో వాస్తవాలను వక్రీకరించారని, తాను గొడవను సద్దుమణిగించేందుకే వెళ్లానని పేర్కొన్నారు. రాజకీయ విభేదాలను వ్యక్తిగత కక్షలుగా మార్చి కేసులతో ఇబ్బందులకు గురిచేసినా తాము వెనక్కి తగ్గలేదన్నారు. వైసీపీ నేత అమ్మిరెడ్డి అంజిరెడ్డి కూడా ఇతరులపై వెన్నుపోటు



పార్టీ మార్పుల గురించి విమర్శించే ముందు తన రాజకీయ ప్రయాణాన్ని గుర్తు చేసుకోవాలని మీసాల మురళి హితవు పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని వారు పేర్కొన్నారు. దశాబ్దాల వినుకొండ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా సుమారు రూ.239 కోట్ల భారీ తాగునీటి పథకం, గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు సహా మౌలిక వసతుల అభివృద్ధి ప్రజల కళ్లముందే కనిపిస్తోందన్నారు. ఈ అభివృద్ధిని రాజకీయంగా జీర్ణించుకోలేకే బొల్లా బ్రహ్మనాయుడు సహా వైసీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల ముందుకు వెళితే ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో వినుకొండ ప్రజలే తీర్పు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బచ్చు అంజిరెడ్డి, ఎండ్లూరి వీరయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రబాబుకు పీహెచ్‌డి ప్రదానం

**ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్ట్27, ప్రభాతవార్త:** ఏఎన్‌యు లోని రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధన చేసినందుకు నలుకుర్తి రవీంద్రబాబుకు పీహెచ్‌డి డిగ్రీని ప్రదానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి. సుధాకర్ తెలిపారు. రవీంద్రబాబు ఇన్నోవేటివ్ మెథడాలజీస్ ఫర్ ద ఎస్టిమేషన్ ఆఫ్ యాక్టివ్ ఇంగ్రిడెంట్ ఇన్ బల్క్ డ్రగ్ డోసేజ్ ఫ్రమ్ యూజింగ్ లిక్విడ్ కాలమ్ క్రొమటోగ్రఫీ అనే అంశంపై చేసిన పరిశోధనకు పర్యవేక్షకులుగా ఆచార్య యం. సుబ్బారావు వ్యవహరించారు.



## లీమాలో ఆవోపా సేవా కార్యక్రమం

**గుంటూరు విద్య, ఆగస్టు 27 ప్రభాతవార్త** ఆవోపా వ్యవస్థాపకులు శ్రీ కె. ఆర్. కృష్ణయ్య చెట్టి వర్ధంతి సందర్భంగా ఆవోపా గుంటూరు అధ్యక్షులు సి ఎ కె.వి బ్రహ్మం ఆధ్వర్యంలో పెదకాకాని భ్రమరాంబాపురం కాలనీలోని లీమా చెవిటి, మూగ మరియు అంధుల పాఠశాలలో లో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రవ ానికి ఆవోపా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రాచపూడి సుబ్బారావు ముఖ్య అతిథిగా ఆవోపా ఆంధ్రప్రదేశ్ చీఫ్ కోఆర్డినేటర్ మలిపెద్ది నాగేశ్వరరావు విశిష్ట అతిథిగా హాజరయ్యారుఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారులకు దుప్పట్లు మరియు నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఆవోపా సభ్యుల సహకారంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో పలువురు సభ్యులు పాల్గొని తమ వంతు సహకారం అందించారుఈ సందర్భంగా ఆవోపా గుంటూరు అధ్యక్షులు కె.వి బ్రహ్మం మాట్లాడుతూ, సమాజంలో అవసరమైన వారికి మన వంతు సహాయం అందించడం మన బాధ్యత. కృష్ణయ్య చెట్టి సేవా స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, ఆవోపా ద్వారా ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం" అని అన్నారు. ఆవోపా ఏపీ చీఫ్ కోఆర్డినేటర్ మలిపెద్ది నాగేశ్వరరావు మాట్లాడుతూ, సేవా కార్యక్రమాలు కేవలం సహాయం అందించడమే కాదు, సమాజం పట్ల మన బాధ్యతను గుర్తుచేసే గొప్ప అవకాశం. ఈ కార్యక్రమంలో ఆవోపా గుం టూరు కార్యదర్శి వెచ్చా రాధాకృష్ణయ్య, కోశాధికారి శృహంకాళి శ్రీనివాస రావు ప్రోగ్రామ్ కోఆ ర్డినే టర్ సాయి రమేష్ మద్ది, బైసాని సుధాకర్, సుగ్గల వెంకట రమణ మూర్తి, మున్నలూరి శివాజీ, చమర్తి రమేష్, కొల్లా భాస్కరరావు, చుండూరి వెంకట సుబ్రహ్మణ్యం తదితరులు పాల ్గొన్నారు.

## ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక తనిఖీలు

**గుంటూరు క్రైమ్, ఆగస్టు27, ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వ్యక్తులపై దాడులు నిర్వహించి 32ఎఫ్ ఐ ఆర్, కేసు లు , 72 పెట్టి కేసులు, పై నమోదు చేశారు. గుంటూరు జిల్లా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, బహిరంగ ప్రదేశాల్లో మందుబాబుల వేధింపుల నుంచి మహిళలు, సాధారణ పౌరులకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ముఖ్యమైన కూడళ్లు, వైన్ షాపుల సమీప ప్రాంగణాలు, ఖాళీ స్థలాలు, పార్కులు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, నిర్మానుష్య రహదారులలో తనిఖీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకుని, సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం నేరమని, దీనివల్ల సమాజంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతుందని అదుపులోకి తీసుకున్న వ్యక్తులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం షాపుల యజమానులు కూడా తమ షాపుల వద్ద లేదా పరిసరాల్లో బహిరంగంగా మద్యం తాగేందుకు అనుమతిస్తే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఈ స్పెషల్ డ్రైవ్స్ ఇకపై కూడా నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తిమీ ప్రాంతంలో ఎక్కడైనా బహిరంగంగా మద్యం సేవించడం, గొడవలు చేయడం లేదా మహిళలకు ఇబ్బంది కలిగించే సంఘటనలు మీ దృష్టికి వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ, లేదా 100 / 112 నంబర్లకు సమాచారం అందించగలరు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచబడతాయని తెలియజేశారు.

## వేద మంత్రాల నడుమ నూతన కలశాల ప్రతిష్ఠ

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 27, ప్రభాతవార్త :** స్థానిక ఆర్. అగ్రహారం శ్రీశృంగేరీ శారదాపీఠ పాలిత శ్రీసీతా రామానామ సంకీర్తన సంఘం, శ్రీరామనామ క్షేత్రంలో ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి, మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో శ్రావణ శుద్ధ త్రయోదశి మంగళవారం ఆగస్టు 25నుంచి 28 శుక్రవారం వరకు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో గురువారం ఉదయం ఉత్సవ మూర్తులను వేదమంత్రాల నడుమ యాగశాలకు మేళతాళాలతో ఊరేగింపుగా చేర్చి చతుస్థానార్చానలు నిర్వహించారు. అనంతరం ఆలయ ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి, బెల్లంకొండ మస్తాన్‌రావు దంపతుల ం, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రోసూరి కృష్ణమాచార్యులు, ఆలయ అర్చక బృందం కలశాలను మేళతాళాలతో ఆలయ ప్రదక్షిణతో శ్రీఆంజనేయస్వామి ఆలయ శిఖరానికి చేరి ఆలయ శిఖరంపై వేదమంత్రాల నడుమ నూతన కలశ



స్థాపన, అనంతరం శ్రీరామకోటి స్థూపం శిఖరాన నూతన కలశాల స్థాపన కనుల పండువగా జరిగింది. హనుమాన్ చాలీసా పవిత్ర ఆరోహణ లు అనంతరం తీర్థప్రసాదాలను భక్తులకు అందించారు. సాయంత్రం నిత్యహోవ ం, తీర్థప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాల్లో గౌరవాధ్యక్షులు పోలిశెట్టి హరిప్రసాద రావు, బ్రహ్మ నాయుడు , శాంతి భూషణ్, రామకృష్ణ ప్రభు, అక్కి శెట్టి బాబురావు, కొప్పురావూరి సుబ్బారావు, పబ్బిశెట్టి రామకృష్ణ, భక్తులు పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.

## ఏడున్నర దశాబ్దాల సినీచరిత్రకు సజీవసాక్ష్యం షావుకారు జానకి

**గుంటూరు కల్చరల్, ఆగష్టు 27, ప్రభాతవార్త :** భారతీయ సినీచరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకవ ుద్ర వేసుకున్న షావుకారు జానకి మరణంతో తెలుగు, తమిళ చిత్రపరిశ్రమల్లో సుదీర్ఘ నటప్రస్థానంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఓ తరం ముగిసినట్లయిందని అవగాహన సంస్థ సభ ్యులు నివాళులర్పించారు. కార్యక్రమంలో అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ మాట్లాడుతూ వైవిధ్యమైన పాత్రలు, సహజ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో షావుకారు జానకి వేసిన ముద్ర చిరస్థాయిగా నిలిచిపోతుందనా న్నరు. గాయకురాలు రాజేశ్వరీ మాట్లాడుతూ తాను నటించిన షావుకారు సినిమా పేరునే ఇంటిపేరుగా మార్చుకున్న జానకి కథానాయికగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా లెక్కలేనన్ని పాత్రలకు జీవం పోసిన




ఆమె కళాత్మక సేవలు చిరస్మరణీయ మన్నారు. అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ సామాన్యులకు చేరువైన నటి షావుకారు జానకి అని, కంటనీరు పెట్టించినా , నటనతో కనికట్టు చేసినా, పొట్ట చెక్కలయ్యేటట్లు నవ్వించినా అది ఆమెకే సాధ్యమైంద న్నారు. కార్యక్రమంలో కవి బి.జమదగ్ని, సినీరంగ విశ్లేషకులు అమరాచారి, రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మీ తదితరులు నివాళులర్పించారు.

28PLD 7ffff.qxd:28PLD 7.qxd 01/01/2001 10:42 Page 1




## అచ్చంపేట పాస్టర్ రవికుమార్ దంపతులకు ఘన సత్కారం



**అచ్చంపేట ఆగస్టు 27 (ప్రభాత వార్త):** అచ్చంపేట ఏజీఎల్‌సీ చర్చి పాస్టర్ ఎం. రవి కుమార్ దంపతులు క్రోసూరు చర్చికి బదిలీ అయిన సందర్భంగా గురువారం అచ్చంపేట చర్చిలో సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వాసులు, సంఘ పెద్దలు, నాయకులు రవికుమార్ దంపతులను శాలువాలతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు.డెలిగేట్ సందపోగు లక్ష్మణ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సందర్భము వెంకయ్యతో పాటు వివిధ గ్రామాలకు చెందిన పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## రేషన్ దుకాణాల వెయింగ్ మిషన్ల పరిశీలన



**యడ్లపాడు, ఆగస్టు 27, ప్రభాతవార్త :** యడ్లపాడు మండలంలోని నిత్యావసర సరుకుల పంపిణీ దుకాణాల్లో వినియోగిస్తున్న వెయింగ్ మిషన్లను జిల్లా తూనికలు, కొలతల శాఖ ఇన్స్పెక్టర్ సాయి శ్రీకర్ ఆధ్వర్యంలో అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. మండలంలోని మొత్తం 39 నిత్యావసర సరుకుల పంపిణీ దుకాణాలకు సంబంధించిన వెయింగ్ మిషన్ల పనితీరు, తూనికలు, కొలతలు పూర్తిస్థాయిలో తనిఖీ చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. తూనికల్లో ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, పరిశీలన అనంతరం నిబంధనల మేరకు సీల్ వెయిట్ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు



**కారంపూడిటౌన్ ఆగష్టు 27 ప్రభాతవార్త:** కారంపూడి మండల కేంద్రమైన కారంపూడిలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నట్లు ఎస్సై ఎం వాసు గురువారం తెలిపారు. బస్టాండ్ సెంటర్, చెక్ పోస్ట్ సెంటర్లో ట్రా ఫిక్ స మస్య తలెత్తిందని సిబ్బందితో నియంత్రిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు రోడ్లపై వాహ నాలను నిలప వద్దని సూచించారు. బస్టాండ్ సెంటర్ నుండి చెక్ పోస్ట్ సెంటర్ వరకు వ్యాపారస్తులు తమ షాపుల ముందు వాహనాలను నెలపకుండా చూసుకోవాలని అన్నారు. వాహనాలను రోడ్లపై నిలిపితే వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు.

## ప్రత్తి రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**మాచర్ల టౌన్ ఆగష్టు 27 ప్రభాతవార్త:** ప్రత్తి పంటలో చీడపీడల నివారణకు రైతులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ సలహా మరియు సాంకేతిక కేంద్రాల వ్యవసాయ శాస్త్రవేత్త కె. సత్యగోపాల్ సూచించారు.గురువారం మాచర్ల ,రెంటచింతల,దుర్గి,గురజాల మండలాల్లోని ప్రత్తి పంట పొలాల ను ఆయన సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు.మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రత్తి పొలాలను పరిశీలించిన సత్యగోపాల్,ప్రస్తుతం పంటలో కనిపించే గులాబి రంగు పురుగు నివారణకు ఎకరానికి 20 ఫెరోమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేసుకోవాలని రైతులకు సూచించారు.వీటి ద్వారా గులాబి రంగు పురుగు ఉనికిని గుర్తించడంతో పాటు దాని వ్యాప్తిని నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రత్తి పంటలో తెల్లదోమ నివారణకు లీటరు నీటికి డైఫెంథియురాన్ 1.25 గ్రాములు,పచ్చదోమ నియంత్రణకు లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 మి.లీ., పిండి నల్లి నివారణకు లీటరు నీటికి ప్రొఫెనోఫాస్ 2.5 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అయితే పురుగుల ఉధృతి,పంట పరిస్థితిని బట్టి వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులను వినియోగించాలని తెలిపారు.నేలలో సారం పెంపొందించుకోవడానికి రైతులు జీవన ఎరువులను వినియోగించాలని వ్యవసాయ శాస్త్రవేత్త సూచించారు.పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ చీడపీడల లక్షణాలు కనిపించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాచర్ల సహాయ వ్యవసాయ సంచాలకులు వి.జగదీశ్వరరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. మార్కండేయులు,కొత్తపల్లి,మాచర్ల రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఎస్. వెంకటేశ్వర్లు,బి.అంజినాయక్‌తో పాటు కొత్తపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభమైన వర్క్ షాప్

**నరసరావుపేట టౌన్, ఆగస్టు 27 ప్రభాతవార్త ::** స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఇ.సి.ఇ. విభాగం ఆధ్వర్యంలో విశిష్ట ఇన్నొవే టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారిచే ఐ.ఓ .టి. బేస్డ్ స్మార్ట్ సిటి అప్లికేషన్స్ అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహించే వర్క్ షాప్ గురువారం ప్రారంభమైనది. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణ తెలియజేశారు.ఈ వర్క్ షాప్ కు ముఖ్య వక్తలుగా వ్యవహరించిన ఎస్. ఎస్. సాందీప్ మాట్లా డుతూ ఐడియాని రియాలిటి లో ఎలా ఇంప్లిమెంట్ చేయాలో చేసేందుకు ఇలాంటి వర్క్ షాప్ ఉపయోగ పడుతుందని సూచించారు. కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి. నారాయణ మాట్లాడుతూ ప్రాక్టికల్ విషయాలలో గట్టి పునాది ఉంటే ఉన్నత స్థాయికి చేరుకో వచ్చు అన్నారు. అలాగే ఐ.ఓ.టి అప్లికేషన్స్ గురించి వివరించారు. కాలేజి సెక్రటరి రావెల సత్యనా రాయణ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇటువంటి వర్క్ షాపులు మరిన్ని ఖనిర్వహిస్తాం అని చెప్పారు. ఇ.సిఇ. విభాగాధిపతి డాక్టర్ టి. జగదీష్ మాట్లాడుతూ వర్క్ షాప్ లో ఉత్సాహంగా పాల్గొనే అప్లికేషన్స్ గురించి క్షుణ్ణంగా నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.



## మహంకాళి అమ్మవారి ఆల యానికి రూ.10.33 లక్షల ఆదాయం



**నరసరావుపేట టౌన్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మండలంలోని ఇస్సాపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానంలో గత నాలుగు నెలలకు సంబంధించిన హుండీలను గురు వారం లెక్కించారు. వివరాలను ఆల ఈవో మాధవి దేవి తెలియజేశారు.ఈ లెక్కింపులో సాధా రణ హుండీ ద్వారా రూ.9,05,083 ఆదాయం రాగా, అన్నదాన హుండీ ద్వారా రూ.1,28,280 ఆదాయం లభించింది. దీంతో మొత్తం హుండీ ఆదాయం రూ.10,33,363గా నమోదైంది.హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని కార్యనిర్వహణాధికారి . పేట సన్నీగండ్ల గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ కార్యనిరా హణాధికారి శివనాగరెడ్డి పర్యవేక్షి ంచారు. ఈ కార్క్రమంలో ఆలయ ఈఓ నలబోతు మాధవిదేవి, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ఈఓ నలబోతు మాధవిదేవి మాట్లాడుతూ, అమ్మవారి హుండీ ఆదాయాన్ని భక్తుల సమక్షంలో పారదర్శకంగా లెక్కించినట్లు తెలిపారు. శ్రీ మహంకాళి అమ్మవారి కృపాకటాక్షాలు భక్తులందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నామని ఈఓ మాధవి దేవి పేర్కొన్నారు.

## ఆర్చరీలో ఆరుష్ రెడ్డి సత్తా..


### అమరావతి ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్



**నరసరావుపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** తిరుపతిలో ఆగస్టు 24 నుంచి 27 వరకు జరిగిన అమరావతి ఛాంపిన్‌షిప్‌లో అండర్17 ఆర్చరీ విభాగంలో నరసరావుపేటకు చెందిన ఆరుష్ రెడ్డి బంగారు పతకం సాధించి ప్రతిభ చాటాడు. ఈ సందర్భంగా ఆరుష్ రెడ్డికి కుటుంబ సభ్యులు, క్రీడాభిమానులు హార్దిక అభినందనలు తెలిపారు.ప్రముఖ వైద్యులు డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ సరస్వతి దంపతుల మనుమడు, డాక్టర్ చెంచిరెడ్డి, డాక్టర్ శాంతాశ్రీ దంపతుల కుమారుడైన ఆరుష్ రెడ్డి చిన్ననాటి నుంచే ఆర్చరీపై ఆసక్తి పెంచుకుని పలు పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నాడు. ఇప్పటికే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక టోర్నమెంట్లలో పాల్గొని విజేతగా నిలిచిన ఆరుష్, పలు విలువిద్య పోటీల్లో గోల్డ్ మెడల్స్ సైతం సాధించాడు.తాజాగా తిరుపతిలో జరిగిన అమరావతి ఛాంపిన్‌షిప్‌లో అండర్17 విభాగంలో బంగారు పతకం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆరుష్ విజయానికి అతని కోచ్‌తో పాటు అమ్మమ్మ డాక్టర్ సరస్వతి, తాత డాక్టర్ రామలింగారెడ్డి అందిస్తున్న నిరంతర ప్రోత్సాహం, సహకారం ఎంతో ఉందని తెలిపారు.భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేందుకు ఆరుష్ కఠినమైన శిక్షణ తీసుకుంటున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. గతంలోనూ 2017, 2018, 2022,2023 సంవత్సరాలలో నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన టోర్నెంట్లో ని వివిధ విభాగాలలో అద్భుత ప్రతిభతో అవార్డులను సాధించి ఛాంపియన్ గా నిలిచారు.ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ టోర్నమెంట్లలో విజయం సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావడమే తన లక్ష్యమని గోల్డ్ మెడల్ విజేత ఆరుష్ రెడ్డి తెలిపారు. తాను సాధించిన విజయానికి సహకరించిన కోచ్, కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తన ఆమ్మమ డా. సరస్వతి కి ఈ సందర్భంగా ఆరుష్ కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహా వేడుకలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల మాజీ ఎమ్మెల్యే యర్రం

**ముప్పాళ్ల ఆగస్టు 27 ప్రభాత వార్త :** ముప్పాళ్ళ మండలం చాగంటి వారి పాలెం గ్రామంలో అన్నపరెడ్డి కోటిలింగారెడ్డి శ్రీదేవి కుమారుడు భాస్కర్ రెడ్డి వివాహా కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ..డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.. మాజీ ఎమ్మెల్యే ..యర్రం వెంకటేశ్వర్ రెడ్డి.. ఈ కార్యక్రవ ంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర గ్రిడ్‌కు అనుసంధానమైన తొలి కుసుమ్ సౌర ప్లాంట్ ప్రారంభం

**దుర్గి మండలంలోని నెహ్రూ నగర్ తండాలో 3 మెగావాట్ల ప్రాజెక్టు సిద్ధం**
**వ్యవసాయ పంపుసెట్లకు పగటిపూటే నాణ్యమైన విద్యుత్ సరఫరా**
**ఏపీసీపీడీసీఎల్ పరిధిలో 191.5 మెగావాట్ల సౌర విద్యుత్ లక్ష్యం**



**దుర్గి, ఆగస్టు 27, ప్రభాత వార్త:** ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగ చరిత్రలో మరో సరికొత్త మైలురాయి నమోదైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక పీఎంకుసుమ్ పథకం కింద రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా గ్రిడ్ కు అనుసంధానమైన తొలి సోలార్ పవర్ ప్లాంట్‌ను పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని నెహ్రూ నగర్ తండాలో గురువారం విజయవంతంగా ప్రారంభించారు. 3 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించిన ఈ ప్లాంట్ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించింది. ముఖ్యమంత్రి దార్శనిక నాయకత్వంలో, విద్యుత్ శాఖ మంత్రి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మార్గదర్శకత్వంలో గత ఆరేళ్లగా ఏపీసీపీడీసీఎల్ బలమైన సంస్థగా ఎదిగిందని సంస్థ సీఎండీ తన ప్రసంగంలో వెల్లడించారు.

**రైతాంగానికి వరం, పగటిపూటే ఉచిత విద్యుత్..**

ఈ సరికొత్త సోలార్ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే సౌర విద్యుత్ ను నేరుగా 33/11 కేవీ సబ్ స్టేషన్ కు అనుసంధానం చేశారు. దీని ద్వారా ఈ ప్రాంతంలోని వ్యవసాయ పంపుసెట్లకు పగటిపూట పూర్తి నాణ్యమైన, నమ్మకమైన ఉచిత విద్యుత్ అందనుంది. ఈ విధానం వల్ల రైతులకు సాగు నీటి ఇబ్బందులు తొలగడమే కాకుండా, పర్యావరణహిత పునరుత్పాదక ఇంధన వినియోగం మరింత పెరుగుతుందని పుల్లారెడ్డి వెల్లడించారు.

సంస్థ పరిధిలోని నాలుగు జిల్లాల్లో కలిపి మొత్తం 191.5 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందిస్తున్నట్లు సీఎండీ పి పుల్లారెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం ఏపీసీపీడీసీఎల్ పరిధిలో సుమారు 65,000 వ్యవసాయ పంపుసెట్ల సోలరైజేషన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టులకు కేంద్ర ఆర్థిక సహాయం కూడా లభిస్తోంది.

**జిల్లాల వారీగా విద్యుత్ లక్ష్యాలు ఉమ్మడి ప్రకాశం జిల్లా 109 మెగావాట్లు...**

పల్నాడు జిల్లా 42.5 మెగావాట్లు,
ఎన్టీఆర్ జిల్లా 23 మెగావాట్లు,
బాపట్ల జిల్లా 17 మెగావాట్లు,

త్వరలో అధునాతన బ్యాటరీ నిల్వ వ్యవస్థ సౌర విద్యుత్ రంగంలో సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. పగటిపూట మాత్రమే లభించే సోలార్ విద్యుత్ ను నిల్వ చేసి, రాత్రి వేళల్లో కూడా రైతులకు, గ్రిడ్ అవసరాలకు వాడుకునేలా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ ఏర్పాటును ప్రతిపాదించింది. ప్రతి 33 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఈ అధునాతన బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థలను తీసుకురావడం ద్వారా విద్యుత్ పంపిణీ రంగంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామన్నారు.రద్దీ వేళల్లో విద్యుత్ పంపిణీ సంస్థలు బయటి మార్కెట్ నుండి యూనిట్ రూ. 10 నుండి రూ. 12 వరకు పెట్టి ఖరీదైన విద్యుత్ ను కొంటున్నాయి. ఈ బ్యాటరీ స్టోరేజ్ అందుబాటులోకి వస్తే, పగటిపూట తక్కువ ఖర్చుతో తయారైన సోలార్ విద్యుత్ నే రాత్రి వాడుకోవచ్చు కాబట్టి ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల భారం తగ్గుతుంది. ఈ బ్యాటరీ స్టోరేజ్ టెక్నాలజీని కూడా జోడించడం ద్వారా, 33 కేవీ సబ్ స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ ఫీడర్లు దేశంలోనే అత్యంత ఆధునికమైన స్మార్ట్ గ్రిడ్ లుగా రూపాంతరం చెందనున్నాయి అని అన్నారు.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును రికార్డు సమయంలో పూర్తి చేసిన ఏపీసీపీడీసీఎల్ ఇంజనీరింగ్ బృందాన్ని, ప్లాంట్ నిర్మాణ సంస్థ పల్నాడు పవర్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యాన్ని, సహకరించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సీఎండీ పుల్లారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో సీఎండీ పి పుల్లారెడ్డి, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ హెచ్ఆర్డీ మూర్తి, డాక్టర్ ప్రత్తిపాటి విజయ్ కుమార్, మాచర్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య, ట్రాన్స్ కో ఈఈ సురేష్ కుమార్, నరసరావుపేట ఈఈ ఎం ఆర్టీ గోవిందరాజులు, మాచర్ల డీఈఈ నాగ సురేంద్ర కుమార్, దుర్గి ఏఈ సీతారాములు, సోలార్ డెవలపర్స్ బాపిరాజు, చలపతిరావు, ప్రతాప్, ప్రాజెక్టు మేనేజర్ సుంకర ప్రసాద్, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## 11వ వార్డులో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు విస్తృత పర్యటన



**నరసరావుపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:** పట్ట ణంలోని 11వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటికీ టీడీపీ – గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సాగింది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రతి గడప ను సందర్శించారు. మహిళలు మంగళహారతులు పట్టి, పూలవర్షం కురిపిస్తూ, తిలకం దిద్ది ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. తాగునీటి సరఫరా, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ దీపాల ఏర్పాటు తదితర మౌలిక వసతులపై ప్రజలు అందించిన వినతులను స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని అరవిందబాబు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని వివరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, నరసరావుపేట ప్రజలు తనపై చూపుతున్న నిస్వార్థ ప్రేమాభిమానాలే తనకు అసలైన బలమన్నారు. పేదల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన మొదటి ప్రాధాన్యత అని తెలిపారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి రాము, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, మాజీ వైస్ చైర్మన్ షేక్ మీరావాలి, పార్టీ నాయకులు ఇండియన్ గ్యాస్ అమర్నాథ్, డాక్టర్ రాంప్రసాద్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి అరెస్ట్

**సత్తెనపల్లి (ఆగస్టు 28, ప్రభాతవార్త):** నేకరికల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. నేకరికల్లు పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం.నెం.121/2026 కేసులో నిందితుడైన .షేక్ చిన్న బాజీ ఉస్మాన్ (23).ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం.. నిందితుడు మైనర్ బాలికకు పరిచయమై, మాయమాటలతో ఆమెను తన గదికి తీసుకెళ్లి, ఆమె ఇష్టానికి విరుద్ధంగా పలుమార్లు లైంగిక దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే చంపేస్తానని బాలికను బెదిరించినట్లు పోలీసులు తెలిపారు.ఎస్పీ శ్రీ సంతోష్, అదనపు ఎస్పీ శ్రీ రోహిత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, సత్తెనపల్లి ఎస్‌డీపీఓ శ్రీ ఎం. వి.కె. చైతన్య పర్యవేక్షణలో ప్రత్యేక బృందాల ను ఏర్పాటు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం, క్షేత్రస్థాయి సమాచారాన్ని ఉపయో గించి నిందితుడి ఆచూకీని 24 గంటల్లోపే గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడిని గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై బీఎన్ఎస్, పోక్సో చట్టం–2012 ప్రకారం చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయి.నిందితుడిని త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయడంలో కృషి చేసిన సత్తెనపల్లి సర్కిల్ సీఐ పి. కిరణ్, నేకరికల్లు ఎస్ఐ కె. సతీష్ , వారి సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలుమ హిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చ రించారు. ఈ కేసులో నిందితుడిపై చెడు నడత కలిగిన వ్యక్తిగా షీట్ ఓపెన్ చేసి నిరంతరం నిఘా ఉంచనున్నట్లు తెలిపారు.

## ఆటో డ్రైవర్ అవగాహన లేమితోనే ఘోర ప్రమాదం

**- రోడ్డు భద్రత కమిటీ సభ్యురాలు ఆర్. కనకదుర్గ పద్మ**



**నకరికల్లు, ఆగస్టు 27, ప్రభాతవార్త:** చిలకలూరిపేట జంక్షన్ వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి ఆటో డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని పల్నాడు జిల్లా రహదారి భద్రత కమిటీ సభ్యురాలు, రోడ్డు సేఫ్టీ ఎన్జీవో అధ్యక్షురాలు ఆర్. కనకదుర్గ పద్మజ తెలిపారు. ప్రమాద స్థలాన్ని కమిటీ సభ్యులతో కలిసి ఆమె పరిశీలించారు.సబ్‌రోడ్డు నుంచి ఆటో హఠాత్తుగా జాతీయ రహదారిపైకి ప్రవేశించడంతో వేగంగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఢీకొట్టినట్లు తెలిపారు. జాతీయ రహదారులపై వాహనాల వేగాన్ని దృష్టిలో ఉంచుకుని సబ్‌రోడ్డు నుంచి ప్రధాన రహదారిలోకి ప్రవేశించే ముందు తప్పనిసరిగా ఆగి, అటూ ఇటూ చూసి వాహనాలు రావడం లేదని నిర్ధారించుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలని ఆటో డ్రైవర్లకు సూచించారు.ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందడం, ఎనిమిది మంది తీవ్రంగా గాయపడటం హృదయ విదారకమన్నారు. మృతులకు నివాళులర్పిస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి (ఆగస్టు 27, ప్రభాతవార్త):** సత్తెనపల్లి పట్టణంలో పాలడుగు ప్రసాద్ నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన గృహాన్ని సందర్శించి పాలడుగు ప్రసాద్, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే కన్నా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, వార్డు స్థాయిలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.13 లక్షలతో సీసీ డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి (ఆగస్టు 27, ప్రభాతవార్త):** సత్తెనపల్లి రూరల్ మండలం గోరంట్ల గ్రామంలో నిర్వహించినరెండేళ్లనమ్మకం-సంక్షేమం-అభివృద్ధి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కన్నా ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.13 లక్షలతో నూతన ంగా నిర్మించనున్న సీసీ డ్రైన్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడి తల్లికి వందనం పథకం అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పథకం ద్వారా అందుతున్న ప్రయోజనాలపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో 90 శాతం అమలు చేసి చూపించామని తెలిపారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతోందని అన్నారు.ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడం జరుగుతున్నామని పేర్కొన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిల్లోని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోకనకొండ,నాగులవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**వినుకొండ, ఆగస్ట్27,ప్రభాతవార్త:** మండలంలోని గోకనకొండ,నాగులవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి మాట్లాడుతూ రైతు సోదరులు ఎలినినో ప్రభావం వలన నీటి లభ్యత లేని పొలంలో వరి సాగు చేయవద్దని తక్కువ నీటి అవసరం ఉన్న అపరాలను సాగు చేయాలని తెలియజేశారు. కౌలు రైతులు కౌలు రైతు కార్డు పొందడం ద్వారా సాగు చేసే పంటకు ఎరువులు తీసుకోవచ్చని పంట నమోదు చేసుకోవాలన్నారు. బ్యాంకు ద్వారా లోన్ కూడా పొందవచ్చు అని తెలిపారు. పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సం బంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందికి వివ రాలు తెలియచేయవలసిందిగా సూచించారు. భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి కలిగి ఉండాలని లేనియెడల వ్యవసాయ పరంగా వచ్చే క్రాప్ ఇన్సూరెన్స్‌కి అర్హత కోల్పోతారని చెప్పారు. కనుక ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా నమోదు చేయించు కోవాల్సిందిగా తెలియజేశారు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహోత్సవాలు



**వినుకొండ, ఆగస్ట్27,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనివాస నగరంలోని శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీవారి 40వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 8:00 గంటలకు శ్రీ విష్వక్సేన ఆరాధన,పుణ్యాహం,అగ్నిధ్యానం,నిత్యహోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 10:00 గంటలకు శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా జరిపించారు. అనంతరం నీరాజనం,మంత్రపుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉత్సవాలకు విచ్చేసిన భక్తులందరికీ మధ్యాహ్నం మహా అన్నప్రసాదం పంపిణీ చేశారు. సాయంత్రం 7:00 గంటలకు అగ్నిధ్యానం,నిత్యహోమం,శ్రీ సుదర్శన మహావాల మంత్ర హోమం నిర్వహించారు. తదుపరి నీరాజనం, మంత్రపుష్పం, తీర్థప్రసాదాల వితరణ అనంతరం భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా గరుడ వాహనసేవ కార్య క్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసుల శ్రావణకుమార్,అధ్యక్షులు రెడ్డి బంగారయ్య,సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు,ట్రెజరర్ ఆళ్ల రామకోటేశ్వరరావు,ఉపాధ్యక్షులు రామడుగు కోటేశ్వరరావు,ఆవు చిన్న సుబ్బారావు,మాదాల అనిల్,సూర్య వెంకటసుబ్బయ్య, నరేంద్ర,వాసు,సనిశెట్టి లక్ష్మినారాయణ,గర్రె రూపేష్, అన్న వీరబ్రహ్మం,పెద్ద రాములు,గుడిపాటి కోటీశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## గుజ్జర్లపూడిలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి (ఆగస్టు 27, ప్రభాతవార్త):** సత్తెనపల్లి రూరల్ మండలం గుజ్జర్లపూడి గ్రామంలో చుండు జగన్నాధరావు, గంగూరు శివయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు . కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

MN 8 PAGE-BPTfff:MN 8 PAGE-BPTfff 01/01/2001 10:37 Page 1



# భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన

**-సంకీర్తనలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు -అమ్మవారికి సారె సమర్పించిన అంబటి మురళీకృష్ణ**

పెదకాకాని(పొన్నూరు), ఆగస్టు 27,ప్రభాతవార్త: పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని పెదకాకాని గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామివారి దేవాలయంలో ఇటీవల అమ్మవారికి సంబంధించిన మంగళసూత్రాలు, నానుతాడు అపహరణకు





గురైన కారణంగా అపహరణకు, అపచారాన్ని మన్నింపమని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నగర సంకీర్తనా కార్యక్రమం జరిగింది. పెదకాకాని పోలీస్ స్టేషన్, సాయిబాబా మందిరం, వై జంక్షన్ వద్ద నున్న శ్రీ వరలక్ష్మీ అమ్మవారి దేవాలయం వద్ద నుంచి నగర సంకీర్తన కార్యక్రమం ప్రారంభమైంది. నగర సంకీర్తనలో భ్రమరాంబ అమ్మవారిని ప్రార్థిస్తూ అమ్మవారి నామాలను పఠిస్తూ సంకీర్తన నిర్వహించారు. ఓం నమ: శివాయ....ఓం నమ: శివాయ....శంభో శంకర....హరహర మహాదేవ....శంభో శంకర వంటి నినాదాలతో పెదకాకాని గ్రామం మార్మోగిపోయింది. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కోలాట ప్రదర్శన నిర్వహించారు. వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల తదితరులు అమ్మవారికి సారెను ఊరేగింపుగా తోడ్కొని వచ్చి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన కనిపించకుండా పోయిన అమ్మవారి నాన్తాడు, మంగళసూత్రం గురించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వెళితే పోలీసులు స్థానిక ఎమ్మెల్యే నరేంద్ర ప్రోద్బలంతో కేసు కట్టకుండా తాత్సారం చేయడం వెనుక ఉన్న కుట్ర ఏమిటని ప్రశ్నించారు. 20వ తేదీన తానే స్వయంగా పెదకాకాని పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేసి అనంతరం పాదయాత్రగా బయలు దేరి భ్రమరాంబ అమ్మవారి దేవస్థానం వరు వచ్చి పూజలు చేసి మంగళసూత్రం దొంగతనం చేసిన వారిని తక్షణమే శిక్షించాలని సాక్షాత్తు ఆ లోకమాత భ్రమరాంబ అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పోలీసులు ఈ అపశృతి, అపచారానికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని అంబటి మురళీకృష్ణ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి నగర సంకీర్తనలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, వైకాపా పట్టణాధ్యక్షుడు షేక్ నాజర్, ఆళ్ల రాఘవమ్మ, విజయలక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జలధార పథకానికి పొట్టి శ్రీరాములు నామకరణం హర్షణీయం

**-ఏపి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి భావనపల్లి**

**పొన్నూరు, ఆగస్టు 27,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజానీకానికి శుద్ధ జలాన్ని ప్రతి ఇంటికి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన జలధార పథకానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు నామకరణం చేయడం హర్షణీయమని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి భావనపల్లి ప్రభాకర లక్ష్మీ ప్రసాదరావు అన్నారు. ఐలాండ్ సెంటర్లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కృషి చేసిన పొట్టి శ్రీరాములు పేరు మీద పథకాన్ని ప్రారంభించడం అంటే ఈ ప్రభుత్వానికి పొట్టి శ్రీరాములుపై ఉన్నటువంటి చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. మహనీయుల సేవలను ఎప్పుడూ మరువకూడదన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. జలధార పథకాన్ని రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా కొనసాగించడం చూడాలని, ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసినప్పుడే మనం పొట్టి శ్రీరాములకు



ఇచ్చే నిజమైన నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కోట రవి శంకర్, అంజుమన్ కమిటీ అధ్యక్షుడు మస్తాన్‌బేగ్, షేక్ యాసిన్‌బాబు, అవ్వారు వెంకటేశ్వరావు, లింగమల్లు మురళి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి మంగళసూత్రాలు బహూకరించిన అంబటి

**పెదకాకాని(పొన్నూరు), ఆగస్టు 27,ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని పెదకాకాని గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ



మల్లేశ్వరస్వామివారి దేవాలయంలో ఇటీవల భ్రమరాంబ అమ్మవారికి సంబంధించిన నాన్తాడు, మంగళసూత్రం అపహరణకు గురైన సంగతి పాఠకులకు విధితమే. ఈ విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం, ఆ తర్వాత అపచారాన్ని మన్నింపమని పాదయాత్రచేయడం, తదనంతరం పెద్ద ఎత్తున నగర సంకీర్తన నిర్వహించారు. గురువారం అమ్మవారికి మంగళసూత్రాలను వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ భక్తుల సమక్షంలో అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం నా కన్నతల్లి నా కలలో కనిపించి నా పసుపు, కుంకుమ నీ సోదరిమణులు దగ్గర ఉన్నవి అవి పెట్టి ఆ తల్లికి మంగళసూత్రం సమర్పింపమని చెబితే ఈ రోజు మంగళసూత్రాలు ఎంతో బావోద్వేగంతో ఆ భ్రమరాంబ అమ్మవారికి సమర్పించినట్లు చెప్పారు. నా తల్లిదండ్రులు నన్ను కారణజన్ముడిగా కన్నది పొన్నూరు నియోజకవర్గంలోని ప్రజలకు సేవ చేయడమే కాకుండా ఈ భ్రమరాంబ దేవికి మంగళసూత్రాన్ని సమర్పించడానికేనని అనిపించిందని బావోద్వేగానికి లోనయ్యారు. గతంలో వద్దాణం పోయినప్పుడు దొంగలను పట్టుకున్నట్లుగానే ఈ దుస్థితి మళ్ళీ పునరావృతం కాదన్నారు. స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఒత్తిడితో స్థానిక పోలీస్ అధికారులు పూజారులందరిని పిలిపించి ఒక్కొక్కరు రూ.50వేలు వేసుకొని మంగళసూత్రాలు చేయించమని ఒత్తిడి తెచ్చిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. రాబోవు రోజుల్లో శ్రీ భ్రమరాంబ అమ్మవారికి నాన్తాడు కూడా పొన్నూరు నియోజకవర్గంలోని భక్తులందరూ కలిసి తయారు చేసి ఇచ్చే విధంగా తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరే శ్యామల, ఆళ్ళ వీరరాఘవమ్మ, తదితరులున్నారు.

# తనపై ఆరోపణలు అవాస్తవం : వడ్రాణం హరిబాబు

**-అవినీతికి అడ్డుకట్ట వేస్తున్నందుకే దుష్ప్రచారం -రూ.100కోట్లకు చేరిన డీసీఎంఎస్ టర్నోవర్ -రూ.50లక్షలు అక్రమాల రికవరీ**

పొన్నూరు, ఆగస్టు 27,ప్రభాతవార్త: తనపై ఇటీవల పలు మీడియా చానళ్ళలో వస్తున్న ఆరోపణలు పూర్తి అవాస్తవం, నిరాధారమైనవని జడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు చెప్పారు. అవినీతికి అడ్డుకట్ట వేస్తున్నందుకే తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తనపై కుట్రపూరితంగానే ఆరోపణలన్నారు. డీసీఎంఎస్ టర్నోవర్‌ను తన హయాంలో రూ.100కోట్లకి పెంచినట్లు చెప్పారు. అదేవిధంగా రూ.50లక్షల మేర అక్రమాలను రికవరీ చేయించినట్లు చెప్పారు. అవినీతికి తావులేకుండా చేయడం వల్లే టర్నోవర్‌ను భారీగా పెంచగలిగామన్నారు. కొంత మంది తనకు వస్తున్న పేరును ఓర్వలేకే నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు.



డీసీఎంఎస్ ద్వారా రైతులకు సకాలంలో సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగుల భద్రత కోసం నెలకు రూ.15లక్షలు శాశ్విత ఆదాయ మార్గాలను సిద్ధం చేశామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్‌ల ఆశయాలకు అనుగుణంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. తనపై నిరాధారమైన ఆరోపణలు చేయించినవారిని, ఇందుకు కారకులను వదిలిపెట్టే ప్రశక్తే లేదన్నారు. తనపై దుష్ప్రచారం చేసినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. పలువురు రైతులు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేవిధంగా పనిచేస్తున్న వడ్రాణం హరిబాబుపై ఇలాంటి దుష్ప్రచారాలు చేయడం, చేయించడం సరైన విధానం కాదన్నారు. మంచి చేస్తున్న వడ్రాణానికి మద్దతుగా ఉండాల్సిన వారే అసత్య ప్రచారాలు చేయించడం ఎంత వరకు సబబని రైతులు మండిపడ్డారు.

## నేడు సామూహిక కుంకుమార్చనలు

**-కార్యనిర్వహణాధికారి ఆరికాటి శ్రీనివాసరావు**

**పొన్నూరు, ఆగస్టు 27,ప్రభాతవార్త:** శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ అమ్మవారికి శ్రావణ మాసం శుక్రవారాన్ని పురస్కరించుకొని ఈ నెల 28వ తేదీ ఉదయం 10గంటలకు సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఆరికాటి శ్రీనివాసరావు తెలిపారు. పార్వతి అమ్మవారి సన్నిధిలో జరిగే ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తులు ముందుగా దేవాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఉచితంగా జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలని అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని ఆరికాటి కోరారు.

## వైకాపా బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శిగా రవి

**నిజాంపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త :** వైకాపా రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శిగా మండలంలోని కొత్తపాలెం మాజీ సర్పంచ్ కొక్కిలిగడ్డ రవిని నియమిస్తూ అధిష్టానం నియామక పత్రాన్ని విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం తనపై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు. వైకాపా పార్టీని మండలంలో బలోపేతం చేస్తానన్నారు. మాజీ సిఎం జగన్మోహనరెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు.



## సేవా తత్పరుడు వీరశేఖర్ ఇక లేరు

**పొన్నూరు, ఆగస్టు 27,ప్రభాతవార్త:** కార్మెల్ సేవా సదన్ నిర్వాహకుడు కొండమోలు వీరశేఖర్ అకాల మృతి అనేక మంది సేవా తత్పరులకు తీరని



లోటని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అన్నారు. కార్మెల్ సేవా సదన్ ద్వారా ఎంతో మంది పేదలకు ఎన్నో రకాలుగా సేవలందించిన ఘనత వీరశేఖర్‌కు దక్కుతుందన్నారు. మదర్ థెరిస్సా సేవా తత్పరతను స్ఫూర్తిగా తీసుకున్న వీరశేఖర్ కార్మెల్ సేవా సదన్‌ను స్థాపించి సేవా కార్యక్రమాలు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. కొండమోలు వీరశేఖర్ అకాల మరణం చాలా బాధించిందన్నారు. మదర్ థెరిస్సా జయంతి రోజే వీరశేఖర్ మృతి చెందడం చాలా బాధించిందన్నారు. నిరుపేదలు, అనాథలు, మానసిక వికలాంగులకు 10సంవత్సరాల పాటు నిస్వార్థంగా ప్రేమను పంచాడన్నారు. పలువురు సంస్థల నిర్వాహకులు వీరశేఖర్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయరెడ్డి, మానవత పూర్వ కోశాధికారి టివి సాయిరాం, పఠాన్ ముజీబ్, రామినేని వెంకట్రావు, గోతాల స్వామి, వైద్యులు డాక్టర్ సాతులూరి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం పూజలతో భక్తులకు సకల శుభాలు

**రేపల్లె, ఆగస్టు 27, ప్రభాతవార్త:** శ్రావణ మాసం సందర్భంగా లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో పూజించే భక్తులకు సకల శుభాలు కలుగుతాయని సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ చెప్పారు. గురువారం రేపల్లె మండలంలోని పిరాట్లంక శ్రీరామాలయంలో



సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీ అమ్మవారికి వైభవోపేతంగా కుంకుమార్చన చేశారు. ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రామాయణం భారతీయుల జీవన విధానమని తెలిపారు. అన్నదమ్ముల, తండ్రీకొడుకుల అనుబంధాన్ని, భార్యాభర్తల అనురాగం, ఏకపత్నీ వ్రతాన్ని, ఆంజనేయుడు, విభీషణుని భక్తిని ఇనుమడింపజేసిన రామాయణం భారతీయ హిందూ ధర్మ జీవన విధానాన్ని తెలియజేస్తున్నదని వివరించారు. సమాజంలో కులభేదాలు లేని హిందూ సమాజం కోసం సమరసత సేవ ఫౌండేషన్ కృషి చేస్తున్నట్లు సత్యనారాయణ వెల్లడించారు. సెప్టెంబరు 6వ తేదీ వరకు ఎస్సీ ఎస్టీ మత్స్యకారవాడల్లో ధర్మ రక్షాబంధన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. "నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనమిద్దరం దేశానికి, ధర్మానికి రక్ష" అంటూ భక్తులు పరస్పరం ధర్మరక్షణ కంకణాలు ధరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్‌లు జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ, కన్వీనర్లు పేరం కోటేశ్వరరావు, జంగం శ్యాంప్రసాద్, శొంఠి బాబూరావు, తోట బసవరావు, గాజుల సుబ్బారావు, బి.నాగేశ్వరరావు, దండా వీరకుమారి, చింతల రాజీఉష, దండా రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాల కేసుల్లో ఇరువురు అరెస్టు

**రేపల్లె, ఆగస్టు 27, ప్రభాతవార్త:** అంతర్ జిల్లాల్లో చోరీలకు పాల్పడిన నేరస్తుడు మణికంఠతో పాటు భట్టి ప్రోలుకు చెందిన మరో దొంగ జంగం సతీష్‌ను అరెస్ట్ చేసినట్లు రేపల్లె డిఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. గురువారం భట్టి ప్రోలు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో చోరీలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత సంవత్సరం జూలై 7వ తేదీ భట్టిప్రోలు పెదమాలపల్లిలో మేడపల్లి ప్రసన్నకుమారి ఇంటికి తాళం వేసి కిటికీ తలుపు తెరచి పక్కనే తాళం చెవి ఉంచి తలుపు దగ్గరకు లాగి బయటకు వెళ్ళింది. ఇది గమనించిన ఎదురింటికి చెందిన జంగం సతీష్ అలియాస్ శామ్యేలు తాళం చెవిని తీసుకుని ఇంట్లోకి ప్రవేశించి బంగారం నాన్తాడు, ఒక ఉంగరం, కొంత నగదును అపహరించి అమ్ముకున్నాడు. వేసి ఉన్న తాళం పగులగొట్టి భట్టిప్రోలు తదితర ప్రాంతాలలో చోరీలకు కారణమైన జంగం సతీష్, ఇరుగు పొరుగు జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడిన మణికంఠను అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈజీ మనీకి అలవాటు పడిన మణికంఠ దుర్వ్యసనాలకు బానిసై దొంగతనాలు చేస్తున్నట్లు చెప్పారు. జూలై 31వ తేదీ రాత్రి సమయంలో భట్టి ప్రోలులోని అంజి వైన్స్, సాయి మెడికల్స్, లక్ష్మీ వెంకటేశ్వర మెడికల్స్ షాపులలో రూ.25 వేల నగదు, ఒక మోటారు సైకిల్ రికవరీ చేసినట్లు డిఎస్పీ అబ్దుల్ అజీజ్ చెప్పారు. ఒంగోలు, మేడికొండూరు ప్రాంతాలలో 10 దొంగతనం కేసులు మణికంఠపై నమోదయ్యాయి. వేమూరు సిఐ నబీ భాషా ఆధ్వర్యంలో భట్టి ప్రోలు ఎస్ఐ కె.అమీర్ భట్టిప్రోలుకు చెందిన జంగం సతీష్‌ను, బాపట్ల సిసిఎస్ పోలీసుల సహకారంతో అంతర్ జిల్లాల దొంగ మణికంఠను అరెస్ట్ చేశారు. త్వరలో చోరీ సొత్తును బాధితులకు అందజేస్తామని డిఎస్పీ అబ్దుల్ అజీజ్ తెలిపారు. చోరీ కేసులను ఛేజించి దొంగలను అదుపులోకి తీసుకున్న




పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలను అందజేస్తామని ఆయన తెలిపారు. దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. 216 జాతీయ రహదారి మార్గంలో నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ మృత్యువాత పడుతున్న కేసులు నమోదవుతున్నాయని అతివేగం, అజాగ్రత్త పనికిరాదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో వేమూరు సిఐ నబీ భాషా, భట్టి ప్రోలు ఎస్ఐ కె.అమీర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐకమత్యంతోనే గుర్తింపు

**ఆదివాసి ఎరుకల సేవా సంఘ సమావేశంలో వక్తలు**

**తెనాలి ఆగస్ట్27(ప్రభాతవార్త):** ఐకమత్యంతోనే సమాజంలో గుర్తింపు గౌరవం కలుగుతాయని ఆదివాసి ఎరుకల సేవా సంఘ నాయకులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని గురవయ్య కాలనీ రామలింగేశ్వరపేట లో. ఆదివాసి ఎరుకల సేవ సంఘం ఆత్మీయ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుల నియామక ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి తెనాలి మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ జాస్తి రామారావు ముఖ్య



అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సంఘీయులు తమకు కావలసిన వసతుల విషయంలో అసిస్టెంట్ కమీషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, మీకు అందాల్సిన వసతులు సౌకర్యాలపై అధికారులతో చర్చించి తగు న్యాయం జరిగే విధంగా మాట్లాడతానన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అసిస్టెంట్ కమీషనర్ ని దృశ్యాలువతో సత్కరించారు. సవాధ్యక్షుడు దేవరకొండ శంకర్రావు మాట్లాడుతూ 18 మండలాల నుంచి వచ్చినటువంటి కుల సంఘాల అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అందరూ ఐకమత్యంగా ఉండాలని మనకు రావాల్సిన హక్కులను సాధించుకునే ప్రయత్నంలో ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ముఖ్యంగా మన కులంలో చదువు ముఖ్యమని ప్రతి ఒక్కరు ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అందుకు తగిన సహకారం మన కుల సంఘాల నుండి సమకూర్చుకోవాలని, సమకూర్చే ప్రయత్నం గా మేము కూడా అన్ని విధాల సహకారం అందిస్తామని అన్నారు. తదుపరి వచ్చిన కుల సంఘం పెద్దలందరూ సంఘ అభివృద్ధికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఎరుకల సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ శంకర్రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గరిక శ్రీనివాసరావు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ సారే ముసలయ్య, రాష్ట్ర కార్యదర్శి కె.నాంచారయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, వివిధ జిల్లాల నుండి వచ్చిన జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు పలువురు నాయకులు మహిళా నాయకురాళ్లు, పెద్ద ఎత్తున సంఘీయులు పాల్గొన్నారు.

## శరవేగంగా సర్ క్లైముల పరిష్కారం

వేమూరు ఆగస్టు 27 (ప్రభాతవార్త) : సర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో తప్పులు చోటు చేసుకున్న ఓటర్లకు అందించిన నోటీసులను శరవేగంగా పరిష్కరించే దిశగా అధికారులు పని చేస్తున్నారు. గురువారం వేమూరులో 102, 103, 106భక్తులకు సంబంధించిన నోటీసులు అందుకున్న



ఓటర్లను సర్ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రవికుమార్ విచారణ చేశారు. జాబితాలో చోటు చేసుకున్న తప్పులను సవరించి ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సదరు ఓటరును జాబితాలో పొందుపరిచేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వివరించారు. సక్రమమైన ఓటరు జాబితాలో రూపొందించేందుకు నోటీసులు అందుకున్న క్లైమూదారులు తగు ఆధారాలతో విచారణకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## సివిల్స్ శిక్షణలో నవ్యశ్రీ ప్రతిభ

**రేపల్లె, ఆగస్టు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 5వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఐపిఎస్, ఐఎఎస్, ఐఎఫ్ఎస్ జూనియర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో బాపట్ల జిల్లాలోని రేపల్లెకు చెందిన మౌంట్ ఫోర్ట్ పాఠశాల విద్యార్థిని ఆళ్ళ నవ్యశ్రీ (ఐపిఎస్ విభాగంలో)తృతీయ స్థానంలో నిలిచి తన ప్రతిభను చాటుకుంది. శిక్షణా కార్యక్రమాన్ని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జె.డి.లక్ష్మీనారాయణ నిర్వహిస్తున్నారు. విద్యతో పాటు వివిధ భాషా నైపుణ్యాలపై ఆసక్తి కలిగిన నవ్యశ్రీ ఇప్పటికే



హిందీ పరిచయ, ప్రాథమిక, మధ్యమిక, రాష్ట్ర ప్రవేశిక, విశారద-1 పరీక్షల్లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది. భవిష్యత్‌లో సివిల్ సర్వీసెస్‌లో ఉన్నత స్థాయికి నవ్యశ్రీ చేరుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని తండ్రి, న్యాయవాది ఆళ్ళ సూరిబాబు గురువారం తెలిపారు.

## గో గ్రీన్‌గుంటూరు కార్యక్రమంలో భాగంగా మొక్కలునాటిన ఎంపీడీఓ

**తెనాలి ఆగస్ట్27(ప్రభాతవార్త):** గ్రామీణ మహిళలతో ఖిడీ3 శారదా సర్వీస్ సొసైటీఖి మరియు ఎంపిడివో అత్తోట దీప్తి ఆధ్వర్యంలో ఖిగో గ్రీన్ గుంటూరుఖి కార్యక్రమంలో భాగంగా, గురువారం బురిపాలెం గ్రామాన్ని గ్రీన్ విలేజ్‌గా మార్చాలనే సంకల్పంతో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. గడిచిన 10 రోజులుగా యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన గార్బేజ్ క్లియరెన్స్ (చెత్త తొలగింపు) పనుల తర్వాత, గ్రామంలో 1,000 అరటి పిలకలు మరియు మరో 1,000 రకరకాల పూల, పండ్ల మొక్కలను నాటడం జరిగింది. నాటిన మొక్కలన్నీ విజయవంతంగా బతికాయి. ఈ నాటిన మొక్కలను సంరక్షించి, వాటి ద్వారా వచ్చే దిగుబడిని ప్రతి పౌరుడికి అందించాలనే లక్ష్యంతో, సమాజ భాగస్వామ్యం కోరుతూ మహిళలను ఇందులో భాగస్వాములను చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో మూడు ప్రధాన అంశాలపై చర్చించారు:

మొక్కల పరిరక్షణ: ఇప్పటికే నాటిన మొక్కలను కాపాడుకోవడం. చెత్త నిర్వహణ: ప్రతి ఇంట్లో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వేరు చేయడం మరియు గ్రామానికి మంజూరైన షెడ్‌లో ఈ చెత్తను ఎరువుగా మార్చే ప్రాసెస్ కన్స్ట్రక్షన్ పనులపై చర్చించడం. గో గ్రీన్ బ్యాగ్ మరియు ఆర్గానిక్ కూరగాయల విక్రయం: ప్రతి ఇంటికి ఒక ఖిగో గ్రీన్ఖి బ్యాగ్, మట్టి మరియు విత్తనాలు అందించి, వారి ఇళ్లలోనే కూరగాయలు, ఆకుకూరలు పెంచేలా ప్రోత్సహించడం. ఆ మొక్కల ద్వారా వచ్చిన దిగుబడిని సేకరించి, ప్రతి వారం తహశీల్దార్ కార్యాలయం లేదా ఎంపిడివో ప్రాంగణంలో విక్రయానికి ఉంచడం. దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని తిరిగి ఆయా కుటుంబాలకే పంచిపెట్టడం.

ఈ వినూత్నమైన ఆలోచనకు గ్రామీణ మహిళలందరూ హర్షం వ్యక్తం చేశారు. ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో శారదా సర్వీస్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ శారద, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలతో గ్రామాలు సుభిక్షం

**-అనగాని శివప్రసాద్**

**చెరుకుపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** గ్రామాల్లో గ్రామ దేవతలను పూజించడం ద్వారా గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని రాంభట్ల వారి పాలెం పంచాయతీ పరిధిలో శ్రీ సత్యమ్మ తల్లి ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదమంత్రాలతో ఆయన శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, మాజీ జెడ్పిటిసి పిట్టు శ్రీనివాస్ రెడ్డి, అలుమోలు చిరంజీవి రెడ్డి, దుర్గా రెడ్డి, స్థానిక టిడిపి శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభ్యంతాలు ఉంటే 28 వ లోపు తెలపండి : ఎంపీడీవో విజయలక్ష్మీ

**కొల్లిపర, అగష్టు 27 ప్రభాతవార్త:** ఎస్సీ..ఎస్టీ..బిసీలు ఓటర్ల జాబితాలో అభ్యంతాలు ఉంటే 28 వ లోపు సంభందిత ఓటర్లు పంచాయతీ కార్యదర్శులకు తెలియజేస్తే తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ..ఎస్టీ..బిసీ మరియు పోలింగ్‌స్టేషనులపై పంచాయతీ కార్యదర్శులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులు సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సమావేశంలో డిప్యూటి ఎంపీడీవో భార్గవ్, దానయ్య తదితరులు పాల్గొన్నారు.










# హిమానీనద విస్ఫోటన ముప్పు

**47 సరస్సులు ప్రమాదకరం, నేపాల్‌లో 21, టిబెట్‌లో 25 శాస్త్రీయంగా ఐసిఐఎంఒడి గుర్తింపు, జనావాసాలు, జలవిద్యుత్ ఆస్తులు, మౌలిక సదుపాయాలకు ఎప్పటికైనా నష్టమే**

**కాఠ్మండు, ఆగస్టు 27:** అంతర్జాతీయ సమీకృత పర్వత అభివృద్ధి కేంద్రం (ఐసిఐఎంఒడి), నేపాల్ ప్రభుత్వం జరిపిన శాస్త్రీయ అంచనాల ప్రకారం, ప్రధాన హిమాలయ నదీ మార్గాలలో 47 ప్రమాదకరమైన హిమానీనద సరస్సు (జిఎల్ఒఎఫ్)లు ఉన్నట్లు గుర్తించారు. ఈ సరస్సులు హిమానీనద విస్ఫోటన వరదలను ప్రేరేపించగలవు, దీనివల్ల దిగువ ప్రాంతాలలోని ప్రజలకు, కీలకమైన మౌలిక సదుపాయాలకు ముప్పువాటిల్లుతుంది. గుర్తించిన సరస్సులలో 21నేపాల్‌లో ఉండగా, 25 టిబెట్‌లోని సరిహద్దు సరస్సులు. ఇవి దక్షిణంగా నేపాల్‌లోకి ప్రవహించే నదుల ఎగువ ప్రాంతాలకు సమీపంలో ఉన్నాయి. విపత్తు నిర్వహణ అధి కారులు, యుఎన్‌డిపి, వేగంగా విస్తరిస్తున్న అనేక మోరైన్ -ఆనకట్టసరస్సులను గుర్తించాయి. వీటిలో లోయర్ బరున్, తులగి, లుమ్డింగ్ త్సో, హోంగు 2, త్సోరోల్పా, ఇంజాత్సో వంటివి ఉన్నాయి. వీటికి తక్షణ ప్రమాద నివారణ చర్యలు అవసరమని పేర్కొన్నాయి. కోసి, బాగమతి బేసిన్‌లలోని ప్రమాదకర జిల్లాలలో అత్యధిక ప్రమాదం కేంద్రీకృతమై ఉంది. ఇక్కడే 85శాతం కంటే ఎక్కువ ప్రాంతీయ ప్రమాదం కేంద్రీకృతమై ఉంది. సోలుఖుంబు, సంఖువాసభ, డోలఖా, సింధుపాల్‌చోక్ జిల్లాలతో పాటు, రామెఛాప్, కవ్రేపలాంచోక్, రసువా దిగువ ప్రాంతాలు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న జిల్లాలలో ఉన్నాయి. పశ్చిమ, సుదూర పశ్చిమ నేపాల్ కూడా గండకి, కర్నాలి నదీ పరివాహక ప్రాంతాలలో ప్రమాదాలను ఎదుర్కొంటున్నాయి. మనంగ్, లామ్‌జుంగ్, గోర్ఖా, ముస్తాంగ్, మ్యాగ్ది, హుమ్లా ప్రాంతాలు ప్రభావితమయ్యే అవకాశం ఉన్న నది మార్గాల వెంబడి ఉన్నాయి. దీనివల్ల, హిమానీనద సరస్సులు ఉప్పొంగి ప్రవాహం నుండి స్థానిక ప్రజలు, జలవిద్యుత్ మౌలిక సదుపాయాలు ప్రమాదంలో పడవచ్చు. ప్రమాదకరమైనవిగా మారగల 47 హిమానీనద సరస్సులను గుర్తించడం అనేది, నేపాల్‌లోని బలహీనమైన హిమాలయ సమాజాలను, మౌలిక సదుపాయాలను రక్షించడానికి ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, సరస్సుల నీటిమట్టాన్ని తగ్గించే చర్యలు, సరిహద్దుల వెంబడి

## భూకంపం కాదు..మంచుకొండే విరిగిపడింది

### యుఎస్ జియోలాజికల్ సర్వే

**కాట్మాండు, ఆగస్టు 27:** నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదలకు కారణం ఏమిటన్న దానిపై అమెరికా జియోలాజికల్ సర్వే ఓ ప్రకటన చేసింది. టిబెట్ వైపు ఉన్న హిమాలయ పర్వతంలోని మంచుకొండ విరిగిపడటం వల్ల.. శిథిలాలు, బురదతో కూడిన వరద విలయం వచ్చినట్లు పేర్కొన్నది. ముందుగా అంచనా వేసినట్లు భూకంపం కాదు అని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మంచుపర్వతం బద్దలు కావడం, దాంతో బురద నీరు మహోగ్రంగా పోటెత్తిందని ఆ ప్రవాహం దిగువ ప్రాంతాలను ముంచెత్తినట్లు ఆ సంస్థ తెలిపింది. బుధవారం టిబెట్‌లో 4.4 తీవ్రతతో భూకంపం రావడం వల్ల.. జల విలయం సంభవించినట్లు తొలుత యుఎస్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. కానీ మరింత విశ్లేషణ తర్వాత తమ ప్రకటనలో మార్పు చేశారు. సమీపంలో ఉన్న సెసిమిక్ స్టేషన్లు, సెసిమిక్ వేవ్స్, శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా తాజా అంచనా వేసినట్లు పేర్కొన్నారు. మంచు శిఖరం కుప్పకూలడంతో భీకర స్థాయిలో బురద పోటెత్తినట్లు గుర్తించారు. భూకంపం ఏమీ సంభవించలేదని యుఎస్జీఎస్ తాజాగా పేర్కొన్నది. నేపాలీ అధికారులు కూడా ఇదే తరహా వివరణ ఇచ్చారు. హిమాలయ శిఖరంపై ఉన్న మంచు ఫలకం కుప్పకూలిందని, ఆ భారీ శిథిలాలతో రాళ్లు కూడా కొట్టుకువచ్చాయని నేపాలీ అధికారులు చెప్పారు. ప్లానెట్ ల్యాబ్స్‌కు చెందిన శాటిలైట్ ఇమేజ్‌ల ఆధారంగా కూడా ఓ అంచనా వేశారు. రసువా-రసువాగాధీ బోర్డర్ క్రాసింగ్‌కు ఈశాన్య ప్రాంతంలో సుమారు 20 కి.మీ. దూరంలో మంచుపర్వతంపై కొండచరియలు విరిగిపడ్డాయని నేపాలీ అధికారులు పేర్కొన్నారు. అయితే భోటేకోశి ఉప నది అయిన లిండే నదిలో ఆ కొండచరియల వల్ల డ్యామేజ్ అయ్యింది. అక్కడనుంచి బురద వరద తిమూరు నుంచి త్రిశూలి నదిలోకి ప్రవేశించినట్లు చెబుతున్నారు. నదీవ్యవస్థలోకి బురద ప్రవేశించడం వల్ల ఆకస్మిక వరదలు సంభవించినట్లు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటేన్ డెవలప్‌మెంట్ పేర్కొన్నది. అయితే త్రిశూలి నది మార్గంలో ఎక్కడైనా తాత్కాలికంగా బ్లాకేజీలు ఏర్పడ్డాయా లేదా అన్న అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఒకవేళ ఎక్కడైనా బ్లాకేజీ ఉంటే, దాని వల్ల సెకండ్ ఫ్లడింగ్ ఏర్పడే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. మంచుపర్వతంపై ఉన్న సరస్సు ఆకస్మికంగా ఖాళీ అయ్యిందా లేక నది మార్గంలో బ్లాకేజీల వల్ల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చాయా అన్న కోణంలో అధ్యయనం చేస్తున్నారు.

## నేపాల్‌లో వరద బీభత్సం.. 332కి చేరిన మృతుల సంఖ్య

**ఖాట్మండు, ఆగస్టు 27:** నేపాల్‌లో ఆకస్మిక వరదల కారణంగా సంభవించిన మృతుల సంఖ్య 332కి చేరింది. మరో 1,400 మంది వరకు గల్లంతైనట్లు సమాచారం. కొండచరియలు విరిగిపడటంతో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోవడంతో సహాయక బృందాలు అక్కడికి చేరుకోవడం కష్టంగా మారింది. గల్లంతైన వారిలో 300 మంది భారతీయులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. బుధవారం భోటే కోశి, త్రిశూలి నదులకు వచ్చిన ఆకస్మిక వరదలు రసువా, నువాకోట్, ధాడింగ్, గోర్ఖా జిల్లాలను తీవ్రంగా ప్రభావితం చేశాయి. ప్రభావిత ప్రాంతాల్లో ట్రెక్కింగ్, టూరిజం సంస్థల నుంచి అందిన ప్రాథమిక వివరాల ప్రకారం 644 మంది ప్రయాణికులు గల్లంతైనట్లు గుర్తించామని నేపాల్ టూరిజం బోర్డు వెల్లడించింది.వీరిలో 127 మంది నేపాలీలు ఉన్నారు. ఈ వివరాలను ట్రావెల్ ఏజెన్సీలు, గైడ్లు, స్థానిక అధికారులు, భద్రతా సంస్థల సహకారంతో ధ్రువీకరిస్తున్నట్లు తెలిపింది. బాధితులకు వైద్య సేవలు, తాత్కాలిక ఆశ్రయం, ఆహారం, తాగు నీరు, మందులను అందిస్తున్నారు. నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయ వర్గాల ప్రకారం 28 దేశాలకు చెందిన 500మంది గల్లంతైనట్లు సమాచారం అందింది. అయితే సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్లు కొన సాగుతున్నందున ఈ సంఖ్యలు ఇంకా ధ్రువీకరణ దశలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, భారత ప్రధాని నరేంద్ర మోడీ నేపాల్ ప్రధాని బాలెన్‌షాతో సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసు కుంటున్నారు. 40కిపైగా ప్రైవేట్ హెలికాప్టర్ విమానాలువరద బాధిత ప్రాంతాలకు సహాయక సామగ్రిని తరలించేందుకు గురువారం కాఠ్మాండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరాయి.

**నేపాల్‌కు భారత్ భారీగా సహాయం**

వరదలతో అతలాకుతలమైన నేపాల్‌కు భారత్ మానవతా సాయాన్ని మరింత విస్తరించింది. 37.5 టన్నుల మానవతా సహాయం, విపత్తు సహాయక చర్యలు సామగ్రి, మందులు, ఆహార ప్యాకెట్లతో రెండో విమానాన్ని పంపినట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. సహాయం కోరే భారతీయుల కోసం నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబాటులోకి తెచ్చింది: +977 985 131 6807, +977 970 910 7500, +977 981 032 6117. ఈ నంబర్లను వాట్సాప్ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపింది.

## మానస సరోవర్ యాత్ర నిలిపివేత

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** నేపాల్, టిబెట్ సరిహద్దు ప్రాంతాల్లో సంభవించిన భారీ ఫ్లాష్ ఫ్లడ్స్ ప్రభావం కైలాస మానస సరోవర్ యాత్రపై పడింది. నేపాల్ మీదుగా కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లేందుకు భక్తుల బ్యాచ్‌లను ఇప్పటికే షెడ్యూల్ చేశారు. ముఖ్యంగా ఖాట్మాండు-రసువగఢీ-కీరుంగ్ మార్గం మీదుగా మానస సరోవరం చేరుకునేందుకు పలువురు యాత్రికులు బుకింగ్ చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా పదుల సంఖ్యలో భక్తులు ఈ యాత్రకు బుక్ చేసుకున్నట్లు సమాచారం. అయితే రసువగఢీ ప్రాంతంలో భారీగా వరదలు రావడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. దీంతో రేపటి నుంచి ఖాట్మాండు నుంచి ప్రారంభం కావాల్సి న యాత్రను నిలిపివేసినట్లు సమాచారం. ఇప్పటికే సెప్టెంబర్ 23వ తేదీకి యాత్ర బుక్ చేసుకున్న భక్తులకు పరిస్థితిని సమీక్షించిన తర్వాత త్వరలో పూర్తి సమాచారం అందిస్తామని అధికారులు, సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు సమాచారం.

## 21 మంది భారతీయులను రక్షించిన సహాయక బృందాలు

**న్యూఢిల్లీ,ఆగస్టు 27:** నేపాల్‌లో భోటెకోషి నది విపత్తులో 288 మంది భారతీయులు గల్లంతైనట్లు, 21 మందిని రక్షినట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. కైలాస మానస సరోవరన్ యాత్రకు వెళ్లిన యాత్రికులు, త్రిశూలి1 జలవిద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు, వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు గల్లంతైన వారి జాబితాలో ఉన్నారు. వీరిని గుర్తించేందుకు భారత ప్రభుత్వం నేపాల్ అధికారులతో కలిసి ప్రయత్నిస్తోందని చెప్పారు. విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ త్రిశూలి1 పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 73 మంది భారతీయులతో సంబంధాలు తెగిపోయినట్లు వెల్లడించారు. కైలాస మానస సరోవర్ యాత్రకు వెళ్లిన తమిళనాడుకు చెందిన రెండు బృందాల్లోని 37 మంది, 49 మంది భారతీయుల ఆచూకీ కూడా అందుబాటులో లేదు. వీరు సమ్రాట్ ట్రావెల్స్, ఫ్లై ఎవరెస్ట్ ట్రావెల్స్ ద్వారా వేర్వేరుగా కైలాస యాత్రకు వెళ్లిరు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మరో 32 మంది భారతీయులు విపత్తు సంభవించిన రుసువా జిల్లాలోని టిమురే ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం. రిచా టూర్స్ ద్వారా వెళ్లిన వివిధ రాష్ట్రాలకు చెందిన 61 మంది, కేరళకు చెందిన 33 మంది భారతీయులు ఆచూకీ కూడా ప్రస్తుతం దొరకలేదు. వీరందరని కనుక్కోలేకపోతున్నామని,వారంతా గల్లంతయ్యారని అర్థం కాదని విదేశాంగశాఖ చెప్పింది. మరోవైపు, తమిళనాడుకు చెందిన 21మంది భారతీయులను సురక్షితంగా ఉన్నట్లు కేంద్రం తెలిపింది.



## ఊహించని ప్రకృతి విపత్తు

### భారత్‌కు నేపాల్ ప్రధాని బాలేన్‌షా కృతజ్ఞతలు

**ఖాట్మండు, ఆగస్టు 27:** టిబెట్ సరిహద్దు ప్రాంతంలో ఊహించని విధంగా వచ్చిన ఆకస్మిక వరదల వల్ల నేపాల్ తీవ్రంగా నష్టపోయింది. ఈ దారుణ విపత్తుపై నేపాల్ ప్రధాని బాలేంద్ర బాలేన్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది దేశం ఎన్నడూ చూడని రీతిలో సంభవించిన ఘోర విపత్తు అని ఆయన అభివర్ణించారు. బాధి తుల రక్షణ, సహాయక చర్యల కోసం నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీసు బలగాలు, విపత్తు నిర్వహణ బృందాలు పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాయని వెల్లడించారు. ఇప్పటికే రసువా జిల్లాలోని తిమురే ప్రాంతం నుంచి 21 మంది భారతీయులతో సహా 116 మందిని నేపాల్ ఆర్మీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చిందని తెలిపారు. భారత ప్రధాని మోడీ నేరుగా ఫోన్ చేసి పరామర్శించి, 10 టన్నుల అత్యవసర సహాయక సామాగ్రిని పంపించారని, వారికి ప్రధాని షా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బాధితులెవరూ అధైర్యపడవద్దని, అందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 80మంది ఇషా ఫౌండేషన్ యాత్రికులు గల్లంతు



**ఖాట్మండు, ఆగస్టు 27:** నేపాల్ చైనా (టిబెట్) సరిహద్దు ప్రాంతంలో భారీ వరదలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఈ వరదల ప్రభావంతో కైలాష్ మానసరోవర్ యాత్రకు వెళ్లిన ఇషా ఫౌండేషన్‌కు చెందిన 80 మంది యాత్రికులు గిరాంగ్ ప్రాంతంలో చిక్కుకుపోయినట్లు సమాచారం. యాత్రికులు తిరిగి వస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇషా ఫౌండేషన్ నిర్వహించిన కైలాష్ మానసరోవర్ యాత్రలో భాగంగా యాత్రికులు టిబెట్‌లోని గిరాంగ్ ప్రాం తానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో చైనా ఇమ్మి గ్రేషన్ కార్యాలయం వద్దకు చేరుకున్న సమ యంలో అకస్మాత్తుగా భారీ వరద సంభవించింది. వరద ఉధృతికి ఇమ్మిగ్రేషన్ కేంద్రంతో పాటు గిరాంగ్ పట్టణంలోని చాలా ప్రాంతాలు నీట మునిగినట్లు సమాచారం. దీంతో అక్కడ ఉన్న యాత్రికులతో సంబంధాలు తెగిపోయాయి. 80 మంది భక్తుల పరిస్థితిపై కొంతకాలం స్పష్టమైన సమాచారం అందకపోవడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ పరి స్థితిపై ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు స్పందించారు. యాత్రికుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు తాను స్వయంగా గిరాంగ్ ప్రాంతానికి చేరుకున్నట్లు తెలిపారు. సహాయక, రెస్క్యూ చర్యల్లో అధికారులతో కలిసి పనిచేస్తున్నామని సద్గురు పేర్కొన్నారు. ఇషా ఫౌండేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఏడాది మొత్తం 21 బృందాలు కైలాష్ యాత్రకు వెళ్లాయి. వారిలో 495 మంది సురక్షితంగా తిరిగి వచ్చారు. ప్రస్తుతం 743 మంది టిబెట్‌లో, 148 మంది నేపాల్‌లో ఉన్నట్లు సమాచారం. మరో 77 మంది యాత్రికులు ఇమ్మిగ్రేషన్ కేంద్రాల వద్ద చిక్కుకుపోయినట్లు లేదా వారితో సంబంధాలు లేకుండా పోయినట్లు ఫౌండేషన్ తెలిపింది. అదనంగా ముగ్గురు వాలంటీర్లు నేపాల్‌లోని తిమురే ప్రాంతంలో ఉన్నట్లు వెల్లడించింది. వరద ప్రభావిత ప్రాంతంలో ఉన్న సద్గురుయాత్రికుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో బాధితులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆందోళనను తాను అర్థం చేసుకుంటున్నానని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యమైన ప్రతి సహాయక చర్యను చేపట్టేలా తాను స్వయంగా అక్కడ ఉన్నానని చెప్పారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ యాత్రికులకు సహాయం అందించేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. భారీ వరదల కారణంగా సరిహద్దు ప్రాంతాల్లో రాకపోకలు, సమాచార వ్యవస్థలకు అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో రెస్క్యూ చర్యలు సవాలుగా మారాయి.

## ముంచుకొస్తున్న మరో ముప్పు

### బారియర్ సరస్సు 72 గంటల్లో పొంగిపొర్లుతుందని చైనా హెచ్చరిక

**బీజింగ్, ఆగస్టు 27:** నేపాల్ టిబెట్ సరిహద్దుల్లో మరో ముప్పు పొంచి ఉందని చైనా హెచ్చరించింది. బ్యారియర్ సరస్సు 72 గంటల్లో పొంగిపొర్లే ప్రమాదం ఉందని అప్రమత్తం చేసింది. మంచుచరియలు విరిగిపడటంతో నేపాల్‌లో ఆకస్మిక వరదలు సంభవించి, ఇప్పటి వరకూ 350 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో 1,600 ఈ ఘటనలో గల్లంతయ్యారు. ఈ నేపథ్యంలో ఎగువన మరిన్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయని బీజింగ్ మరో హెచ్చరికను జారీ చేశారు. చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ నేపాల్‌వైపున దాదాపు 100మంది చైనా పౌరులు గల్లంతైనట్లు తెలిపారు. నేపాల్‌లోని ఛోచెన్ ఖోలా, పురేపు త్సాంగ్పో నదుల సంగమం వద్ద ఏర్పడిన కృత్రిమ సరస్సు వచ్చే మూడు రోజుల్లో బద్దలయ్యే ప్రమాదం ఉందని చైనా జలవనరుల మంత్రిత్వ శాఖ తెలిపింది. గురువారం ఉదయానికి ఈ సరస్సులో ఇప్పటికే దాదాపు 20 లక్షల క్యూ బిక్ మీటర్ల వరద నీరు చేరిందని, రాబోయే మూడు రోజుల్లో మరో 30 లక్షల క్యూబిక్ మీటర్లకుపైగా ప్రవేశించవచ్చని అంచనా వేస్తున్నారు. దీంతో ఈ సరస్సుకు దిగువ ప్రాంతాలకు వరద ముప్పు ఉన్నట్టు చైనా మీడియా తెలిపింది. ఈ నేపథ్యంలో నదులు, తీర ప్రాంతాలకు దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచనలు చేసింది. మరోవైపు, టిబెట్‌లోని హిమానీనదం (గ్లేసియర్) బద్దలై ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ ప్రాణనష్టం సంభవించింది. నేపాల్ పోలీస్ వర్గాల ప్రకారం కనీసం 3వేల మంది మరణించగా, 1,600 మంది గల్లంతయ్యారు. గల్లంతైన విదేశీయులలో అత్యధికంగా భారతదేశానికి చెందిన వారే ఉన్నారు. కైలాస మానససరోవర యాత్రకు వెళ్లిన వారు సహా 288 మంది భారతీయ పౌరులు గల్లంతైనట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అలాగే, 65 మంది అమెరికన్లు, 51 మంది మలేషియా పౌరులు, 53 మంది ఉక్రెయిన్ పౌరులు, 35 మంది ఆస్ట్రేలియా, 33 మంది బ్రిటన్ పౌరులు కూడా గల్లంతయ్యారు. టిబెట్‌లోని గైరోంగ్ కౌంటీలో ముగ్గురు.. 260 మంది విదేశీయులు సహా 558 మంది గల్లంతయ్యారు. దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వల్ల సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నప్పటికీ, చైనా, నేపాల్ సైన్యం రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

## మంచుకరిగితే రెండుదేశాలకు ప్రమాదమే

### నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్

**ఖాట్మండు, ఆగస్టు 27:** హిమాలయాల్లో మంచు కరిగితే అది నేరుగా సముద్ర మట్టాల పెరుగుదలకే దారితీస్తుందని నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ వ్యాఖ్యానించారు. హిమాలయ పర్వత శ్రేణులు ఎదుర్కొంటున్న పర్యావరణ సంక్షోభం భారత్, నేపాల్‌తో పాటు చైనా, భూటాన్‌లకు కూడా ఉమ్మడి ముప్పు అని ఆయన హెచ్చరించారు. ఖాట్మండులో గురువారం నిర్వహించిన వరల్డ్ అన్విక్షా సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. బుధవారం నేపాల్‌చైనా సరిహద్దులో ఆకస్మిక వరదలు సంభవించి దిగువ ప్రాంతాలు జలమయమైన ఉదంతాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. హిమాలయాల్లో మంచు కరుగుతున్న తీరుకు ఈ వరదలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత వరదల ప్రభావం భారత సరిహద్దు రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్‌లపై తక్కువగా ఉన్నప్పటికీ, గతంలో ఇటువంటి ఘటనలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని, భవిష్యత్తులోనూ ఇటువంటి ముప్పు పొంచి ఉందని ఆయన గుర్తుచేశారు. భారత్, నేపాల్ దేశాల మధ్య రోటీబేటీ, సీతా రామ్ వంటి చారిత్రక, సాంస్కృతిక బంధాలే కాకుండా, పర్యావరణ కోణంలోనూ ద్వైపాక్షిక సంబంధాలను పునర్నిర్వచించుకోవాల్సి న అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. హిమాలయాల్లోని మంచినీటి వనరులపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 200 కోట్ల మంది ప్రజలు భవిష్యత్తులో తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందని, ఇది యావత్ మానవ నాగరికతకే పెను ముప్పుగా పరిణమించవచ్చని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## హిమనదం కూలిపోవడం వల్లే నేపాల్‌లో జలప్రళయం

### ఇస్రో, ఎన్ఆర్ఎస్ఎ చిత్రాల విశ్లేషణ

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** నేపాల్‌ను కనీవినీ ఎరుగని జలప్రళయం అతలాకుతలం చేసింది. ఊహించని రీతిలో క్షణాల్లో జలప్రళయం బీభత్సం సృష్టించింది. ఇప్పటి వరకు దాదాపు 332 మంది వరకు ప్రాణాలు కోల్పోగా ఇంకా భారతదేశంతో పాటు చైనా సహా ప్రపంచ దేశాలకు చెందిన వందలాది మంది గల్లంతయ్యారు. ఇక ఈ బీభత్సానికి కారణాలను ఇస్రో విశ్లేషించింది. ఎత్తైన హిమాలయ ప్రాంతంలో హిమనదం (గ్లేసియర్) కూలిపోవడం కారణమై ఉండొచ్చని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రాథమిక విశ్లేషణలో వెల్లడైంది. ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించి ఈ అంచనాకు వచ్చింది. నేపాల్‌టిబెట్ సరిహద్దుకు సమీపంలోని ప్రాంతంలో హిమనదం కూలిన ఆనవాళ్లతో పాటు ఉప్పొంగిన భోటేకోసి



నది,దిగువ ప్రాంతాల్లో భారీ వరదలను ఉపగ్రహ చిత్రాలు చూపిస్తున్నాయి. ఈ నెల 26న తీసిన ఉపగ్రహ చిత్రాల్లో త్రిశూలి నదికి సమీపంలోని ఎత్తైన పర్వతప్రాంతంలో భారీగా భూభాగ మా ర్పులు చోటుచేసుకున్నట్లు కనిపించింది. ఈ చిత్రాల్లో హిమనదం ప్రాంతంలో కూలిన ఆన వాళ్లు, నదీ ప్రవాహం విస్తరించడం, దిగువ ప్రాం తాల్లో వరద నీరు భారీగా చేరిన దృశ్యాలు నమోదయ్యాయి. ఈనెల 26న ఉదయం 10.30 గంటల సమయంలో ఇస్రోకు చెందిన రిసోర్సాట్ 2ఏ ఉపగ్రహంలోని సెన్సార్ ఈ చిత్రాలను సేకరించింది. ఈ చిత్రాలను ప్రమాదానికి ముందు తీసిన ఉపగ్రహ చిత్రాలతో పోల్చి పరిశీలించడం ద్వారా భూభాగం, నదీ వ్యవస్థలో వచ్చిన మార్పులను నేషనల్‌రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్ఆర్ఎస్ఎ గుర్తించింది. ఆగస్టు 26న తీసిన ల్యాండ్‌శాట్9 ఉపగ్రహ చిత్రంలో ఈ ప్రాంతాన్ని జోన్ ఆఫ్ 'గ్లేసియర్ బ్రేకేజ్ అండ్ కొలాప్స్'గా గుర్తించారు. అంతకుముందు 24న తీసిన సెంటినెల్2 ఉపగ్రహ చిత్రంలో ఇదే ప్రాంతం హిమనదంగా కనిపించింది. అయితే ఘటన తర్వాత తీసిన చిత్రాల్లో అదే ప్రాంతం భారీ మంచురాళ్ల కొండచరియలు విరిగిపడిన ప్రాంతంగా కనిపించింది. ప్రభావిత ప్రాంతంలోని కొన్ని భాగాలు మేఘాలతో కప్పబడి ఉండటంతో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా పూర్తి స్థాయి అంచనా వేయడంలో పరిమితులు ఉన్నాయని ఎన్ఆర్ఎస్ఎ తెలిపింది. ఈ విశ్లేషణ ప్రాథమికమైనదేనని మరింత సమగ్ర అధ్యయనం అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో, అంతరిక్ష శాఖ స్పష్టం చేశాయి.

## మూడువారాల్లోనే 60 మంది నవజాత శిశువుల మృతి

**మాల్డా, ఆగస్టు 27:** పశ్చిమబెంగాల్‌లోని మాల్డా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (ఎంఎంసీహెచ్)లో ఆగస్టు తొలి మూడు వారాల్లో 60 మంది చిన్నారులు మృతి చెందడంతో అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. వీరిలో ఒక్క రోజే 10 మంది చిన్నారులు మృతి చెందడం ఆందోళనకు దారితీసింది. ఈ ఘటనపై ఆరోగ్య శాఖ ఎంఎంసీహెచ్ పనితీరును సమీక్షించడంతో పాటు, మృతిచెందిన చిన్నారులకు తొలుత చికిత్స అందించిన ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, బ్లాక్ స్థాయి ఆరోగ్య కేంద్రాలనూ పరిశీలిస్తోంది. తీవ్ర అనారోగ్యంతో ఉన్న చిన్నారులను ఆయా కేంద్రాల నుంచి ఎంఎంసీహెచ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఒక్క రోజే మృతి చెందిన 10 మంది చిన్నారుల్లో ఎనిమిది మంది ఇతర ఆసుపత్రుల్లో జన్మించినవారు కాగా, పరిస్థితి విషమించడంతో వారిని ఎంఎంసీహెచ్‌కు తరలించారు. మిగిలిన ఇద్దరు చిన్నారులు ఎంఎంసీహెచ్‌లోనే జన్మించారు. ప్రాథమిక దర్యాప్తు కొనసాగుతున్నప్పటికీ, ప్రాథమిక నివేదికను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారు. మృతి చెందిన నవజాత శిశువుల్లో శ్వాస సంబంధిత సమస్యలు, కామెర్లు, పుట్టుకతో వచ్చిన గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఎంఎంసీహెచ్ సూపరింటెండెంట్ ప్రసేన్‌జిత్ బార్ మరణాలను ధృవీకరించారు. ఆసుపత్రి తరఫున రాష్ట్ర ఆరోగ్య శాఖకు సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రోజే 10 మంది చిన్నారులు మృతి చెందిన విషయం వాస్తవమేనని, వారిలో ఎనిమిది మందిని అత్యంత విషమ పరిస్థితిలో ఆసుపత్రికి తీసుకురాగా, ఇద్దరు అక్కడే జన్మించారని చెప్పారు. ఆగస్టులో నమోదైన 60 మంది శిశు మరణాల్లో 44 మంది ఇతర ఆసుపత్రుల్లో జన్మించినవారేనని అధికారులు వెల్లడించారు.

## సంక్షిప్త వార్తలు

### మళ్లీ ఎన్నికలు జరిగితే ఎన్డీయేకే పట్టం

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో ఎన్డీయేకే మళ్లీ ప్రజలు పట్టడం ఖాయం అన్న కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. జనవరిలో నిర్వహించిన గత సర్వేలో ఎన్డీయేకు 352 సీట్లు వస్తాయని అంచనా వేయగా, తాజా సర్వేలో 26 సీట్లు తగ్గాయి. తాజా సర్వేలో ఇండియా కూటమికి 185 సీట్లు వస్తాయని అంచనా వేయగా జనవరి 2026 ఎంఒఎన్ఎస్ సర్వేలో ఈ సంఖ్య 182గా ఉంది. ఓట్ షేర్ ప్రకారం చూస్తే బీజేపీకి 39శాతం, కాంగ్రెస్‌కు 21 శాతం ఓట్లు వస్తాయని అం చనా వేసింది. జూలై 1 నుంచి ఆగస్టు 25 మధ్య 25,184 మంది నుంచి ప్రత్యక్షంగా అభిప్రాయాలను సేకరించారు.

### కుప్పకూలిన శిక్షణ విమానం: ఇద్దరు మృతి

**కాన్పూర్, ఆగస్టు 27:** నగరానికి సమీపంలో ఘోర విమాన ప్రమాదం సంభవించింది. గంగా నది బ్యారేజీ పరిసరాల్లోని ఓ పొలంలో గార్గ్ ఏవియేషన్ అనే కాన్పూర్ ఆధారిత శిక్షణ సంస్థకు చెందిన ప్రైవేట్ శిక్షణ విమానం కుప్పకూలిపోయింది. ఈ దుర్ఘటనలో విమానంలో ఉన్న పైలట్, కోపైలట్ ఇద్దరూ మృతి చెందినట్లు పోలీసులు ధృవీకరించారు.

### మణిపూర్‌లో ఉగ్రదాడి: నలుగురు మృతి

**ఇంఫాల్, ఆగస్టు 27:** నిరంతరం హింసతో ఆందోళనకరంగా ఉండే మణిపూర్‌లో మరోసారి హింసాత్మక ఘటన జరిగింది. ఒక వాహనంపై ఉగ్రవాదులు దాడిచేసి, నలుగురిని హతమార్చారు. మరొకరు గల్లంతయ్యారు. ఈ ఘటన మణిపూర్‌లోని కాంగ్‌గోక్పి జిల్లాలో, మకుయి అషాంగ్‌త బాంబా నాగా ప్రాంతాల మధ్య గురువారం జరిగింది. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న పోలీసులు, భద్రతా బలగాలు అక్కడికి చేరుకున్నాయి. నలుగురి మృతదేహాల్ని సేనాపతి జిల్లా ఆస్పత్రికి తరలించారు. కనిపించకుండా పోయిన ఒక్కరి కోసం, ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### లాటరీలు షురూ చేస్తున్న హిమాచల్ ప్రభుత్వం

**సిమ్లా,ఆగస్టు 27:** రాష్ట్రంలో లాటరీలు ప్రవేశపెట్టేందుకు హిమాచల్ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీటి ద్వారా ఏడాదికి కనీసం రూ.50కోట్ల ఆదాయమైనా వస్తుందని భావిస్తోంది. లాటరీల ప్రక్రియ నిర్వహించేందుకు అర్హత కలిగిన సంస్థల నుంచి హిమాచల్ ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. ఇతర రాష్ట్రాలు ఇప్పటికే లాటరీల ద్వారా భారీ ఆదాయం పొందుతున్నాయి.దేశంలో లాటరీలకు అనేక రాష్ట్రాలువ్యతిరేకం.28 రాష్ట్రాల్లో 13 రాష్ట్రాలు మాత్రమే లాటరీలకుఅనుమతిస్తున్నాయి.పంజాబ్ ఏటా రూ.235కోట్ల ఆదాయాన్ని పొందుతుంటే, కేరళ ఏకంగా రూ.13,582 కోట్లు ఆర్జిస్తోంది.

### పార్ట్‌టైమ్ మోడల్ ముస్కాన్ దారుణ హత్య

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** దేశ రాజధాని ఢిల్లీలో 21 ఏళ్ల యువతి, పార్ట్ టైమ్ మోడల్ అయిన ముస్కాన్‌ను గుర్తు తెలియని వ్యక్తి ఆమె ఇంట్లోనే దారుణంగా కత్తితో పొడిచి హత్య చేశాడు. పశ్చిమ ఢిల్లీలోని తిలక్ నగర్ పరిధిలో ఉన్న న్యూమహావీర్ నగర్‌లో బుధవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. ఈ హత్య వెనుక ముస్కాన్ వెళ్లే జిమ్‌లో ట్రైనర్‌గా పని చేస్తున్న ఇమ్రాన్ అనే వ్యక్తి ఉన్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

### వివేకానంద కేంద్ర చైర్మన్ బాలకృష్ణన్ కన్నుమూత

**ఇటానగర్, ఆగస్టు 27:** వివేకానంద కేంద్రఅధ్యక్షుడు, కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్ చైర్మన్ ఏ.బాలకృష్ణన్(88) గురువారం కన్నుమూశారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో మారుమూల ప్రాంతాలకు విద్యను విస్తరించడంలో ఆయనచేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోనున్నాయి. 1938 మే3న జన్మించిన బాలకృష్ణన్ తొలుత భారత వైమానిక దళంలో పని చేశారు. ఏకనాథ్ రాణడేతో పరిచయం ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది.

## మహిళలకు ఉపాధి కల్పించే ప్రతి ప్రయత్నానికి ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, ఆగస్టు 27,ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడానికి నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరమని, అటువంటి మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి అన్నారు. గురువారం గుంటూరు వికాస్ నగర్‌లో మదర్ తెరీసా బహుజన సేవా సమితి



ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, టైలరింగ్ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకురాలు, మాజీ కార్పొరేటర్ అభ్యర్థి, మిర్చీయార్డ్ డైరెక్టర్ కటకం శెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మదర్ తెరీసా బహుజన సేవా సమితి చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఈ సందర్భంగా తొలి విడతలో 50 మంది మహిళలకు కుట్టు శిక్షణ అందించడంతో పాటు వారికి రాయితీ ధరకు ఉషా కంపెనీ కుట్టు మిషన్లను అందజేశారు. సాధారణంగా రూ.8,000 విలువ చేసే కుట్టు మిషన్‌ను కేవలం రూ.4,000కే అందించడం ద్వారా మహిళలకు ఆర్థిక భారం తగ్గిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా సుమారు 50 వేల మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మదర్ తెరీసా బహుజన సేవా సమితి పనిచేస్తోందని, ఈ లక్ష్యం సాధనలో విజయలక్ష్మి గారు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించినట్లుగా ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్న లక్ష్యానికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరుకున్నట్లుగా ప్రతి మహిళ ఆత్మగౌరవంతో జీవించాలన్న ఆశయానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు మహిళల కోసం నిలబడి సమాజంలో మార్పు తీసుకురాగలరని ఈ కార్యక్రమం నిరూపిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఇప్పటికే టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ప్రస్తుతం ఒక్కో బ్యాచ్‌లో 50 మంది మహిళలకు శిక్షణ ఇస్తుండగా, రానున్న రోజుల్లో మరిన్ని బ్యాచ్‌ల ద్వారా పెద్ద సంఖ్యలో మహిళలకు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. మహిళలను ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటకు తీసుకురావడానికి అనేక సంస్థలు, సేవా కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

## చిలకలూరిపేటలో సర్ ప్రక్రియ పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్



**చిలకలూరిపేట,ఆగస్టు27,ప్రభాతవార్త :** చిలకలూరిపేట మున్సిపాలిటీలో కొనసాగుతున్న సర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆకస్మిక తనిఖీ ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అధికారులతో కలిసి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆమె, పనుల పురోగతిని సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తా : మర్రి



**చిలకలూరిపేట,ఆగస్టు27,ప్రభాతవార్త :** ఈరోజు వేకువజామున చిలకలూరిపేట అడ్డరోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడం పట్ల శాసనమండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వారివెంట జాలాది సుబ్బారావు , కొండ్రగుంట రామకృష్ణ ,నార్నె హనుమంతరావు గారు, దేవరకొండ గోపి , సయ్యద్ హిదాయతుల్లా , అత్తలూరి షరీఫ్ తదితరులున్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి రజని

**చిలకలూరిపేట,ఆగస్టు27,ప్రభాతవార్త :** చిలకలూరిపేటలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి భౌతికకాయాలకు మాజీ మంత్రి



శ్రీమతి విడదల రజిని చిలకలూరిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఒక ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తున్న చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన ఏడుగురు ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని రజిని గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే గ్రామానికి చెందిన పలువురు ఇలా అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి విడదల రజిని గారు, ఈ ఘోర ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన పలువురు ఇలా అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత హృదయ విదారకమని, ఈ బాధను తట్టుకునే ధైర్యాన్ని వారి కుటుంబాలకు భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించి, వారి ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి తగిన సహాయం అందించాలని కోరారు. అనంతరం చిలకలూరిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఇద్దరు మహిళలు, ఒక బాలుడిని మాజీ మంత్రి విడదల రజిని గారు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

## మంత్రి నాదెండ్ల మనోహార్ ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్



**తెనాలి మున్సిపాలిటీ ఆగస్ట్ 27(ప్రభాతవార్త):** ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు కార్యక్రమములో భాగముగా ఈరోజు ఉదయం గం. 10.00 ల నుండి మధ్యాహ్నం గం.01.00 ల వరకు తెనాలి పురపాలక సంఘ కార్యాలయ భవనము ఎదురుగా ఉన్న అన్న క్యాంటీన్ వద్ద, స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార,పౌర సరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ ఆధ్వర్యములో ప్రజాఫిర్యాదులు స్వీకరించు కార్యక్రమము ఏర్పాటు చేయడమైనదని,కావున తెనాలి నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను మంత్రి మనోహార్ మరియు అధికారుల దృష్టికి తీసుకోనిరావలసినదిగా కోరడమైనదని మున్సిపల్ కమీషనర్ రామ అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమములో గుంటూరు జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్, రెవిన్యూ డివిజినల్ అధికారి, మరియు ఇతర నియోజకవర్గ అధికారులు పాల్గొనెదురని ప్రజలు ఈ అవకాశం సద్వినియోగించుకోవాలని కమీషనర్ తెలిపారు.కార్యక్రమ వేదిక పరిశీలించటానికి ఆర్డీఓ శ్రీరమణి,తహసీల్దార్ కేవీ.గోపాలకృష్ణ, గురువారం మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## దావులూరులో రూ.40 లక్షలతో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన



**కొల్లిపర,అగష్టు 27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దావులూరులో రూ.40 లక్షలతో రామాలయం నిర్మాణం చేపట్టారు.ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా నిధులు మంజూరు చేయించటంతో గురువారం వేదాంతం మాధవకుమార్..అధికారులు..ఆలయకమిటీ సభ్యులు..గ్రామపెద్దలు రామాలయం నిర్మాణం శంకుస్థాపన చేసారు.కార్యక్రమంలో తహశీల్దార్ గుమ్మడి సిద్ధార్థ,స్థలదాత మాజీ సర్పంచ్ కోటా సాంబశివరావు,కోటా మార్కండేయులు,కోటా నరేష్,కోటా వెంకటరామారావు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాద బాధితుల కుటుంబాలను పరామర్శించిన పిల్లి మాణిక్యారావు, అడపా మోహాన్ మాదిగ

**చిలకలూరిపేట,ఆగస్టు27,ప్రభాతవార్త :** చ్చిలకలూరిపేటలో గత రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఆంధ్రప్రదేశ్ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ



కలిసి పరామర్శించారు. ప్రమాద వార్త తెలియగానే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నేతలిద్దరూ, బాధిత కుటుంబాల వద్దకు వెళ్లి వారిని ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ దుర్ఘటన అత్యంత బాధాకరమని, మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించి మండలనేని చరణ్ తేజ

**చిలకలూరిపేట,ఆగస్టు27,ప్రభాతవార్త :** పట్టణంలో గత రాత్రి చోటుచేసుకున్న రోడ్డు ప్రమాద బాధితులకు జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ పరామర్శించారు ఈ సందర్భంగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆయన పార్టీ



నాయకులతో కలిసి చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. అక్కడ ప్రమాద వివరాలు, క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుల బంధువులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలనేని చరణ్ తేజతో పాటు నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు మున్నీరు హసన్, అచ్చుకోల వెంకటప్పయ్య తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## చర్మకారులను ప్రభుత్వం ఆదుకోవాలి : సంఘం మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్

**కొల్లిపర,అగష్టు 27 ప్రభాతవార్త:** చర్మకారులు..డప్పుకళాకారులకు తగిన జీవనాధారం లేకపోవటంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని చర్మకార



సేవాసంఘం మండల అధ్యక్షుడు పందిపాటి అశోక్‌కుమార్ అన్నారు,గురువారం మండల కేంద్రం కొల్లిపర తహాశీల్దార: కార్యాలయం ఆవరణలో చర్మకారులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని కోరుతూ నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చర్మకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆదుకోవాలన్నారు. అనంతరం తహాశీల్దార్ సిద్ధార్థకు వినతి పత్రం అందజేసారు. కార్యక్రమంలో చర్మకార సేవాసంఘం ఉపాధ్యక్షుడు సిద్దెల కోటేశ్వరరావు,కార్యదర్శి పందిపాటి ఏసురత్నం,నాయకులు మున్నంగి దావీదు,సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## సాతులూరు లో శ్రీ కోదండరామస్వామి దేవస్థానం నిర్మాణానికి 20లక్షల నిధులు విడుదల చేసిన ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట,ఆగస్టు27,ప్రభాతవార్త :** నాదెండ్ల మండలం సాతులూరు గ్రామంలో కోదండరామస్వామి దేవస్థానం నిర్మాణం కొరకు మాజీమంత్రివర్యులు, శాసనసభ్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారి సహాయంతోటీటీడీ దేవస్థాన శ్రీవాణి ట్రస్టు ద్వారా దేవాలయల నిర్మాణానికి బి.సి, ఎస్.సి., ఎస్టీ, నిధుల కేటాయింపులలో నుండి సాతులూరులో నిర్మితం కాబోతున్న వడియా రాజుల శ్రీ కోదండరామస్వామి ఆలయానికి 20 లక్షల రూపాయల విలువైన నిధులను టీటీడీ దేవస్థానం ఇవ్వగా గురువారం ఆలయ



కమిటీకి ప్రత్తిపాటి పుల్లారావు గారి చేతుల మీదుగా అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ వారు ప్రత్తిపాటి పుల్లారావు గారికి కృతజ్ఞతలు తెలిపి తమ ఆలయం నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందజేసినందుకు వారు సంతోషం వ్యక్తం చేసి త్వరలో ఆలయ నిర్మాణనానికి జరిగే భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

### -నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 27,ప్రభాతవార్త :** ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో భాగంగా వ్యాధులను ముందుగానే గుర్తించడానికి మెట్రో పాలిటన్ సర్వైవల్ యూనిట్ ( ఎంఎస్యూ )ల పాత్ర ఎంతో కీలకమని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. గురువారం స్థానిక గుంటూరు మెడికల్ కాలేజీలో నిర్మాణంలో ఉన్న ఎంఎస్యూను పరిశీలించి, పెండింగ్ పనుల పూర్తిపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 20 ప్రాంతాల్లో ఎంఎస్యూ లను నిర్మించడానికి చర్యలు చేపట్టిందని, వీటిలో మన రాష్ట్రంలో గుంటూరు మెడికల్ కాలేజీలో ఎంఎస్యూని నిర్మాణం చేయడానికి అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఈ ఎంఎస్యూల వలన ప్రజా ఆరోగ్యంపై ముందస్తు నిఘాను బలోపేతం చేయడం, వ్యాధుల వ్యాప్తిని ముందుగానే గుర్తించడం, అందుకు తగిన విధంగా ప్రతిస్పందన యంత్రాంగాలను సిద్ధం చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో వీటి పాత్ర ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందన్నారు. ఎంఎస్యూను త్వరగా అందుబాటులోకి తీసుకురావడం వలన ఆరోగ్య గుంటూరు సాధనకు వీలుకల్గుతుందని పేర్కొన్నారు. ఈ పర్యటనలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్సీడిసీ) ప్రతినిధులు వై.శ్రీనివాస్, ల్యాబ్ నిపుణులు జితేందర్ పాండే పాల్గొన్నారు.

## ఏడున్నర దశాబ్ధాల సినీచరిత్రకు సజీవసాక్ష్యం షావుకారు జానకి

**గుంటూరు కల్చరల్,ఆగష్టు 27,ప్రభాతవార్త :** భారతీయ సినీచరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకముద్ర వేసుకున్న షావుకారు జానకి మరణంతో తెలుగు,తమిళ చిత్రపరిశ్రమల్లో సుదీర్ఘ నటప్రస్థానంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఓ తరం ముగిసినట్లయిందని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. కార్యక్రమంలో అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ మాట్లాడుతూ వైవిధ్యమైన పాత్రలు,సహజనటనతో ప్రేక్షకుల హృదయాల్లో షావుకారు జానకి వేసిన ముద్ర చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.

## ఐఏఎస్ అధికారి భట్టు అంబేద్కర్ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన మంత్రి లోకేష్


**మంగళగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త** ఏపీ రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ కమిషనర్, ఐజీ భట్టు అంబేద్కర్ కుమార్తె నిశ్చితార్థ వేడుకకు ఎంపీ శ్రీభరత్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో జరిగిన నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే వధూవరులు జెహారిక, రాహుల్ దీప్ లను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## విట్ యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ప్రీ బర్త్‌డే వేడుకలు

**మంగళగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 2న ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆగస్ట్ 29వ తేదీన విట్ యూనివర్సిటీలో ప్రీబర్త్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ విట్ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు గురువారం ఉదయం మంగళగిరి తెనాలి ఫ్లైఓవర్ సమీపంలో ఉన్న జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో ఏపీ ఎమ్ ఎస్ ఐ డి సి ఛైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను



అందించారు. ఈ సందర్భంగా ప్రీబర్త్‌డే వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను చిల్లపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, కార్యక్రమంలో చేపట్టనున్న వివిధ కార్యక్రమాల వివరాలను నిర్వాహకులు ఆయనకు వివరించారు. పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు విట్ యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న ఏర్పాట్లను చిల్లపల్లి శ్రీనివాసరావు అభినందించారు. విద్యార్థులు, జనసైనికులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

## నవులూరు జెడ్పీ హైస్కూల్‌కు ప్రింటర్, బయోమెట్రిక్ మిషన్ బహూకరణ

**మంగళగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** మంగళగిరి మండలం నవులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నవులూరు టీడీపీ నాయకులు రూ.15 వేల విలువైన ఆల్‌ఇన్‌వన్ ప్రింటర్, బయోమెట్రిక్ మిషన్‌ను బహూకరించారు.



విద్యార్థులు జిరాక్స్ కాపీలు, పరీక్ష పత్రాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని హెచ్‌ఎం తెలపడంతో నాయకులు వెంటనే స్పందించారు. దాతలు కొల్లి వెంకటరావు, బత్తుల నాగరాజు, తోట శ్రీనుబాబు, రుద్రం శ్రీనివాసరావు, పేరుబోయిన వెంకటేశ్వరరావు కలిసి పాఠశాల సిబ్బందికి ప్రింటర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో మర్రి ఏసుబాబు, హెచ్‌ఎంలు బండి వరప్రసాద్, కే.సుష్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పారాదీప్ పోర్టులో ఏఎమ్ఎన్ఎస్ ఇండియాకు 30 ఏళ్ల రాయితీ

**విజయవాడ, ఆగస్టు 27, ప్రభాతవార్త :** ఏఎమ్ఎన్ఎస్ పారాదీప్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు పారాదీప్ పోర్టులోని సీ క్యూ3 బెర్త్‌ను యాంత్రీకరించి, సంవత్సరానికి కోటి టన్నుల డ్రై బల్క్ కార్గోను క్యాప్టివ్ ప్రాతిపదికన నిర్వహించేందుకు 30 సంవత్సరాలకి రాయితీ హక్కులను పారాదీప్ పోర్ట్ అథారిటీ మంజూరు చేసింది. ఆగస్టు 21న ఒడిశాలోని పారాదీప్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర ఓడరేవులు, నౌకాయానం, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ఈ రాయితీ పత్రాన్ని ఏఎమ్/ఎన్ఎస్ ఇండియా కార్పొరేట్ వ్యవహారాల విభాగం చీఫ్ దీపక్ అరోరాకు అందజేశారు.

## ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్స్ వినియోగంపై అవగాహన

**తాడేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త. :** రోజువారి జీవితంలో మొబైల్ ఫోన్లు, లాప్ టాప్, కంప్యూటర్లు, టెలివిజన్లు, స్మార్ట్ వాచ్ లు వంటి ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్స్ వినియోగం విపరీతంగా పెరిగిందని, వీటిని అవసరానికి అనుగుణంగా సురక్షితమైన పద్ధతుల్లో వినియోగించాలని కేఎల్ యూనివర్సిటీ సిఎస్ఈ1 ఎన్ఎస్ఎస్ విభాగం వాలంటీర్లు అవగాహన కల్పించినట్లు స్టూడెంట్ అఫైర్స్ డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్ తెలిపారు. గురువారం దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో అధ్యాపకులు, వాలంటీర్లు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ సురక్షిత వినియోగంపై అవగాహన కల్పించినట్లు ఆయన వివరించారు. ఎక్కువసేపు స్క్రీన్ చూడటం వలన కళ్ళపై ఒత్తిడి పెరిగి మెడ మరియు వెన్నునొప్పి, నిద్రలో అంతరాయం, శరీరంలో చురుకుదనం లోపించటం, మానసిక సమస్యలు వంటి అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని సిఎస్ఈ1 విభాగాధిపతి డాక్టర్ అమర్నాథ్ సూచించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పిల్లలు గాడ్జెట్స్ వినియోగించే సమయం పై




తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ మన జీవితాన్ని సులభతరం చేసే సాధనాలే తప్ప వాటికి బానిసలు కాకుండా మన ఆరోగ్యాన్ని, జీవితాన్ని, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బాధ్యతాయుతంగా వినియోగించినప్పుడే వాటి ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చునని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. ఆంజనేయులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు డాక్టర్ డి. మణి మోహన్, డాక్టర్ సిహెచ్ఎంహెచ్ సాయి బాబా, డాక్టర్ రమణి పి. సురేష్, వాలంటీర్లను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థసారథి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి తదితరులు అభినందించారు.

## కెఎల్ యూనివర్సిటీలో ఘనంగా ఖేలో ఇండియా కార్యక్రమం

### ప్రధాని మోదీతో ఆన్‌లైన్‌లో కార్యక్రమంలో పాల్గొన్న కెఎల్ యు విద్యార్థులు.


**తాడేపల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త. :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో ఇండియా డైలాగ్ - ఖేల్ కీ బాత్, ప్రధాన్ మంత్రి కే సాథ్ కార్యక్రమాన్ని కెఎల్ యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువ క్రీడాకారులతో ప్రధాని నరేంద్ర మోదీ గురువారం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కెఎల్ యూనివర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రధానమంత్రి ప్రసంగాన్ని వీక్షి ంచారు. క్రీడలు కేవలం పోటీలకే పరిమితం కాకుండా యువత దైనందిన జీవితంలో భాగం కావాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. శారీరక దృఢత్వంతో పాటు క్రీడలు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను చిన్న వయసు నుంచే గుర్తించి వారికి శిక్షణ, క్రీడా విజ్ఞానం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ఖేలో ఇండియా కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోంది. ప్రధానమంత్రి మోదీతో ఆన్‌లైన్ సంభాషణ విద్యార్థుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. దేశ నిర్మాణంలో యువత పాత్రతో పాటు క్రీడల ప్రాధాన్యాన్ని ఆయన వివరించడం విద్యార్థులను ఆకట్టుకుంది. క్రీడలను కెరీర్‌గా ఎంచుకునే యువతకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచించారు. కెఎల్ యూనివర్సిటీ నిర్వహిస్తున్న విద్యార్థులు క్రీడలు, ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో మరింత చురుగ్గా




పాల్గొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటాలని కెఎల్ క్రీడల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్ కోరారు. విశ్వవిద్యాలయంలో విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అర్జున్ అవార్డును సాధించిన కెఎల్ యు విద్యార్థి ధను శ్రీకాంత్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని, దేశభక్తిని, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహనను మరింత పెంపొందించింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి. పార్థసారధి వర్మ, ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె. రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కెఐ.పవన్ కుమార్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్, సలహాదారులు డాక్టర్ హబీబుల్లాఖాన్, క్రీడల విభాగం డైరెక్టర్ కె.హరికిషోర్ తదితరులు అభినందించారు.

# ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మున్సిపల్ రేసులో జనసేన, బిజెపి!

- తిరుపతి మేయర్‌పై టిడిపి జనసేన మధ్య పట్టు




**తిరుపతి, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో పాగా వేయడానికి అధికార కూటమిలోని జనసేన, బిజెపి పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. జిల్లాల పునర్విభజన జరిగినప్పటికీ స్థానిక రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఉమ్మడి చిత్తూరు జిల్లాను ఒక రాజకీయ యూనిట్‌గా పరిగణిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో పార్టీ ఒక్కో కీలక స్థానంలో పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. చిత్తూరు కార్పొరేషన్‌తోపాటు కుప్పం, పలమనేరు, నగరి మున్సిపాలిటీలు ఉన్నాయి. తిరుపతి జిల్లాలో తిరుపతి కార్పొరేషన్, శ్రీకాళహస్తి, పుత్తూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. పుంగనూరు, మదనపల్లె అన్నమయ్య జిల్లాలో కలసిపోయాయి. అయితే ఉమ్మడి జిల్లా రాజకీయ ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకుని మిత్రపక్షాలు తమ బలాన్ని పెంచుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికలను అవకాశంగా మలచుకోవాలని భావిస్తున్నారు.

**తిరుపతిపై జనసేన దృష్టి:**

2024 సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్యంగా తిరుపతి అసెంబ్లీ స్థానం నుండి జనసేన అభ్యర్థి శ్రీనివాసులు పోటీ చేసి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. తిరుపతి లోక్‌సభ స్థానం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన వెలగపల్లి వరప్రసాదరావు ఓటమి చెందారు. ఈ నేపథ్యంలో తిరుపతి కార్పొరేషన్ మేయర్ పదవిని జనసేనకు కేటాయించాలని ఎమ్మెల్యే శ్రీనివాసులు పట్టుపడుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా దీనికి మద్దతు ఇస్తున్న నేపథ్యంలో సిఎం, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు కూడా సానుకూలంగా స్పందించే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే జనసేనను ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఆ పార్టీ నాయకులు తిరుపతితో బాటు ఇతర కీలక పట్టణాలపైనా దృష్టి సారిస్తున్నారు. చిత్తూరు కార్పొరేషన్ గానీ మదనపల్లె మున్సిపాలిటీ చైర్మన్ పదవుల్లో ఏదో ఒకటి జనసేనకు కేటాయించాలని కోరుతున్నట్లు సమాచారం. చిత్తూరు జనసేన ఆశావహులు చిత్తూరు మేయర్ పదవికి జనసేన నుంచి పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. గతంలో పట్టణ టిడిపి అధ్యక్షుడిగా పనిచేసి అనంతరం జనసేనలో చేరిన చందు కుమార్ మేయర్ టికెట్‌ను ఆశిస్తున్నారు. జనసేన పిఎసి సభ్యురాలు, న్యాయవాది ఆరణి కవిత, గంగనపల్లి గోపి, తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు కుమారుడు ఆరణి మదన్, ఆయన అన్న కుమారుడు ఆరణి శివ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. వీరే కాకుండా టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడిగా, చిత్తూరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న కాజూర్ బాలాజీకి అవకాశం ఇస్తే సిద్ధంగా ఉన్నారనే సమాచారం కూడా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**మదనపల్లెపైనా జనసేన చూపు:**

మదనపల్లెలోనూ జనసేనకు మంచి పట్టు ఉందని భావిస్తున్న ఆ పార్టీ నాయకులు అక్కడి చైర్మన్ పదవిని కేటాయించాలని కోరుతున్నట్లు సమాచారం. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, సీనియర్ నాయకులు తోట కళ్యాణ్, రాందాస్ చౌదరి తదితరులు టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది.

**తిరుపతిపై పట్టు వదులుకోని టిడిపి:**

రాజకీయ నేపథ్యంలో తిరుపతి మేయర్ పదవిని వదులుకోవడానికి అధికార టిడిపి నేతలు సిద్ధంగా లేరని సమాచారం. ఈ స్థానాన్ని టిడిపికే కేటాయించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ గట్టి ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. జనసేన, బిజెపిలకు ఉమ్మడి జిల్లాలోని మరో కీలక మున్సిపాలిటీని కేటాయిస్తే తమకు అభ్యంతరం లేదని టిడిపి వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. మేయర్ పదవి టిడిపికి ఇచ్చి, డిప్యూటీ మేయర్ పదవిలో జనసేన, బిజెపికి అవకాశం కల్పిస్తే మిత్రపక్షాల మధ్య సమన్వయం సాధ్యమవుతుందని టిడిపి నేతలు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

**బిజెపి వ్యూహం ఏమిటో?:**

ఇదిలా ఉంటే తిరుపతి కార్పొరేషన్ మేయర్ పదవి కోసం బిజెపి కూడా పట్టుపట్టే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ విషయంగా చర్చించేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ శుక్రవారం తిరుపతి వస్తున్నట్లు సమాచారం. తిరుపతిలో తొలి నుండి ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్ కార్యకలాపాలు బలంగా ఉండటం, బిజెపికి సంప్రదాయ ఓటు బ్యాంకు ఉండటంతో మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని బరిలోకి దింపాలని అధిష్ఠానం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ పేరు కూడా తెరపైకి వస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. న్యాయవాదిగా పేరున్న ఆయన బలిజ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం అదనపు అనుకూల అంశంగా ఆ పార్టీ వర్గాలు పరిగణిస్తున్నట్లు సమాచారం. ఇక టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి కుమారుడు జి.పృథ్వీరెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. మొత్తంగా తిరుపతి మేయర్ పదవి టిడిపి–జనసేన మధ్య ప్రధాన చర్చనీయాంశంగా మారగా బిజెపి కూడా మేయర్, శ్రీకాళహస్తి చైర్మన్ పదవిపై ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. చిత్తూరు కార్పొరేషన్, మదనపల్లె మున్సిపాలిటీ వంటి కీలక స్థానాల్లో జనసేనకు అవకాశం కల్పించే అంశం కూడా చర్చకు వస్తోంది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే నాటికి టిడిపి, జనసేన, బిజెపి మధ్య జరిగే సీట్ల సర్దుబాటుపైనే ఈ ఆశావహుల భవితవ్యం ఆధారపడి ఉండనుంది. తిరుపతి మేయర్ పీఠం ఎవరికి దక్కుతుందన్న అంశం కూటమి రాజకీయాల్లో ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## గిరిజన విద్యార్థులకు నీట్ , ఐఐటి.జెఇఇ శిక్షణ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

**విజయవాడ,ఆగస్టు 27,ప్రభాతవార్త:** గిరిజన విద్యార్థులలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచి, జాతీయ స్థాయి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో వారి ప్రాతినిధ్యాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం జిల్లా మారికవలసలోని రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలైన వినినిగి, ॥గిరినిని లకు సన్నద్ధమయ్యే గిరిజన విద్యార్థులకు ఇక్కడ నాణ్యమైన రెసిడెన్షియల్ కోచింగ్ అందిస్తున్నామని వివరించారు. ప్రతిభావంతులైన గిరిజన విద్యార్థులను దేశంలోని ఐఐటీలు, నిట్లు , ఎయిమ్స్ , ప్రధాన వైద్య కళాశాలలు మరియు ఇతర జాతీయ ప్రాధాన్యత కలిగిన ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఇంటర్మీడియట్ విద్యనభ్యసించేందుకు ప్రభుత్వం ప్రతిభ ఆధారంగా మొత్తం 600 మంది విద్యార్థులను ఎంపిక చేసిందని, ఇందులో లింగ సమానత్వానికి ప్రాధాన్యతనిస్తూ 300 మంది బాలురు, 300 మంది బాలికలకు సమాన ప్రాతినిధ్యంతో ప్రవేశాలు కల్పించినట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు నాణ్యమైన ఉచిత కోచింగ్‌తో పాటు వసతి, ఆహారం, పౌష్టికాహార డైట్ మరియు ఇతర పరిపాలనా అవసరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం చేపట్టిందని, వారు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కేంద్రానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, ఫర్నిచర్, ఐసీటీ పరికరాలు మరియు మానవ వనరుల కల్పన కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులను ప్రాతిపదికన మంజూరు చేసిందని వివరించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి సంబంధిత శాఖల సమన్వయంతో పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని గిరిజన విద్యార్థుల విద్యా పురోగతికి ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఒక కీలక ముందడుగుగా నిలవడంతో పాటు, భవిష్యత్తులో గిరిజన బిడ్డలను ఉన్నత విద్య మరియు ఉపాధి అవకాశాల్లో ముందుకు నడిపిస్తూ, దేశంలోని ప్రముఖ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు సన్నద్ధం చేసే ఒక ఉత్తమ మోడల్ సంస్థగా అభివృద్ధి చెందనుందని స్పష్టం చేశారు.

# రికార్డుస్థాయిలో అమరావతి ఛాంపియన్‌షిప్

- 2.07 లక్షల మంది క్రీడాకారుల భాగస్వామ్యం
- 29న విజేతలకు బహుమతి ప్రధానం

**తిరుపతి,తిరుపతి (క్రీడ), ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్ళపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా తిరుపతి నగరంలో నాలుగురోజులు నిర్వహించిన అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలు రికార్డుస్థాయిలో జరిగాయి. ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 2.07లక్షల మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతలైన క్రీడా జట్లకు శనివారం(29న) తిరుపతిలో బహుమతులు, మెమెంటోలు ప్రదానం చేయనున్నారు. నాలుగు రోజులపాటు తిరుపతి కేంద్రంగా జరిగిన అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు గురువారం సాయంత్రం ముగిశాయి. 29 క్రీడ ప్రాంగణాల్లో 1200 క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాప్స్ చైర్మన్ అమినేని రవినాయుడు మీడియాతో మాట్లాడుతూ, అమరావతి ఛాంపియన్‌షిప్ 2.0కు రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని, చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఈ క్రీడా వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించామన్నారు. అమరావతి ఛాంపియన్‌షిప్ 2.0లో రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 7 వేల మంది క్రీడాకారులు భాగస్వామ్యం కాగా, జిల్లాస్థాయి పోటీల్లో 84 వేల మంది ,రాష్ట్రస్థాయి 10 పదివేల మంది క్రీడాకారులు ప్రత్యక్షంగా పాల్గొని తమ ప్రతిభను చాటారని తెలిపారు. భారీ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్న ఈ క్రీడా పోటీలు ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదవడం గర్వకారణమన్నారు. ఇది శాప్ చరిత్రలోనే ఒక ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు. -29 క్రీడా ప్రాంగణాల్లో 1,200 మ్యాచ్‌లు: ఆగస్టు 24 నుండి ప్రారంభమైన రాష్ట్రస్థాయి పోటీలను 29 క్రీడా ప్రాంగణాల్లో, రెండు కేటగిరీల్లో అండర్ 17, అండర్ 23 కేటగిరీలలో 12 క్రీడల్లో (కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో, హాకీ, బాడ్మింటన్, యోగ, ఆర్చరీ, బాస్కెట్‌బాల్, చెస్, వెయిట్ లిఫ్టింగ్ బాక్సింగ్) నిర్వహించినట్లు చైర్మన్ తెలిపారు. మొత్తం 1,200 మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించామని వెల్లడించారు. అమరావతి ఛాంపియన్‌షిప్ ద్వారా రాష్ట్రంలో క్రీడా వాతావరణం మరింత బలోపేతమైందని, ఆంధ్రప్రదేశ్‌ను 'క్రీడాంధ్రప్రదేశ్'గా తీర్చిదిద్దే దిశగా ఇది కీలక ముందడుగు అని రవి నాయుడు అన్నారు. శాప్ బోర్డు సభ్యురాలు డబుల్ ఒలింపియన్ ఇ.రజని పాల్గొన్నారు.




# సర్వీస్ ఈనామ్ భూములపై నిషేధం ఎత్తివేయాలి

- అమరావతికి ఇచ్చిన మినహాయింపులు మాకూ ఇవ్వాలి
- లక్ష ఎకరాల భూమి... కోటి మంది భూబాధితుల గోడు పట్టించుకోరా

**జగ్గయ్యపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త :** రైత్వారి పట్టాలిచ్చి సర్వీస్ ఈనామ్ దారులకు సర్వహక్కులు కల్పించిన ప్రభుత్వం రెండు నాల్కల ధోరణితో వ్యవహరించటం అన్యాయమని, నేడు ఈ ఈనామ్ భూములను అమ్ముకుంటే చెల్లదని ప్రభుత్వం నిర్దేశించటం దారుణమని సర్వీస్ ఈనామ్ భూబాధితుల సంఘ ప్రతినిధులు ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జెఆర్‌సి కళాశాల సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘ ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, గింజుపల్లి రమేష్, గద్దె సుధీర్, సిహెచ్ ప్రసాద్, కళ్యాణం మురళి, అచ్యుతరామయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఎకరాల భూమి... కోటి మంది భూ బాధితుల గోడును కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయతగదన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు నేటి సిఎం చంద్రబాబునాయుడు ఈనామ్ భూములపై గల నిషేధాన్ని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. 1956లో రైత్వారి పట్టాలిచ్చి సర్వీస్ ఈనామ్ దారులకు సర్వహక్కులను ప్రభుత్వం ఇచ్చిందని చెప్పారు. 2013లో ఉమ్మడి రాష్ట్రంలో సిఎంగా కిరణ్‌కుమార్‌రెడ్డి చేసిన అనాలోచిత నిర్ణయం వలన కోట్లాదిమంది బాధితులుగా మారిపోయి రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈనామ్ భూములపై నిషేధం ఎత్తివేసేందుకు ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చిన చంద్రబాబు ప్రభుత్వం 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విషయాన్ని మర్చిపోవటం శోచనీయమన్నారు. ఈనామ్ భూముల దేవాదాయశాఖ పరిధిలోకి రావని దేవాలయాల్లో పనిచేసే సేవకులు, పరిచారకులకు సంస్థానాధీశులు, జమిందారీలు, రాజులు బహుమతిగా ఇచ్చినవేనన్నారు. అధికారులు ఈ భూములను దేవాలయ భూములుగా ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని తేటతెల్లంచేశారు. ఈసమస్యను ఎందుకు పరిష్కరించటంలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పట్టించుకోకుంటే దశలవారీగా ఆందోళనలు చేపడతామని విజయవాడ దర్నాచౌక్‌లో ఆందోళనకు సిద్ధమవుతున్నామని సంఘ నేతలు




మీడియాతో మాట్లాడుతున్న సర్వీస్ ఈనామ్ భూబాధితుల సంఘ ప్రతినిధి రంగాపురం నరసింహారావు.


# తిరుమల సమాచారం

## భక్తులతో కిటకిటలాడుతున్న తిరుమల





**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో భక్తులరద్దీ అనూహ్యంగా పెరగడంతో కిటకిటలాడుతోంది. వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. గురువారం ఉదయానికి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్ల దూరం శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ రద్దీ కారణంగా ఎలాంటి దర్శన టిక్కెట్లు, టైమ్ స్లాట్ టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం దాదాపు 24 గంటల సమయం పడుతోంది. గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడి సిబ్బంది నిరంతరం తాగునీరు, పాలు, అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. బుధవారం రాత్రి వరకు 77,568 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం 4.19 కోట్లు లభించింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శనం సులభంగా జరిగేలా టిటిడి విస్తృత ఏర్పాట్లు చేపట్టింది.దర్శనానంతరం లడ్డూలకోసం భక్తులు ఇబ్బందులు తప్పడంలేదు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి



**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ ఆలపాటి గిరిధర్,కేరళ హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి సౌమన్ సేన్, పద్మశ్రీ డ్రమ్స్ శివమణి, సినీ నటుడు సప్తగిరి, నంద కిషోర్ రెడ్డి ( ఆస్ట్రాలజీ) ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## నేడు పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన శ్రావణపౌర్ణమి పురస్కరించుకుని తిరుమలలో నేటి రాత్రి శ్రీమలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని మలయప్ప స్వామి గరుడునిపై మాఢవీధుల్లో ఊరేగనున్నారు.

# పేదరోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు

## స్విమ్స్ సంచాలకులు ఉపకులపతి డాక్టర్ జగదీష్

**తిరుపతిత్రిరుపతిహెల్త్,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** పేదరోగులకు మరింత మెరుగైన వైద్యసేవలందించడమే లక్ష్యంగా పనితీరు సాగిస్తానని వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) సంచాలకులు, ఉపకులపతి(ఎఫ్ఏసి) డాక్టర్ జి.జగదీష్ తెలిపారు. గురువారం ఉదయం పాత డైరెక్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ డైరెక్టర్ డాక్టర్ అలోక్ సచన్ నుండి బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకెళ్తామని తెలిపారు. స్విమ్స్ డాక్టర్ల బృందంతో సమన్వయం చేసుకుని పేద రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. శ్రీవారి ఆశీస్సులతో బర్డ్ హాస్పిటల్‌తో బాటు స్విమ్స్ ఆస్పత్రిని రాష్ట్రంలోనే ప్రముఖ ఆసుపత్రిగా తీర్చిదిద్ది ఎలాంటి వ్యాధులనైనా నయం చేసేలా ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతామన్నారు. తిరుపతికి 50 కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరిగినా అంబులెన్సుల ద్వారా స్విమ్స్‌కు తీసుకొచ్చి తక్షణం అత్యవసర చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. మరో ఆరు నెలల్లో పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అందుబాటులోకి రానుందని, ఈ భవనం పై అంతస్థులో ఎయిర్ అంబులెన్సు సౌకర్యం వుంటుందని చెప్పారు. స్విమ్స్ లో అత్యవసరసేవల విభాగాన్ని మరింత విస్తరింపజేస్తామని,రక్తనిది సేవలను మరింత విస్తృతం చేస్తామని వెల్లడించారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, టి.టి.డి. చైర్మన్ బి.ఆర్.నాయుడుకి,ఇఒ ముద్దాడ రవిచంద్రకి కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు ఆయన స్విమ్స్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. వేంకటేశ్వర స్వామి, పద్మావతి అమ్మవారి విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.



## మంత్రాలయం రాఘవేంద్రస్వామికి టిటిడిశేషవస్త్రం



**తిరుమల,ఆగస్టు 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు జిల్లా మంత్రాలయం గురురాఘవేంద్ర స్వామికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పించింది. రాఘవేంద్రస్వామి 355వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా టిటిడి తరపున ఇఒ ముద్దాడ రవిచంద్ర గురువారం శేషవస్త్రం సమర్పించారు. హైందవ సనాతన ధర్మవ్యాప్తికి కృషి చేసిన సద్గురువుల భగవత్ భాగవత సేవల దృష్ట్యా 2006వ సంవత్సరం నుండి రాఘవేంద్రస్వామికి శ్రీవారి శేషవస్త్రాన్ని టిటిడి అందిస్తోంది. ముందుగా మంత్రాలయంలోని రాఘవేంద్రస్వామి మఠాధిపతి సుబుదేంద్రతీర్థ స్వామికి ఇఒ ముద్దాడ రవిచంద్ర శేషవస్త్రాలను అందజేశారు. అనంతనం సుముదేంద్రతీర్థస్వామి తీర్థప్రసాదాలు అందించారు.

## అన్నవరం పుణ్యక్షేత్రంలో మందుబాబుల వీరంగం

**అన్నవరం, ఆగస్టు 27, (ప్రభాతవార్త):** అన్నవరం సత్యనారాయణస్వామి కొండపై మందుబాబులు గురువారం తెల్లవారుజామున వీరంగం సృష్టించారు. మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు ఉచిత కళ్యాణ మండపాల వద్ద ఎదురుగా వస్తున్న కారు డ్రైవర్ తో గొడవకు దిగారు. దూషణలతో రెచ్చిపోవడంతో కొండపై తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కొండపై జరుగుతున్న వివాహాలకి వచ్చిన సందర్భంగా కొంతమంది ఎలాంటి ఘటనాలకి పాల్పడి ఉండవచ్చని ఆలయ అధికారులు తెలిపారు. అర్ధరాత్రి జరిగిన సంఘటనతో భక్తులు భయాందోళన చెందారు. పుణ్యక్షేత్రంలో భద్రతాచర్యలు పూర్తిగా కొరవడ్డాయని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్యం తాగిన వారిని టోల్ గేట్ వద్ద ఎలా అనుమతించారని, తనిఖీలు సక్రమంగా చేయకపోవడం వల్లే తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని భక్తులు ఆరోపిస్తున్నారు. రత్నగిరిపై మద్య నిషేధం ఉన్నప్పటికీ కొంత మంది యథేచ్ఛగా మద్యం సేవించి వాహనాలతో హంగామా చేయడం పరిపాటిగా మారిందని దేవస్థానం అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న తొండంగి పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఘటన జరిగిన వెంటనే మళ్లీ ఘర్షణ జరుపుకుంటా దేవస్థాన సెక్యూరిటీ గట్టి చర్యలు చేపట్టింది..

# సంస్కృత భాషా వైభవాన్ని చాటిన శోభాయాత్ర

- సంస్కృత వర్శిటీలో ఘనంగా సంస్కృత వారోత్సవాల ప్రారంభం



**తిరుపతి విద్య, ఆగస్టు 27 ప్రభాతవార్త:** సంస్కృత భాష గొప్పతనాన్ని, భారతీయ సంస్కృతి వైభవాన్ని చాటుతూ తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సంస్కృత వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వారం రోజుల పాటు నిర్వహించనున్న సంస్కృత సప్తాహ మహోత్సవంలో భాగంగా గురువారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సంస్కృత శోభాయాత్ర నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్న శోభాయాత్రలో సంస్కృత భాష ప్రాశస్త్యాన్ని వివరించే ప్లకార్డులు, నినాదాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రొఫెసర్ ఎస్. దక్షిణామూర్తి శర్మ నేతృత్వంలో నిర్వహించిన శోభాయాత్రకు డాక్టర్ ఎస్.ఎల్. సీతారామ శర్మ, డాక్టర్ నందన రావు, డాక్టర్ వి. శ్రీనివాసరావు సమన్వయం చేశారు. అకడమిక్ వ్యవహారాల డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్లా, విద్యార్థుల సంక్షేమ విభాగం డీన్ ప్రొ. ఎస్. దక్షిణామూర్తి, ప్రొ. వి. విష్ణుభట్టాచార్యులు, ప్రొ. కృష్ణేశ్వర్ ఝా, ప్రొ. రాధాగోవింద త్రిపాఠి, ప్రొ. కె.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వాగ్వర్ధిని పరిషత్ ఆధ్వర్యంలో చెలికాని అన్నారావు అకడమిక్ బ్లాక్ ఆడిటోరియంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. వేద విద్యార్థుల మంగళాచరణ పఠనం, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జాతీయ గీతం, వందేమాతరం ఆలపించారు. కన్వీనర్ ప్రొ. సోమనాథ్ దాష్ స్వాగతోపన్యాసంచేశారు. అకడమిక్ వ్యవహారాల డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంస్కృత భాషకు ఉన్న శాశ్వత ప్రాధాన్యాన్ని వివరించారు. సంస్కృతంలో నిక్షిప్తమైన శాస్త్రీయ దృక్పథం, విశాలమైన విజ్ఞానం ఆధునిక విద్యా రంగానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ కడియం వెంకట నారాయణ రావు మాట్లాడుతూ భారతీయ భాషా వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువతలో సంస్కృత భాషపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. అతిథులుగా ప్రొఫెసర్ ఎస్. దక్షిణామూర్తి శర్మ, ప్రొఫెసర్ పి. వెంకట రావు, ప్రొఫెసర్ కె. గణపతి భట్ పాల్గొని సంస్కృత భాష, సాహిత్యం, విద్య తదితర అంశాలపై ప్రసంగించారు. అతిథుల సన్మానం, సహ కన్వీనర్ డాక్టర్ కృష్ణ కుమార్ భార్గవ్ వందన సమర్పణ, శాంతి మంత్ర పఠనంతో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.డాక్టర్ నాగరాజ భట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజుల పాటు జరిగే సంస్కృత వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన, సంస్కృత గానం, ఉపన్యాసం తదితర సాహిత్య

## మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి మంత్రి ఫరూఖ్



**గన్నవరం(కృష్ణా), ఆగస్టు 27, ప్రభాతవార్త :** మైనార్టీల అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తుందని రాష్ట్రమైనార్టీసంక్షేమశాఖామంత్రి ఎన్.యం.డి.ఫరూఖ్ తెలిపారు. కృష్ణాజిల్లా గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో గురువారం సాయంత్రం ఉరుసు ఉత్సవంలో ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా దర్గాలో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ముస్లింమత పెద్దలు వీరిద్దరినీ సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. అనంతరం ముస్లింలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సంవృద్ధిగా వర్షాలు కురిసి రాష్ట్రంలో పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. గ్రామంలో రూ.17.50లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సిమెంట్‌రోడ్లను ప్రారంభించారు. గన్నవరం మండలం వీరపనేనిగూడెం, విజయవాడరూరల్ మండలం నిడమానూరు గ్రామాల్లో షాదీఖానాల నిర్మాణానికి, దర్గాకు ప్రత్యేక రహదారి ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని యార్లగడ్డ మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూఖ్ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉర్దుఅకాడమీ చైర్మన్ ఫారూఖ్‌షుబ్లీ, దర్గా పెద్దలు అల్తాఫ్‌రాజా, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా పవిత్రోత్సవాలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 27, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో గురువారం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు పవిత్రాలను సమర్పించారు. గురువారం మొదటి రోజు తెల్లవారుజామున అమ్మవారికి స్నపనాభిషేకం, పవిత్ర మాలాధారణ నిర్వహించారు. ఉదయం 8 గంటల తర్వాత భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. వివిధ వైదిక హోమాలు, జపాలు,మూల మంత్ర హవనములు తదితర కార్యక్రమాలు దేవస్థానంలో నిర్వహించారు. దేవస్థానం మహా మండపంలో సమావేశమందిరం దుర్గమ్మవారి ఆలయంలోని శ్రీ మల్లిఖార్జున మహామండపంలో 4వ అంతస్తులో నూతనంగా ఏర్పాటు చేసిన సమావేశ మందిరాన్ని గురువారం మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణ ప్రారంభించారు. పూజా కార్యక్రమం అనంతరం సిబ్బందితో చైర్మన్, ఈవో మాట్లాడుతూ దేవస్థానంలో సమావేశ మందిరం ప్రాముఖ్యత అవసరం గుర్తించి ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య, ట్రస్ట్ బోర్డు సభ్యులు పి.రాఘవరాజు, ఏ.శ్రీని వాసరావు, ఎస్.సరిత, ఎం.కళావతి, దేవస్థానం ఇంజినీరింగ్, పరిపాలన అధికారులు పాల్గొన్నారు.



# యుఎస్ ఓపెన్‌లో ముచోవా-మెన్సిక్‌కు మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్



**న్యూయార్క్:** ముచోవా-మెన్సిక్ ద్వయం యూఎస్ ఓపెన్ 2026 మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు. ఈ మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో కరోలినా ముచోవా-జాకుబ్ మెన్సిక్ ద్వయం 6-3 1-6 10-6 తేడాతో స్విట్జర్లాండ్‌కు చెందిన బెలిండా బెన్సిక్-ఇటలీకి చెందిన ఫ్లావియో కోబోలి జోడీని ఓడించి టైటిల్ గెలుచుకుంది. జట్టుగా వారికి ఇదే తొలి గ్రాండ్‌స్లామ్. న్యూయార్క్‌లోని ఆర్థర్ ఆషే స్టేడియంలో చెక్ జంట అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. బలంగా సర్వ్ చేసే మెన్సిక్, సెట్ పాయింట్ వద్ద బెన్సిచ్‌ను దాటుకుంటూ ఏస్ కొట్టి 30 నిమిషాల లోపే తొలి సెట్‌ను కైవసం చేసుకున్నాడు. రెండవ సెట్‌లో, బెన్సిచ్ ఒక రిటర్న్ విన్నర్‌తో సర్వ్‌ను బ్రేక్ చేసి 3-1 ఆధిక్యాన్ని సాధించింది. ఆ తర్వాత, ఆమె కొట్టిన ఫోర్‌హ్యాండ్ షాట్ నెట్ కార్డ్‌కు తగిలి ముచోవాను దాటి వెళ్లడంతో ఆ స్విస్ క్రీడాకారిణి మ్యాచ్‌ను సమం చేసింది. నిర్ణయాత్మకమైన 10పాయింట్ల మ్యాచ్ టైబ్రేక్‌లో, మెన్సిక్ యొక్క శక్తివంతమైన సర్వ్, నెట్ వద్ద అతని చురుకైన ఆట చెక్ జట్టు ఆధిక్యం సాధించడానికి సహాయపడ్డాయి. 20 ఏళ్ల యువతి ఒక గట్టి వాలీతో 8-4 ఆధిక్యాన్ని సాధించగా, ముచోవా మ్యాచ్‌లోనే తన అత్యుత్తమ సర్వ్‌తో ఛాంపియన్‌షిప్ పాయింట్లను సంపాదించింది.




## శ్రీలంక 2వ టెస్టు డ్రా:
# 51.52కు పడిపోయిన పాయింట్ల శాతం
## భారత్ ఫైనల్ ఆశలకు గట్టి దెబ్బ

**న్యూఢిల్లీ:** కొలంబోలో శ్రీలంకతో జరిగిన రెండో టెస్టును డ్రా చేసుకోవడంతో, 2025-27 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి) ఫైనల్‌కు అర్హత సాధించే భారత్ అవకాశాలకు గండి పడింది. ఈ ఫలితంతో, టీమిండియా ఐదు విజయాలు, 68 పాయింట్లతో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ఐదవ స్థానంలో నిలవగా, పాయింట్ల శాతం (పీసీటీ) 53.33 నుంచి 51.52కు పడిపోయింది. ఇక టీమిండియాకు మిగిలిన ఏడు టెస్టుల్లో, ఫైనల్ చేరే ఆశలను సజీవంగా ఉంచుకోవాలంటే భారత్‌కు వరుసగా మంచి ఫలితాలు రావాలి. అయితే, ప్రత్యర్థుల నాణ్యత దృష్ట్యా ఇది అంత సులభం కాదు. ప్రస్తుతం ఆస్ట్రేలియా 80 శాతం పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, న్యూజిలాండ్ 72.22 శాతం పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత్, న్యూజిలాండ్ చివరిసారిగా తలపడినప్పుడు, బ్లాక్ క్యాప్స్ 3-0తో గెలిచి, 12 ఏళ్లలో స్వదేశంలో భారత్‌కు తొలి టెస్ట్ సిరీస్ ఓటమిని అందించింది. భారత్ తదుపరి సిరీస్ నవంబర్‌లో న్యూజిలాండ్‌తో వారి సొంతగడ్డపై రెండు టెస్టుల సిరీస్ కాగా, ఆ తర్వాత 2027 ఆరంభంలో ఆస్ట్రేలియాతో స్వదేశంలో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. మిగిలిన టెస్టుల్లో కనీసం 7 మ్యాచ్‌లు గెలిస్తే పాయింట్ల శాతాన్ని 60 శాతానికి పైగా చేరి భారత్ ఫైనల్ రేసులో నిలబడగలదు. టీమిండియా ముందున్న 7 టెస్టుల ప్రయాణం అంత తేలికైనదేమీ కాదు. శ్రీలంక పర్యటన ముగిసిన నేపథ్యంలో తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత అత్యంత కీలకమైన ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టెస్టుల బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీ ఎదురుచూస్తోంది. ఈ కఠినమైన షెడ్యూల్‌లో మెజారిటీ మ్యాచ్‌లు గెలవడం భారత జట్టుకు పెద్ద సవాలుగా మారనుంది.




# డ్రాగా ముగిసిన కొలంబో టెస్ట్
## 1-0తో సిరీస్ భారత్ కైవసం

**కొలంబో:** శ్రీలంకతో కొలంబోలో జరిగిన రెండో టెస్టు మ్యాచ్ ఉత్కంఠ భరితంతో డ్రాగా ముగిసింది. శ్రీలంక బ్యాటర్లు గురువారం అద్భుత ఆటతో మ్యాచ్‌ను కాపాడుకున్నారు. కొలంబో టెస్ట్ డ్రా అయినప్పటికీ, మొదటి మ్యాచ్‌ను గెలుచుకున్న భారత్ 1-0 తేడాతో టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకుంది. ట్రాక్ రికార్డ్ ఆధారంగా కొలంబోలో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మొదట బ్యాటింగ్ ఎంచుకున్నాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 503 పరుగుల భారీ స్కోరు వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దేవదత్ పడిక్కల్ సెంచరీ (117), ధ్రువ్ జురెల్ అజేయ సెంచరీతో (115 నాటౌట్) రాణించారు. రిషభ్ పంత్ (63), కెప్టెన్ గిల్ (50), యశస్వి జైస్వాల్ (45), రవీంద్ర జడేజా (43) జట్టు స్కోరును 500 దాటించడంలో కీలక పాత్ర పోషించారు. అయితే భారత్ ఫాలో ఆన్ అస్త్రం ఉపయోగించింది. తొలి ఇన్నింగ్స్‌లోకి దిగిన శ్రీలంకను భారత బౌలర్లు తీవ్రంగా ఒత్తిడిలోకి నెట్టారు. సోనల్ దినుష (103), పసిందు సూరియబండార (80)తో లంక తొలి ఇన్నింగ్స్‌లో 290 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్స్ ముగిసేసరికి టీమిండియాకు 213 పరుగుల భారీ ఆధిక్యం లభించడంతో కెప్టెన్ గిల్ ప్రత్యర్థి జట్టుకు ఫాలోఆన్ ఇచ్చి రెండోసారి బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓటమి ఖాయమనుకున్న స్థితి నుంచి శ్రీలంక బ్యాటర్లు ఊహించని రీతిలో కోలుకున్నారు. ఆ జట్టు యువ బ్యాటర్ సోనల్ దినుష (264 బంతుల్లో 133) నాటౌట్‌గా నిలిచి భారత బౌలర్లకు చెమటలు పట్టించాడు. లంక ఆఖరి రోజు ద్వితీయ ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 429 పరుగులు సాధించింది. లంక వద్ద 200 పైగా ఆధిక్యం ఉండటం, మ్యాచ్‌లో కేవలం 17 ఓవర్ల ఆట మాత్రమే మిగిలి ఉండటంతో విజయం సాధించే అవకాశం రెండు జట్లకూ లేకుండా పోయింది. దీంతో మ్యాచ్‌ను డ్రాగా ముగించారు. మొదటి టెస్టులో భారత్ విజయం సాధించడంతో ఈ 2 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ 1-0తో టీమిండియా వశమైంది.

# దులీప్ ట్రోఫీ: దేశవాళీలో రచ్చరచ్చే
## ఈ నెల 30 నుండి సెమీఫైనల్స్‌కు 4 జట్లు

**న్యూఢిల్లీ:** దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్ ముగిశాయి. తూర్పు, ఉత్తర జోన్ జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాయి. ఈ నెల 30న బెంగళూరులో రెండు సెమీఫైనల్స్ జరగనున్నాయి. బెంగళూరులో జరుగుతున్న ఈ దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్




రౌండ్ లోని మొదటి మ్యాచ్‌లో నార్త్ ఈస్ట్ జోన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ జట్టు ఒక ఇన్నింగ్స్ 210 పరుగుల తేడాతో విజయం సాధించగా, రెండవ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నార్త్ జోన్ జట్టు వెస్ట్ జోన్ జట్టును 52 పరుగుల తేడాతో ఓడించి సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించాయి. దీంతో ఈస్ట్ జోన్, నార్త్ జోన్ జట్లు రెండూ సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాయి. ఇక మొదటి సెమీఫైనల్ ఈ నెల 30న జరగనుంది. ఈ మ్యాచ్ బెంగళూరులో ప్రారంభం కానుండగా, ఇందులో సెంట్రల్ జోన్, ఈస్ట్ జోన్ జట్లు తలపడతాయి. సెంట్రల్ జోన్ జట్టుకు రజత్ పాటిదార్ నాయకత్వం వహించగా, ఈస్ట్ జోన్ జట్టుకు ఇషాన్ కిషన్ సారథ్యం వహించనున్నారు. అదేవిధంగా, రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ సౌత్ జోన్, నార్త్ జోన్ జట్ల మధ్య బెంగళూరులో ఈనెల 30నే జరగనుంది. సౌత్ జోన్ జట్టుకు తిలక్ వర్మ, నార్త్ జోన్ జట్టుకు కన్హయ్య వాధవన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. కాగా సెంట్రల్ జోన్ జట్టులో రజత్ పాటిదార్ (కెప్టెన్), రింకు సింగ్ (వైస్ కెప్టెన్), ఆర్యన్ జువల్ (వికెట్ కీపర్), శరాన్‌షా జైన్, అమన్ మొఖడే, కునాల్ చండేలా, జీషన్ అన్సారీ, ఆర్యన్ పాండే, అర్షద్ ఖాన్, ఆయుష్ పాండే, యశ్ సింగ్ రాథోడ్, యశ్ రాథోడ్, పర్వ్ రాథోడ్, పర్వ్ ఉన్నారు. ఈస్ట్ జోన్ జట్టులో అభిమన్యు ఈశ్వరన్, సుదీప్ ఘరామి, మహ్మద్ షమీ, ముఖేష్ కుమార్, షాబాజ్ అహ్మద్, సూరజ్ జైస్వాల్, ఇషాన్ కిషన్ (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ (వైస్ కెప్టెన్), విరాట్ సింగ్, కుమార్ కుషాగ్రా, శిఖర్ మోహన్, సుబ్రాన్షు సేనాపతి, అభిజిత్ ద రోకర్, అనీషుర్ ద రోకర్, సౌత్ జోన్ జట్టులో తిలక్ వర్మ (కెప్టెన్), రికీ భుయ్, అభినవ్ తేజ్రానా, షేక్ రషీద్, కె. హిమతేజ, స్మరణ్ రవిచంద్రన్, ఎన్. జగదీషన్, కరుణ్ నాయర్, టి. త్యాగరాజన్, శ్రేయాస్ గోపాల్, సాయి తేజ, టి. విజయ్, విద్వాత్ కావేరప్ప, అమన్ ఖాన్, నార్త్ జోన్ జట్టులో కన్హయ్య వాధావన్ (కెప్టెన్), ఆయుష్ బదోని (వైస్ కెప్టెన్), సనత్ సాంగ్వాన్, క్రమాన్ ఇక్బాల్, యశ్ ధుల్, ఆయుష్ దోసెజా, అబ్దుల్ సమద్, నిషాంత్ సింధు, అర్జున్ శర్మ, అబిద్ ముస్తాక్, అర్ష్‌దీప్ సింగ్, సునీల్ కుమార్, అన్షుల్ కాంబోజ్, యుధ్‌వీర్ సింగ్, యుధ్‌వీర్ సింగ్‌ప్ ఉన్నారు.



# నేటి నుండి మహిళల ఆసియా కప్
## టైటిల్ లక్ష్యంగా బరిలోకి భారత్ జట్టు

**న్యూఢిల్లీ:** మహిళల టీ20 ఆసియా కప్ 2026 టోర్నమెంట్‌లో మరో టైటిల్‌ను కైవసం చేసుకునేందుకు భారత మహిళల జట్టు సిద్ధమవుతోంది. పొట్టి ఫార్మాట్‌లో పట్టు సాధించి, తమ ఆధిపత్యాన్ని చాటుకోవాలని భారత్ భావిస్తోంది. మహిళల క్రికెట్‌కు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ నేపథ్యంలో ఈసారి ఆసియా కప్‌పై కూడా అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్, శ్రీలంక వంటి బలమైన జట్లు బరిలో ఉండటంతో పోటీ మరింత రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. దుబాయ్ వేదికగా ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 13 వరకు మహిళల టీ20 ఆసియా కప్ జరుగనుంది. దీనికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆతిథ్యం ఇవ్వనుండగా ఈ ప్రతిష్ఠాత్మక టీ20 టోర్నీలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక సహా మొత్తం ఎనిమిది జట్లు ఆసియా అగ్రస్థానం కోసం పోటీపడనున్నాయి. ఈసారి మహిళల ఆసియా కప్‌ను టీ20 అంతర్జాతీయ ఫార్మాట్‌లో నిర్వహించనున్నారు. యూఏఈలోని దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఈ టోర్నీకి పూర్తి స్థాయి వేదికగా నిలవనుంది. ఈ టోర్నమెంట్‌లోని శ్రీలంక మహిళల జట్టు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతోంది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో భారత జట్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. భారత్ ఏడు సార్లు టైటిల్ గెలవగా, మిగిలిన రెండు ఎడిషన్లలో బంగ్లాదేశ్, శ్రీలంక ఒక్కోసారి విజేతలుగా నిలిచాయి. దీంతో మహిళల ఆసియా కప్‌లో ఇప్పటివరకు ఆధిపత్యం చలాయించిన భారత్ మరోసారి టైటిల్‌ను సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. గతంలో ఒకసారి ఆసియా కప్‌ను గెలుచుకున్న బంగ్లాదేశ్ రెండోసారి కప్‌ను ముద్దాడాలనే పట్టుదలతో సిద్ధమవుతోంది. మరోవైపు డిఫెండింగ్ ఛాంపియన్ శ్రీలంక తన టైటిల్‌ను నిలబెట్టుకోవాలనే పట్టుదలతో రంగంలోకి దిగనుంది. ఇక ఇప్పటివరకు ఆసియా కప్‌ను గెలవని ఇతర జట్లు తొలిసారి ట్రోఫీని సొంతం చేసుకోవాలనే పట్టుదలతో పోటీకి సిద్ధమవుతున్నాయి. దీంతో పోటీలు అత్యంత రసవత్తరంగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత్ జట్టులో హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్‌కెప్టెన్), షఫాలీ వర్మ, భారతీ ఫుల్మాలి, దీప్తి శర్మ, రిచా ఘోష్, జి. కమలిని, అరుంధతి రెడ్డి, ప్రేమా రావత్, రాధా యాదవ్, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్, నందిని శర్మ, క్రాంతి గౌడ్, ప్రతీకా రావల్ ఉన్నారు.

# ఐదు ఐపిఒలకు మార్కెట్లలో భారీ స్పందన




**ముంబయి, ఆగస్టు 27:** ఐపిఒల మార్కెట్‌లో పలు కంపెనీల ఇష్యూలకు గురువారం భారీ స్పందన లభించింది. స్టాక్ ఎక్స్ఛేంజ్ గణాంకాల ప్రకారం ఐదు ఐపిఒల సబ్‌స్క్రిప్షన్ భేషుగ్గా ఉంది. ల్యూమినో ఇండస్ట్రీస్ ఆఫర్‌లో ఉన్న 6,32,05,127 షేర్లకు గాను 7,98,37,212 షేర్లకు బిడ్లు వచ్చాయి. ఇష్యూ 1.26 రెట్లు కొనుగోలు అయింది. ఈనెల27న ప్రారంభమైన ఇష్యూ ఆగస్టు 31న ముగియనుంది. ధరల శ్రేణి రూ.78-82. కనీసం 182 షేర్లకు, ఆ తర్వాత వాటి గుణిజాల్లో బిడ్ చేయవచ్చు. అను ప్రాజెక్ట్స్ ఐపిఒలో 1,76,83,000 షేర్లకు గాను 1,52,28,501 షేర్లకు బిడ్లు వచ్చాయి. ఇష్యూ 0.86 రెట్లు బిడ్లు రాగాఇ ష్యూ శుక్రవారం ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.94-99. కనీస బిడ్ 151 షేర్లు.ఇక స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్‌కు సంబంధించి 2,95,83,600 షేర్లకు గాను ఏకంగా 2,09,85,50,200 షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 70.94 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ధరల శ్రేణి రూ.131-138. కనీస బిడ్ 100 షేర్లు.సింబయోటెక్ ఫార్మాల్యాబ్ పరంగాచూస్తే 1,31,24,929 షేర్లకు గాను 93,36,33,525 షేర్లకు బిడ్లు వచ్చాయి. ఇష్యూ 71.13 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ధరల శ్రేణి రూ.938-988. కనీస బిడ్ 15 షేర్లు.హైటెక్ ఇంజినీర్స్ కంపెనీకి 1,81,45,406 షేర్లకు గాను 4,40,88,82,187 షేర్లకు బిడ్లు వచ్చాయి. దీంతో ఇష్యూ 242.98 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ధరల శ్రేణి రూ.50-53. కనీస బిడ్ 283 షేర్లు.ఈ ఐదు ఇష్యూలలో హైటెక్ ఇంజినీర్స్ ఐపీఓకు అత్యధికంగా 242.98 రెట్ల సబ్‌స్క్రిప్షన్ లభించగా, ఆ తర్వాత సింబయోటెక్ ఫార్మాల్యాబ్ 71.13 రెట్లు, స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్ 70.94 రెట్ల సబ్‌స్క్రిప్షన్‌తో నిలిచాయి.

# రుణంకంటే ఎక్కువే వసూలుచేసారు
## సోషల్ మీడియా పోస్టులో విజయ్ మాల్యా



**లండన్, ఆగస్టు 27:** బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగవేసి విదేశాలలో తలదాచుకుంటున్న ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యా మరోసారి తనకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులకు తాను చెల్లించాల్సిన అసలు మొత్తం కంటే అధికంగానే రికవరీ చేశారని, అయినా న్యాయం జరగడం లేదని ఆయన వాపోయారు. సోషల్‌మీడియా పోస్టులో ఆయన స్పందిస్తూ మీడియా అధినేత సుభాష్ చంద్ర, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ (ఐబిసి) కింద కేవలం రూ.6.5 కోట్లు చెల్లించి, రూ. 22,006 కోట్ల రుణ క్లెయిమ్‌లను సెటిల్ చేసుకోబోతున్నారంటూ వచ్చిన ఒక మీడియా కథనాన్ని విజయ్ మాల్యా ప్రస్తావించారు. ఇది నిజమైతే నా స్నేహితుడు సుభాష్‌కు అభినందనలు. నా నుంచి రూ. 6,203 కోట్ల అప్పునకు గాను రూ. 14,100 కోట్లు రికవరీ చేసినట్లు బ్యాంకులు, ప్రభుత్వం అంగీకరించాయి. గత యేడాది డిసెంబర్‌లోనూ విజయ్ మాల్యా ఇవే తరహా ఆరోపణలు చేశారు. తన నుంచి రికవరీ చేసిన మొత్తంపై ప్రభుత్వానికి, బ్యాంకులకు మధ్య లెక్కల్లో పొంతన లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం పార్లమెంటులో రూ. 14,100 కోట్లు వసూలు చేసినట్లు పేర్కొనగా, బ్యాంకులు మాత్రం రూ. 10,000 కోట్లు అంటున్నాయని, ఈ వ్యత్యాసపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రికవరీ లెక్కలను నిర్ధారించేందుకు ఒక రిటైర్డ్ న్యాయమూర్తిని నియమించాలని ఆయన కోరారు.

# ఒకటోతేదీ వచ్చేస్తోంది.. మార్పులివే

**ముంబయి, ఆగస్టు 27:** ఆగస్టు నెల ముగింపునకు వచ్చింది. మరో ఐదు రోజుల్లో సెప్టెంబర్ నెలలోకి వస్తున్నందున కీలక మార్పులు వస్తున్నాయి. సెప్టెంబర్ 1నఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలకు సంబంధించింది. చమురు విక్రయ సంస్థలు ప్రతి నెల ప్రారంభంలో కొత్త ధరలను ప్రకటిస్తాయి. ఆగస్టు 1న 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరపై రూ.202 తగ్గింపు లభించినప్పటికీ, 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధరలలో ఎలాంటి మార్పు లేకపోవడం గమనార్హం. ఇక మీరు ప్రస్తుతం పొందుతున్న సబ్సిడీ లేదా నిరంతర సిలిండర్ సరఫరాను ఎలాంటి అంతరాయం లేకుండా పొందాలంటే మీకో ముఖ్యమైన సూచన. గ్యాస్ ఏజెన్సీలు ఈకెవైసి చేసుకునేందుకు ఆగస్టు 31 వరకు పొడిగించాయి. ఈ ఐదు రోజుల్లోగా ఐఓసిఎల్, బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్ వినియోగదారులు తమ ఇకెవైసి పూర్తి చేయకపోతే, సెప్టెంబర్ 1 నుంచి గ్యాస్ సిలిండర్ పంపిణీలో ఇబ్బందులు ఎదురుకావచ్చు లేదా ఎక్కువ ధర చెల్లించాల్సి రావచ్చు. ఎల్పీజీ ధరలతో పాటు వైమానిక ఇంధనం, సిఎన్‌జీ, పిఎన్‌జీ ధరల్లో కూడా సెప్టెంబర్ 1న సవరణలు జరగనున్నాయి. ఎటిఎఫ్ ధరల్లో వచ్చే మార్పుల వల్ల విమాన ప్రయాణ ఛార్జీలు మారే అవకాశం ఉంది.కొత్తగా కారు కొనాలని భావిస్తున్న వారికి సెప్టెంబర్ నెల కాస్త షాక్ ఇవ్వనుంది. ప్రముఖ వాహన తయారీ సంస్థ టాటా మోటార్స్ తమ అన్ని రకాల కార్లు, ఎస్‌యూవీల ధరలను గరిష్టంగా రూ.25వేలకు వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ ధరల పెంపు పెట్రోల్, డీజిల్ వాహనాలతో పాటు ఎలక్ట్రిక్ మోడళ్లకు కూడా వర్తిస్తుంది.




# స్టాక్ మార్కెట్లకు రెండో రోజూ నష్టాలు

**ముంబయి, ఆగస్టు 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం వరుసగా రెండో సెషన్‌లోనూ నష్టాల్లోముగిశాయి. హెవీవెయిట్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో నిఫ్టీ కీలకమైన 24,100 స్థాయి దిగువన స్థిరపడింది. లాభాల స్వీకరణ, నెలవారీ సెన్సెక్స్ ఎక్స్‌పైరీ, అమెరికాలో అధిక ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రభావం చూపాయి.స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ ప్రాంతంలో సరఫరా అంతరాయాలు తగ్గేఅవకాశం ఉందన్నచర్చలతో చమురు ధరలు కొంత తగ్గడం మార్కెట్లకు స్వల్ప ఊరటనిచ్చింది. విదేశీ, దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు నికర కొనుగోలుదారులుగా ఉన్నప్పటికీ, గురువారం అమ్మకాల ఒత్తిడికొనసాగింది.రంగాల వారీగా కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఫార్మా షేర్లు లాభపడగా, మెటల్స్, పీఎస్‌యూ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 539.35 పాయింట్లు నష్టపోయి 76,933.59 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 116.90 పాయింట్లు క్షీణించి 24,090.85 వద్ద స్థిరపడింది. రెండు సెషన్లలో సెన్సెక్స్ 0.93 శాతం, నిఫ్టీ 1 శాతం చొప్పున నష్టపోయాయి.నిఫ్టీ నష్టాలకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రధానంగా దోహదపడింది. ఈ షేరు 2.23 శాతం పడిపోయింది. భారతి ఎయిర్‌టెల్ 1.25 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.22 శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇ 150 మిడ్‌క్యాప్ సూచీ 0.38 శాతం, బిఎస్ఇ 250 స్మాల్‌క్యాప్ సూచీ 0.04 శాతం నష్టపోయాయి. బిఎస్ఇలో 1,824 షేర్లు లాభపడగా, 2,491 షేర్లు నష్టపోయాయి. మరో 211 షేర్లు మార్పులేకుండా ముగిశాయి. కమోడిటీ మార్కెట్లో అక్టోబర్ నాటి డెలివరీ బ్రెంట్ క్రూడ్ 27 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 87.21 డాలర్లకు చేరింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ స్వల్పంగా తగ్గింది. గత సెషన్‌లో 95.4400 వద్ద ముగిసిన రూపాయి, గురువారం 95.5500 వద్ద కొనసాగింది. భారత 10 యేళ్ల బెంచ్‌మార్క్ ప్రభుత్వ బాండ్ రిటర్నులు 6.851 శాతం నుంచి 6.884 శాతానికి పెరిగింది.

**వాణిజ్యం**


# రూ.20 లక్షల కోట్లకు ఇవి మార్కెట్ టర్నోవర్ : నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** భారత్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు ఇవి మార్కెట్ 2030 నాటికి రూ.20 లక్షల కోట్లకు చేరుకుంటుందని కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అదే సమయంలో ఈ రంగం ద్వారా ఐదు కోట్ల ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని వెల్లడించారు. సుస్థిర అభివృద్ధికోసం అన్న థీమ్‌తో సెంటర్‌ఫర్ ఎక్స్‌లెన్స్ నిర్వహించిన సదస్సులో గడ్కరీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో 57 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్టర్ అయి ఉన్నాయని, మొత్తం వాహన మార్కెట్‌లో ఇవిల వాటా 7 శాతంగా ఉందని చెప్పారు. 2030 నాటికి భారీ వృద్ధి 2030 నాటికి భారత ఇవి మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లకు చేరుతుంది. ఈ రంగం ఐదు కోట్ల ఉద్యోగాలను కూడా సృష్టిస్తుందని గడ్కరీ తెలిపారు. దేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థలు బజాజ్ ఆటో, హీరో మోటోకార్ప్ తమ ఉత్పత్తుల్లో 50 శాతానికి పైగా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.దేశంలో ఏటా లక్ష ఎలక్ట్రిక్ బస్సులకు డిమాండ్ ఉన్నప్పటికీ ప్రస్తుతం 50 వేల నుంచి 60 వేల బస్సులను మాత్రమే తయారు చేయగలుగుతున్నామని చెప్పారు.ప్రపంచంలో నంబర్ వన్‌గా ఆటో పరిశ్రానున్న ఐదేళ్లలో భారత ఆటోమొబైల్ పరిశ్రమను ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని గడ్కరీ వెల్లడించారు. లక్ష్యం కష్టమైనదే అయినప్పటికీ అసాధ్యం కాదని అన్నారు. దేశంలో శిక్షణ పొందిన మానవ వనరులు అందుబాటులో ఉండటం పరిశ్రమకు పెద్ద బలమని చెప్పారు. భారత్‌లో తయారవుతున్న వాహనాల నాణ్యత మెరుగ్గా ఉండటంతో పాటు వాటి తయారీ వ్యయం తక్కువగా ఉందని, అందుకే ప్రపంచంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలన్నీ భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని గడ్కరీ వివరించారు.తాను రోడ్డు రవాణా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సమయంలో భారత ఆటోమొబైల్ పరిశ్రమ పరిమాణం రూ.14 లక్షల కోట్లుగా ఉండేదని, ప్రస్తుతం అది సుమారు రూ.22-23 లక్షల కోట్లకు చేరిందని తెలిపారు. అమెరికా ఆటో పరిశ్రమ పరిమాణం సుమారు రూ.78 లక్షల కోట్లు, చైనా పరిశ్రమ రూ.47 లక్షల కోట్లుగా ఉందని చెప్పారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయాన్ని 8 శాతానికి తగ్గించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని గడ్కరీ తెలిపారు. దేశంలో ఎక్స్‌ప్రెస్‌వేలు, ఎకనామిక్ కారిడార్ల నిర్మాణం కారణంగా లాజిస్టిక్స్ వ్యయం గతంలో ఉన్న 16 శాతం నుంచి ప్రస్తుతం 10 శాతానికి తగ్గిందని తెలిపారు.లాజిస్టిక్స్ వ్యయాన్ని 8 శాతానికి తీసుకురాగలిగితే అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ మరింత పోటీతత్వాన్ని సాధించగలదని గడ్కరీ పేర్కొన్నారు.

## రూ.22వేల కోట్లకు సంబంధించి
# 6.5 కోట్లకే రీపేమెంట్ ప్లాన్

**ముంబయి, ఆగస్టు 27:** మీడియా రంగ ప్రముఖులు, జీ గ్రూప్ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర రుణాల చెల్లింపు విషయానికి సంబంధించి నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ సంచలన నిర్ణయం ప్రకటించింది. ఆయన వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. సుమారు రూ. 22,006.57 కోట్ల మేర ఆమోదించిన రుణ దాతల క్లెయిమ్స్‌కు సంబంధించి కేవలం రూ. 6.5 కోట్ల రీపేమెంట్ ప్లాన్‌కు ఎన్సీఎల్టీ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో బ్యాంకులు దాదాపు 99.97 శాతం మేర తమ డబ్బుల్ని కోల్పోనున్నాయి. దీనిని బ్యాంకింగ్ పరిభాషలో హెయిర్ కట్ అంటారు. అంటే వారు క్లెయిమ్ చేసిన మొత్తంతో పోలిస్తే చాలా తక్కువ మొత్తం మాత్రమే తిరిగి పొందనున్నారు. సుభాష్ చంద్ర ప్రతిపాదించిన రీపేమెంట్ ప్లాన్ ప్రకారం రుణ దాతలకు రూ. 6.25 కోట్లు చెల్లించనున్నారు. మరో రూ. 25 లక్షలు దివాలా పరిష్కార ప్రక్రియలకు సంబంధించిన ఖర్చుల కోసం కేటాయించారు. అయితే మెజార్టీ బ్యాంకులు/రుణ దాతలు ఈప్రతిపాదనకు అంగీకరించినప్పటికీ, మరి కొందరు మాత్రం తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. ముఖ్యంగా ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ నేతృత్వంలోని రుణ దాతలు, ఇంత తక్కువ మొత్తంలో రికవరీని ఆమోదించడం సరైనది కాదని వాదించారు. ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్‌కు అంగీకరించిన క్లెయిమ్ మొత్తం రూ. 1322.39 కోట్లుగా ఉంది. ప్రతిపాదిత ప్లాన్ ప్రకారం సంస్థకు కేవలం రూ. 38.09 లక్షలు మాత్రమే అందనుంది. ఇది మొత్తం క్లెయిమ్‌లో దాదాపు 0.028 శాతం మాత్రమే. ఈ కేసులో మొదట




ఎన్సీఎల్టీడివిజన్ బెంచ్‌లోని ఇద్దరు సభ్యులు భిన్నమైన తీర్పులు ఇచ్చారు. దీంతో అభిప్రాయ భేదం కారణంగా మూడో సభ్యుడిని నియమించారు. ఎన్సీఎల్టీ జుడీషియల్ సభ్యుడు నీలేశ్ శర్మ, మూడో సభ్యుడిగా మెజార్టీ అభిప్రాయానికి అనుగుణంగా రీపేమెంట్ ప్లాన్‌ను ఆమోదించారు. దీనికి 80.81 శాతం ఓటింగ్ వాటా సభ్యుల మద్దతు లభించిందని, వ్యతిరేకించిన రుణ దాతల ఓటింగ్ వాటా 20 శాతానికి తక్కువగా ఉందని స్పష్టం చేశారు. సుభాష్ చంద్ర వ్యక్తిగత ఆస్తుల విలువ, రీపేమెంట్ ప్లాన్‌లోప్రతిపాదించిన మొత్తంతో పోలిస్తే తక్కువగానే ఉందని, అందుకే ప్లాన్‌ను తిరస్కరిస్తే సుభాష్ చంద్ర పూర్తి స్థాయి దివాలా ప్రక్రియలోకి వెళ్లే అవకాశం ఉందని ట్రైబ్యునల్ అభిప్రాయపడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14